


www.aksharamtelugudaily.com

సుఖ అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శుక్రవారం 17 మే 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 57 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## పిడుగుపాటుకు ముగ్గురి మృతి



• 2లో

# ఆదాయం ఉత్పత్తిపై పక్కా ప్రణాళికలు..

## అధికారులతో సీఎం రేవంత్ భేటీ



**హైదరాబాద్, మే 16 (అక్షరం న్యూస్)**
రాష్ట్ర ఆదాయం పెంచేందుకు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. అవినీతి, అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని, పన్నుల ఎగవేత లేకుండా కఠిన చర్యలు చేపట్టాలని హెచ్చరించారు. వార్షిక లక్ష్యానికి అనుగుణంగా ఆదాయం పెరిగేందుకు అధికారులు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని సూచించారు. అవసరమైన సంస్కరణలు చేపట్టాలని ఆదేశించారు. శాఖాపరమైన లొసుగులు లేకుండా కట్టుదిట్టంగా వ్యవహరించాలని ఆదేశించారు. రాష్ట్రానికి ప్రధానంగా ఆదాయం తెచ్చిపెట్టే వాణిజ్య పన్నులు, స్టాంపులు రిజిస్ట్రేషన్లు, ఎక్సైజ్, మైనింగ్ విభాగాల అధికారులతో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు సచివాలయంలో సమావేశమయ్యారు.
గత ఏడాది వచ్చిన ఆదాయం ఆశాజనకంగా లేదని ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇకపై ప్రతి నెలా ఆదాయ పెంపును సమీక్షించుకోవాలని అధికారులను అప్రమత్తం చేశారు. బడ్జెట్లో పొందుపరిచిన వార్షిక లక్ష్యాన్ని చేరుకోవాలంటే ఏ నెలకానెలా మంత్లీ టార్గెట్ ను నిర్దేశించుకొని రాబడి సాధించేందుకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రధానంగా రాష్ట్రానికి రాబడి తెచ్చిపెట్టే జీఎస్టీ ఎగవేత లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.
జీఎస్టీ కలెక్షన్ పెంచేందుకు పక్కాగా ఫీల్డ్ ఇన్స్పెక్షన్, ఆడిటింగ్ జరగాలని సూచించారు. జీఎస్టీ ఎగవేతదారులు ఎంతటివారైనా ఉపేక్షించకుండా, నిక్కచ్చిగా పన్ను వసూలు చేయాలని ఆదేశించారు. వాణిజ్య శాఖలో ఇంతకాలం జరిగిన పొరపాట్లు పునరావృతం కావద్దని, జీఎస్టీ రిటర్న్ పేరిట వెలుగులోకి వస్తున్న అవినీతి అక్రమాలకు తావు లేకుండా వ్యవహరించాలని అధికారులను హెచ్చరించారు.
గత ఆర్థిక సంవత్సరంలో ఎన్నికల సీజన్లో మద్యం అమ్మకాలు, విక్రయాలు ఎక్కువగా జరిగినా లక్ష్యానికి అనుగుణంగా ఆదాయం పెరగకపోవటానికి కారణాలను సీఎం ఆరా తీశారు. అక్రమంగా మద్యం రవాణా, పన్ను ఎగవేత లేకుండా కట్టుదిట్టంగా చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. హైదరాబాద్తో పాటు రాష్ట్రంలో అన్ని చోట్ల భూములు, స్థిరాస్తుల

మిగతా 2లో..

# హైదరాబాద్‌లో దంచి కొట్టిన వాన..

## హెల్ప్ లైన్ నంబర్లు ఇవే..



హైదరాబాద్ : హైదరాబాద్ వ్యాప్తంగా వాన దంచికొట్టింది. యూసుఫ్‌గూడలో అత్యధిక వర్షపాతం నమోదైనట్లు తెలంగాణ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ వెల్లడించింది. యూసుఫ్‌గూడలో 51.3 మి.మీ., ఖైరతాబాద్‌లో 48.0, కుత్బుల్లాపూర్‌లోని ఆదర్శ నగర్‌లో 44.3, ఖైరతాబాద్‌లోని శ్రీనగర్ కాలనీలో 42.8, బాలానగర్‌లో 42.5, షేక్‌పేటలో 42.3 మి.మీ. వర్షపాతం నమోదైంది. బంజారా హిల్స్‌లోని రోడ్ నం. 9లో వరద ఉధృతికి నాలా పైకప్పు కొట్టుకుపోయింది. దీంతో స్థానికులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లోని స్టీల్ బ్రిడ్జిపై వరద నీరు నిలిచిపోయింది. పంజాగుట్ట, బేగంపేట వద్ద రహదారిపై భారీగా వరద నీరు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వరద నీటిని తొలగించేందుకు డీఆర్ఎఫ్ బృందాలు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయి. భారీ వర్షాల నేపథ్యంలో నగర మేయర్ కూడా అప్రమత్తమయ్యారు. జీహెచ్ఎంసీ అధికారులను అప్రమత్తం చేశారు. లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలని, నేలకొరిగిన వృక్షాలను తొలగించాలని ఆదేశించారు. రాత్రి 7 గంటల వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. దీంతో వాహనదారులు అప్రమత్తంగా ఉండి, ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని సూచించారు. డీఆర్ఎఫ్ బృందాల చర్యల కోసం 040-21111111 లేదా 9000113667 నంబర్లను సంప్రదించొచ్చు అని తెలిపారు.

## ఏపీలో హింసాత్మక ఘటనలపై

# ఈసీ సీరియస్..

## పల్నాడు, అనంతపురం ఎస్పీల సస్పెన్షన్

ఏపీలో ఎన్నికల సందర్భంగా చెలరేగిన హింసపై కేంద్ర ఎన్నికల సంఘం సీరియస్ అయ్యింది. పల్నాడు, అనంతపురం ఎస్పీలపై సస్పెన్షన్ వేటు వేసింది. పల్నాడు జిల్లా కలెక్టర్, తిరుపతి ఎస్పీలను బదిలీ చేసింది. అలాగే ఈ మూడు జిల్లాల డీఎస్పీలపైనా కూడా ఈసీ వేటు వేసింది. వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది.
పల్నాడు, తిరుపతి, అనంతపురం మూడు జిల్లాల్లో మొత్తం 12 మంది సబార్డినేట్‌లపై ఈసీ సస్పెన్షన్ విధించింది. వారిపై శాఖాపరమైన చర్యలకు ఆదేశించింది. హింసాత్మక ఘటనలపై విచారణకు సిట్‌ను ఏర్పాటు చేసి రెండు రోజుల్లో నివేదికలు ఇవ్వాలని ఆదేశించింది. ఫలితాల వేళ కూడా ఎలాంటి హింసాత్మక ఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని సూచించింది. ఈ క్రమంలోనే మరో 25 సీఆర్‌పీఎఫ్ కంపెనీల బలగాలను ఏపీలో మోహరించాలని ఆదేశించింది. ఓట్ల లెక్కింపు తర్వాత కూడా 15 రోజులు బలగాలను కొనసాగించాలని పేర్కొంది.

మిగతా 2లో..




## ఉపాధ్యాయుల బదిలీలకు

# సర్కారు అంగీకారం

**హైదరాబాద్, మే 16 (అక్షరం న్యూస్)**
ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు, బదిలీ అయిన వారి రిలీవ్‌కు షెడ్యూల్ విడుదల చేయడానికి ప్రభుత్వం అంగీకారం తెలిపిందని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్పీసీ), ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి (జాక్టో) ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి నేతృత్వంలో ప్రతినిధుల బృందం సీఎంను కలిసి పాఠశాలల పునః ప్రారంభానికి ముందే విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరామని పేర్కొన్నారు. విద్యాశాఖ ముఖ్య కార్యదర్శితో చర్చించి నిర్దిష్టమైన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలని సీఎం ఫోన్ ద్వారా ఆదేశించారని తెలిపారు. తర్వాత సచివాలయంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశంను కలిసి చర్చించినట్టు తెలిపారు. తమ

మిగతా 2లో..



## సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమికి

# మద్దతు ఇవ్వండి

### ఉత్తరప్రదేశ్ ప్రజలకు ఆప్ కన్వీనర్, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ విజ్ఞప్తి

లఖ్‌నవూ, మే 16: సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమికి మద్దతు ఇవ్వాలని ఉత్తరప్రదేశ్ ప్రజలకు ఆప్ కన్వీనర్, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ విజ్ఞప్తి చేశారు. గురువారం లఖ్‌నవూలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కేజ్రీవాల్‌తోపాటు సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్, ఆప్ నేత సంజయ్ సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేజ్రీవాల్ మాట్లాడుతూ.. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను ప్రధాన మంత్రిని చేసేందుకు నరేంద్ర మోదీ ఓట్లు అడుగుతున్నారని ఆరోపించారు. మల్లీ బీజేపీ అధికారంలోకి వస్తే.. రానున్న మూడు

మిగతా 2లో..



## లోక్ సభ ఎన్నికల్లో బీజేపీకి

# 12 స్థానాలు

### బీజేపీ నేత ఈటల రాజేందర్



• 2లో

# ఆదాయం ఉత్పత్తిపై పక్కా ప్రణాళికలు..

రేట్లు భారీగా పెరిగాయి. కానీ అదే స్థాయిలో రెవిన్యూ రాబడుల్లో రిజిస్ట్రేషన్లు, స్టాంపుల ద్వారా వచ్చే ఆదాయం పెరగలేదని ఈ సందర్భంగా చర్చ జరిగింది.
చాలా చోట్ల భూముల మార్కెట్ విలువకు, వాస్తవ క్రయ విక్రయాల రేట్లకు పొంతన లేకపోవటం ప్రధాన కారణమనే చర్చ జరిగింది. గత ప్రభుత్వం 2021లో భూముల విలువను, రిజిస్ట్రేషన్ ఛార్జీలను పెంచింది. ఇప్పటికీ చాలాచోట్ల భూముల మార్కెట్ విలువకు, క్రయ విక్రయ ధరలకు భారీ తేడా ఉంది. నిబంధనల ప్రకారం ఏడాదికోసారి భూముల మార్కెట్ విలువను సవరించాల్సి ఉంటుంది. ఈ ధరల సవరణకు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.
ఎక్కడెక్కడ, ఏయే ప్రాంతాల్లో ధరలను సవరించాలి, వ్యవసాయ భూములు, ఖాళీ స్థలాలు, ప్లాట్లు, అపార్ట్మెంట్లు.. వేటికి ఎంత సవరించాలనేది శాస్త్రీయంగా నిర్ధారణ జరగాలని, రిజిస్ట్రేషన్ స్టాంపుల విభాగం నిబంధనలను పక్కాగా పాటించాలని సీఎం చెప్పారు. రాష్ట్ర రాబడి పెంపుతో పాటు స్థిరాస్థి, నిర్మాణ రంగాన్ని ప్రోత్సహించేందుకు వీలుగా భూముల మార్కెట్ ధరల సవరణ జరగాలని ముఖ్యమంత్రి సూచించారు.
ఇతర రాష్ట్రాలతో పోలిస్తే స్టాంప్ డ్యూటీ ఎంత మేరకు ఉంది.. తగ్గించాలా.. పెంచాలా.. అనేది కూడా అధ్యయనం చేయాలని సూచించారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఉద్యోగుల కొరత లేకుండా సర్దుబాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే చాలాచోట్ల అద్దె భవనాల్లో ఉన్నాయని, రిజిస్ట్రేషన్లకు వచ్చే వాళ్లు ఇప్పటికే చెట్ల కింద నిలబడే ఉంటున్నారని చర్చకు వచ్చింది.

పబ్లిక్ యుటిలిటీకి సేకరించిన స్థలాలను గుర్తించి కొన్నిచోట్ల అధునాతనంగా మోడల్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులు నిర్మించాలని, అందుకు సన్నాహాలు చేయాలని సీఎం చెప్పారు. సామాన్యులకు, చిన్న చిన్న నిర్మాణాలకు ఇసుక కొరత రాకుండా చూడాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఇసుక ద్వారా వచ్చే ఆదాయం పెరగాలంటే అక్రమ రవాణాను, లీకేజీలను ఎక్కడికక్కడ అరికట్టాలని ఆదేశించారు

## పిడుగుపాటుకు ముగ్గురి మృతి

రాజన్న సిరిసిల్ల/కడ్తాల్, మే 16 : రాష్ట్రవ్యాప్తంగా గురువారం కురిసిన భారీ వర్షాలకు అక్కడక్కడ పిడుగులు పడి ముగ్గురు మృతి చెందారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో పిడుగుపాటుకు ఇద్దరు మృత్యువాతపడ్డారు. తంగళ్లపల్లి మండలం భరత్‌నగర్‌కు చెందిన రామడుగు చంద్రయ్య(42) పొలం పనులు చేస్తుండగా పిడుగుపడి అక్కడికక్కడే మృతి చెందాడు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజ్‌పల్లికి చెందిన కంబాల శ్రీనివాస్(40) గురువారం చింతకాయలు తెంపేందుకు వెళ్లాడు. చెట్టు కింద శ్రీనివాస్‌తో పాటు మరో నలుగురు ఉండగా పిడుగుపడింది.

శ్రీనివాస్ అక్కడికక్కడే మృతి చెందగా, మరో నలుగురు గాయపడ్డారు. రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండలం కలకొండ గ్రామానికి చెందిన పసునూరి ప్రవీణాచారి (30) కార్పెంటర్. గురువారం మామ జంగయ్యాచారితో కలిసి బైక్‌పై కడ్తాల్ వెళ్లి వస్తూ వాన రావడంతో వాసుదేవ్‌పూర్ గేట్ బస్‌షెల్టర్ వద్ద ఆగారు. ఇదే సమయంలో పిడుగుపడటంతో ప్రవీణ్ అక్కడికక్కడే మృతి చెందాడు.
జంగయ్యకు ఎలాంటి గాయాలూ కాలేదు. కానీ బస్సు షెల్టర్ ఎదుట నిలబడిన మాడ్గుల్‌కు చెందిన గౌని నిరంజన్‌గౌడ్‌కి తీవ్రగాయాలయ్యాయి. అతడిని పోలీసులు కల్వకుర్తి ప్రభుత్వ దవఖానకు తరలించగా, పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌కి తరలించారు. మరో ఘటనలో మెదక్ జిల్లా రామాయంపేట మండలం డి.ధర్మారంలో జెల్ల యాదగిరి అనే రైతుకు చెందిన ఆవుపై పిడుగు పడి ఆవు అక్కడిక్కడే మృతి చెందింది.

# జడివాన.. జనం హైరానా

**వరుణుడి ప్రతాపం.. నగరం ఆగమాగం**
**ఉప్పొంగిన నాలాలు.. మ్యాన్‌హోళ్లు**
**ఉదయ్‌నగర్‌లో ధ్వంసమైన నాలా పైకప్పు**
**వరద తాకిడికి కొట్టుకుపోయిన బైకులు**
**చెరువులను తలపించిన రహదారులు**
**విరిగిపడిన చెట్లు..విద్యుత్ సరఫరాకు అంతరాయం**
**గంటల తరబడి ట్రాఫిక్ జామ్.. ప్రయాణికులకు నరకయాతన**
**జీహెచ్‌ఎంసీకి ఫిర్యాదుల వెల్లువ**
**మరో రెండ్రోజులు వర్షాలుంటాయన్న వాతావరణ శాఖ**



నగరంపై వరణుడు విరుచుకుపడ్డాడు. గురువారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు కురిసిన భారీ వర్షానికి జనజీవనం అస్తవ్యస్తమైంది. మ్యాన్‌హోళ్లు, నాలాలు పొంగిపొర్లాయి. పలు ప్రాంతాల్లో వరదనీరు నిల్వగా..అనేక చోట్ల ట్రాఫిక్ జామ్ అయింది. దీంతో వాహనదారులు గంటల తరబడి అవస్థలు పడ్డారు. బంజారాహిల్స్ రోడ్ నం. 11లోని ఉదయ్‌నగర్‌లో నాలా రిటైనింగ్ వాల్ కూలిపోయింది. ఎగువ ప్రాంతాల నుంచి వరద తాకిడికి నాలా పూర్తిగా ధ్వంసమైంది. అప్రమత్తమైన జీహెచ్‌ఎంసీ వెంటనే అత్యవసర బృందాలు, డీఆర్‌ఎఫ్ టీంలరె అక్కడికి తరలించి ప్రాణనష్టం లేకుండా సహాయక చర్యలు చేపట్టింది.
మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, కమిషనర్ రోనాల్డ్ రాస్, ఈవీడీఎం డైరెక్టర్ ప్రకాశ్‌రెడ్డి అక్కడికి చేరుకుని ఇంజినీర్ విభాగం అధికారులను అప్రమత్తం చేశారు. మలక్‌పేట ఆర్‌యూబీ వద్ద, కృష్ణనగర్, ముషీరాబాద్, శ్రీనగర్ తదితర ప్రాంతాల్లో వరద తాకిడికి బైకులు కొట్టుకుపోయాయి. పలు చోట్ల వాహనాలు నీట మునిగాయి. కాలనీల్లో చెట్లు నెలకొరిగాయి. విరిగి పడిన చెట్ల కొమ్మలతో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. వర్షాలకు లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశామని, ఏదైన సమస్యలు తలెత్తితే జీహెచ్‌ఎంసీ కంట్రోల్ రూం నంబర్ 040-2111 1111, 9000113667లో సంప్రదించాలని కమిషనర్ రోనాల్డ్ రాస్ ఈ సందర్భంగా సూచించారు.

**జీహెచ్‌ఎంసీకి ఫిర్యాదుల వెల్లువ**

ఒక్కసారిగా కురిసిన భారీ వర్షంతో జీహెచ్‌ఎంసీ కంట్రోల్ రూంకు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు 82 ప్రాంతాల నుంచి ప్రజలు వివిధ సమస్యలపై ఫిర్యాదులు చేశారు. ఇందులో 18 చోట్ల చెట్లు, కొమ్మలు విరిగిపడటం, నాలా పైకప్పు ధ్వంసం కావడం, 63 ప్రాంతాల్లో నీరు నిలిచినట్లు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఇందులో 65 ఫిర్యాదులకు పరిష్కారం చూపగా, 17 చోట్ల సహాయక చర్యలు ముమ్మరం చేసినట్లు అధికారులు తెలిపారు.

**సమన్వయ లోపం..**

పది రోజుల కిందట కురిసిన వర్షానికి వివిధ కారణాలతో ట్రై పోలీస్ కమిషనరేట్ల పరిధిలో 14 మంది బలయ్యారు. మున్సిపల్, విద్యుత్, పోలీస్ శాఖలు అప్రమత్తంగా లేకపోవడంతోనే తీవ్రత పెరిగింది. ఆ రోజు జరిగిన ఘటనలతో పాఠాలు నేర్చుకోవాల్సిన ట్రాఫిక్, మున్సిపల్ అధికారులు తిరిగి అదే నిద్రావస్థలో ఉన్నారు.గురువారం కురిసిన వర్షం నగారాన్ని అతలాకుతలం చేసింది. వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద సిబ్బంది ఉండటం వల్ల వాహనాలు వేగంగా అటు నుంచి వెళ్లేందుకు అవకాశముంటుంది. కానీ అనేక ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు, జీహెచ్‌ఎంసీ సిబ్బంది కనిపించలేదు. అధికారుల సమన్వయ లోపం, నిర్లక్ష్యం వాహనదారులకు శాపంగా మారింది. దీంతో సికింద్రాబాద్, బంజారాహిల్స్, పంజాగుట్ట, బషీర్‌బాగ్, మలక్‌పేట, ఆసీఫ్‌నగర్, మెహిదీపట్నం తదితర ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీ ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సాయంత్రం 5 గంటల వరకు వర్షం పడుతూనే ఉంది. అదే సమయంలో ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల సిబ్బంది ఇండ్లకు బయలుదేరడంతో అప్పటికే ట్రాఫిక్ రద్దీగా ఉండగా, ఆ తరువాత మరింత పెరిగింది. దీంతో ఎక్కడికక్కడే నగరంలో జంక్షన్లు జామ్ అయ్యాయి.

**చెట్లు విరిగిపడ్డాయి..**



హయత్‌నగర్, సంతోష్‌నగర్, చార్మినార్, ఫలక్‌నుమా, రాజేంద్రనగర్, గుడి మల్కాపూర్, షేక్‌పేట, అసెంబ్లీ, కేబీఆర్ పార్కు, ఎన్టీఆర్ స్టేడియం, శిల్పారామం, గచ్చిబౌలి, మల్కాజిగిరి, మెట్టుగూడ తదితర చెట్లు విరిగిపడ్డాయి. డీఆర్‌ఎఫ్ బృందాలు చేరుకుని విరిగి పడిన కొమ్మలను, నెలకొరిగిన చెట్లను తొలగించారు. ఈ సందర్భంగా ఈ ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడింది.

**నీరు నిలిచి..**

ఉప్పల్, ఈసీఐఎల్, హయత్‌నగర్, ఎల్బీనగర్, చాంద్రాయణగుట్ట, చార్మినార్, రాజేంద్రనగర్, గుడిమల్కాపూర్, రాజ్‌భవన్, మెట్టుగూడ, కేబీఆర్ పార్కు తదితర ప్రాంతాల్లో నీరు నిలిచిపోయి భారీగా ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. డీఆర్‌ఎఫ్, జీహెచ్‌ఎంసీ బృందాలు సహాయక చర్యలు చేపట్టి సాఫీగా నీరు వెళ్లేలా చేసి..ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించింది.

**అటు..ఇటు కదల్లేక..**

భారీ వర్షం.. ప్రయాణికులకు చుక్కలు చూపించింది. ట్రాఫిక్ పోలీసులకు ముందు చూపు లేకపోవడంతో నగరంలో ఎక్కడికక్కడే ట్రాఫిక్ నిలిచిపోయింది. వాహనదారులు తీవ్ర అవస్థలుపడ్డారు. ఎక్కడ వాటర్ లాగింగ్ పాయింట్స్ ఉన్నాయి..? వర్షం తీవ్రంగా ఉండటం వల్ల ఎక్కువగా ట్రాఫిక్ రద్దీ ఎక్కడ ఏర్పడుతుంది..? అక్కడ తీసుకోవాల్సిన చర్యలేమిటీ అనే విషయాలపై అటు అధికారులు కాని.. ఇటు సిబ్బంది కాని అప్రమత్తంగా లేకపోవడం వల్లే పరిస్థితులు చేయి దాటుతున్నాయనే విమర్శలొస్తున్నాయి. జీహెచ్‌ఎంసీతో సమన్వయం చేసుకుంటూ సమస్యలు రాకుండా చూసుకోవాల్సిన అవసరముంటుంది.
అలా జరగకపోవడంతో గురువారం నగరంలో కురిసిన భారీ వర్షానికి భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. చాదర్‌ఘాట్ రైల్వే బ్రిడ్జి కింద వాననీరు నిండిపోయింది. సుమారు అరగంటకుపైగా రెండువైపులా వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. దీని ప్రభావం కిలోమీటర్లమేర పడటంతో నగరమంతా స్తంభించిపోయింది. దిల్‌సుఖ్‌నగర్, చార్మినార్, అబిడ్స్, నాంపల్లి, అంబర్‌పేట, సైదాబాద్ వైపు గంటల తరబడి ట్రాఫిక్ రద్దీ ఏర్పడింది. కొన్ని ప్రాంతాల్లో వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద పోలీసులు నీటిని తొలగించారు.
కొందరు అధికారులు బయటకు వచ్చి పరిస్థితిని పరిశీలించారు. అయితే చాదర్‌ఘాట్, మలక్‌పేట, చార్మినార్, కోఠి, అంబర్‌పేట ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీ భారీగా ఏర్పడినా.. అక్కడ అధికారులు ఎవరూ కూడా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దీంతో రెండు మూడు గంటల పాటు ట్రాఫిక్‌లోనే వాహనదారులు నరకయాతన అనుభవించాల్సిన పరిస్థితి ఏర్పడింది. సుల్తాన్‌బజార్‌లో చెట్లు విరిగిపడటంతో పోలీసులు వాటిని తొలగించారు. అయితే చాలా చోట్ల ట్రాఫిక్ పోలీసులు సమస్య ఉత్పన్నమైన తరువాత కూడా వేగంగా చర్యలు తీసుకోకపోవడంతో సమస్య జఠిలంగా మారింది.



## సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమికి మద్దతు ఇవ్వండి

నెలల్లో యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌ను ఆ పదవి నుంచి తొలగిస్తారన్నారు. మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు హౌస్ అరెస్ట్

అలాగే షెడ్యూల్ కులాలు, షెడ్యూల తెగలకు రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను తొలగిస్తారని స్పష్టం చేశారు. జూన్ 4వ తేదీన అంటే.. సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని.. అనంతరం ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందని కేజ్రీవాల్ ధీమా వ్యక్తం చేశారు.

అయితే ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ సభ్యురాలు స్వాతి మలివాల్‌పై దాడి ఘటనపై స్పందించాలని విలేకర్లు కోరగా.. ఎస్పీ నేత అఖిలేష్ యాదవ్ నిరాకరించారు. కానీ విలేకర్ల అడిగిన ప్రశ్నపై ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ స్పందించారు. దేశంలో చాలా ఘటనలు చోటు చేసుకుంటున్నాయన్నారు. వాటిపై ప్రధాని మోదీ స్పందించడం లేదన్నారు.

అందులో మణిపూర్‌లో జరిగిన హింస కూడా ఉందన్నారు. అలాగే హాసన్ ఎంపీ, జేడీ(ఎస్) నేత ప్రజ్వల్ రేవణ్ణ అంశంపై కూడా ప్రధాని మోదీ మాట్లాడలేదని సంజయ్ సంగ్ గుర్తు చేశారు. అయితే ప్రజ్వల్ రేవణ్ణకు ఓటు వేయాలని ప్రధాని మోదీ కర్ణాటక ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారన్నారు.

## ఉపాధ్యాయుల బదిలీలకు సర్కారు అంగీకారం

ప్రతిపాదనలకు కార్యదర్శి అంగీకారం తెలిపారని, ఎన్నికల సంఘం అనుమతి తీసుకుని బదిలీ అయి రిలీవ్ కాకుండా ఉన్న ఉపాధ్యాయులను వెంటనే విడుదల చేస్తామన్నారని తెలిపారు. సీఎం సూచన మేరకు సబంధిత శాఖల అధికారులతో చర్చిస్తానని తెలిపారని పేర్కొన్నారు. ఢిల్లీ మాడల్‌ను తెలంగాణలో అమలు జరపాలన్న తమ వినతి మేరకు ఉపాధ్యాయ సంఘాల నేతలను పాఠశాలల సందర్శనకు ఢిల్లీ తీసుకెళ్లే ఆలోచన ఉందని తెలిపారని పేర్కొన్నారు. సమావేశంలో యూఎస్పీసీ, జాక్టో నాయకులు కే జంగయ్య, వై అశోక్ కుమార్, టీ లింగారెడ్డి, సదానందంగౌడ్ పాల్గొన్నారు.

**విద్యాశాఖ ఉన్నతాధికారులపై చర్య తీసుకోవాలి: పీఆర్‌టీయూటీఎస్**

టెట్ విషయంలో సరైన సమాచారాన్ని అందించకుండా ఉపాధ్యాయులను గందరగోళానికి గురిచేసిన పాఠశాల విద్యా కమిషనర్ దేవసేన, అదనపు సంచాలకులు లింగయ్యపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని పీఆర్‌టీయూటీఎస్ డిమాండ్ చేసింది. కార్యాలయంలో అందుబాటులో ఉండకుండా ఉపాధ్యాయ సమస్యలను పట్టించుకోకుండా పలు అక్రమాలకు పాల్పడిన వీరిపై విచారణ చేపట్టి వెంటనే చర్యలు తీసుకోవాలని గురువారం విద్యాశాఖ విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశంను ఆ సంఘం నేతలు కోరారు. గతంలో నిలిచిపోయిన బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను వెంటనే చేపట్టాలని సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, బీరెల్లి కమలాకర్‌రావు, ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ కోరారు.

## లోక్ సభ ఎన్నికల్లో బీజేపీకి 12 స్థానాలు

కాంగ్రెస్ ప్రభుత్వంపై తక్కువ సమయంలోనే వ్యతిరేకత వచ్చిందని బీజేపీ నేత ఈటల రాజేందర్ అన్నారు. దేశ ప్రజలకు నాయకత్వం వహించే సత్తా బీజేపీకి మాత్రమే ఉందన్నారు. దేశంలో ఎక్కడకు వెళ్లినా మోదీ కావాలని అంటున్నారని పేర్కొన్నారు. పట్టభద్రులు కూడా మోదీ వైపే చూస్తున్నారన్నారు. నల్గొండ-ఖమ్మం-కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. తెలంగాణ యువత ప్రధాని మోదీ పట్ల ఆకర్షితులయ్యారన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు సాధ్యం కాని హామీలతో అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికల్లో బీజేపీకి 12 స్థానాలు రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. నల్గొండ స్థానం నుంచి అత్యధిక మెజార్టీతో గెలవబోతున్నామని జోస్యం చెప్పారు.

## ఎన్‌డీఏకు 200 సీట్లు కష్టమే: ఖర్గే



భువనేశ్వర్, మే 16: ప్రస్తుత ఎన్నికల్లో ఇండియా కూటమి విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. గురువారం భువనేశ్వర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మొత్తం 200 సీట్లు సంపాదించడానికే ఎన్‌డీఏ తంటాలు పడుతోందని, అందువల్ల కేంద్రంలో ఆ కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశమే లేదని చెప్పారు.దక్షిణాదిలో బీజేపీకి సీట్లేమీ రావని, ఉత్తరాదిలో సీట్లు సగానికి సగం తగ్గుతాయన్నారు. ఒడిసాలోనూ బీజేడీ, బీజేపీలతో ప్రజలు విసిగిపోయారని, అందువల్ల కాంగ్రెసను ఆదరిస్తున్నారని చెప్పారు. బీజేపీకి గెలిచే స్థానాలు ఇంకెక్కడ ఉన్నాయని ప్రశ్నించారు. సంక్షేమ పథకాలు అమలు చేసి, ఎస్సీ, ఎస్టీ, బీసీల హక్కులు కాపాడేది కాంగ్రెస్ మాత్రమేనని ఆయన పేర్కొన్నారు.

## కవిత బెయిల్ పిటిషన్‌పై విచారణ 24కు వాయిదా

హైదరాబాద్, మే 16 : సీబీఐ కేసులో బెయిల్ కోరుతూ ఎమ్మెల్సీ కవిత దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ ఈ నెల 24కు వాయిదా పడింది. ఢిల్లీ హైకోర్టులో గురువారం జరిగిన విచారణ సందర్భంగా సీబీఐకి న్యాయస్థానం నోటీసులు జారీచేసింది. 24వ తేదీలోపు సమాధానం ఇవ్వాలని ఆదేశించింది.



# రాష్ట్ర రైతాంగాన్ని మరోసారి మోసం చేసిన రాష్ట్ర ప్రభుత్వం.

## మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

**వరంగల్ జిల్లా/ ఖానాపురం మండలం/ మే 16 అక్షరం న్యూస్/**

రైతు వ్యతిరేక చర్యలకు నిరసనగా ఖానాపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన "నిరసన కార్యక్రమం లో సన్నరకం వడ్లతో పాటు దొడ్డు రకం వడ్లకు కూడా క్వింటాల్ కు 500 బోనస్ అదనంగా చెల్లించాలి..ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.

– క్వింటాల్ కు 500 బోనస్ ఇస్తామని అసెంబ్లీ ఎన్నికల్లో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి, ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన 24 గంటల్లోనే మాట మార్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక రైతు వ్యతిరేకి.. పచ్చి మోసగాడు...

– కేవలం సన్నరకం వడ్లకే బోనస్ ఇస్తామనడం, దొడ్డు రకం, ఇతర పంటలకు ఇవ్వను అని మాట మార్చడం రైతులను మోసం చేసినట్లే. అందుకు నిరసనగా ఖానాపూర్ మండలంలోని "ధాన్యం కొనుగోలు సెంటర్" నందు నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.– అడగకపోయిన అన్ని ఇచ్చిన కేసిఆర్ని కాదని ఒక 420 కి, మోసగాడికి అధికారం కట్టబెట్టిన ప్రజలు, ఒకసారి ఆలోచన చేయండి.

– ఎన్నికల హామీలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల మేనిఫెస్టోలోని పేజీ నెంబర్ 8లో మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు 500 బోనస్ అదనంగా ఇస్తామని చాలా స్పష్టంగా ఉంది..

– కానీ ఇప్పుడు ఓట్లు దండుకొని ప్రభుత్వంలోకి వచ్చి, మళ్లీ పార్లమెంట్ ఎన్నికలు ముగియగానే మాట మారుస్తున్నారు.– కాబట్టి రైతుల్లో చైతన్యం రావాలని నేడు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపడుతున్నాము.– బుద్ధిలేని, అబద్ధపు హామీలు ఇచ్చి ప్రజల్ని మోసం చేసిన కాంగ్రెస్ నాయకులు, ఇంతవరకు ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు...– కానీ వార్త పత్రికల్లో మాత్రం అన్ని హామీలు నెరవేర్చాము అని వార్తలు వస్తున్నాయి...– ఒకవేళ అదే నిజమైతే ఇప్పుడున్న మంత్రులు కానీ, స్థానిక ఎమ్మెల్యే కానీ ప్రెస్ మీట్ పెట్టి చెప్పే దమ్ము లేదా?– కాంగ్రెస్ బోనస్ అనేది ఒక బోగస్...

– కేవలం సన్నాలకే బోనస్ ఇస్తామన్నారు.. అసలు సన్నాలు ఎంత శాతం పండిస్తారో ఏమన్నా సోయి ఉందా కాంగ్రెస్ నాయకులకు..– రాష్ట్రంలో 90 శాతం రైతులు దొడ్డు వడ్లనే పండిస్తారు. ఈ విషయం తెలిసి కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇలా ఎలా ప్రకటిస్తది.? అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

– ఓట్లు డబ్బాలో పడంగానే కాంగ్రెస్ వాళ్లకు రైతుల అవసరం తీరింది. అందుకే నాలిక మల్లేసి ఎప్పటి మాదిరిగానే నయవంచనకు పూనుకున్నారు.– ఇదే సన్న వడ్లకు మాత్రమే అనే మాట ఎన్నికలకు ముందు గనుక చెప్పింటే కాంగ్రెస్ పార్టీని రైతులు తుక్కు తుక్కు చేసేవాళ్లు...– ఇప్పటికీ ప్రజలు ఆగ్రహం తోనే ఉన్నారు. రైతుబంధు ఇయ్యక, రైతు భరోసా ఇయ్యకుండా రైతాంగాన్ని అన్నిరకాలుగా కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తున్నది. అందు కారణంగానే రైతాంగ హక్కులను హామీలను సాధించేందుకే బిఆర్ఎస్ పార్టీ ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టింది.

– కాబట్టి రైతాంగానికి భరోసా కల్పించే దిశగా నిరసన కార్యక్రమాలతో పాటు ప్రతిరోజూ వడ్ల కల్లాల కాడికి బిఆర్ఎస్ శ్రేణులు పోవాలని%ొ% రైతులకు అండగా నిలవాలని ఈ సందర్భంగా కోరారు.






ఈ కార్యక్రమంలో జెడ్పి వైస్ చైర్మన్, ఒడిసిఎంస్ చైర్మన్, ఎంపిపిలు, జెడ్పిటిసిలు, పిఎసిఎస్ ఛైర్మన్లు, ఎంపిటిసిలు, ఆర్ఎస్ఎస్ కన్వీనర్లు, తాజా మాజీ సర్పంచ్ లు, క్లస్టర్ భాద్యులు, గ్రామ పార్టీ భాద్యులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# భూ సేకరణ పనులు వేగంగా పూర్తి చేయాలి...!

## కలెక్టర్ అనురాగ్ జయంతి.

వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష.



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, మే – 16 (అక్షరం న్యూస్):**

కొత్తపల్లి – మనోహరాబాద్ రైల్వే లైన్ నిర్మాణానికి భూ సేకరణ పనులు వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. భూ సేకరణ పనులు, ఇతర అంశాలపై వివిధ శాఖల ఉన్నతాధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని తన ఛాంబర్ లో కలెక్టర్ అనురాగ్ జయంతి గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. కొత్తపల్లి – మనోహరాబాద్ రైల్వే లైన్ నిర్మాణానికి జిల్లాలోని వేములవాడ నియోజకవర్గం పరిధిలోని వేములవాడ, అనుపురం, కొడుముంజ, నాంపల్లిలో ఇంకా భూ సేకరణ చేయాల్సి ఉందని వివరించారు. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, డీఎఫ్ఓ బాలామణి, రైల్వే శాఖ సీఈ, సిరిసిల్ల ఆర్డీవో రమేష్, ఏడీ సర్వే శ్రీనివాస్, ఆర్ అండ్ బీ, ఉద్యానవన ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కళాసంస్థ 35వ వార్షికోత్సవం

## యెల్ల పోశెట్టి-సరిత 35వ వివాహ వార్షికోత్సవ వేడుకలు...!





**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, మే – 16 (అక్షరం న్యూస్):**

జిల్లా సాంస్కృతిక కళా సంస్థల సమాఖ్య వేములవాడ నృత్య కళానికేతన్ సేవా సంస్థ ప్రధాన కార్యాలయం వేములవాడ నందు స్నేహబృందం ఆర్కెస్ట్రా కల్చరల్ అకాడమీ కళా సంస్థ 35వ వార్షికోత్సవ సంబరాల కార్యక్రమం అనంతరం కళాతపస్వి యెల్ల పోశెట్టి సరిత 35వ వివాహ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి సంబరాలు చేసి మిఠాయిలను కళాకారులకు మరియు కుటుంబ సభ్యులకు వ్యాపార సంఘ సభ్యులందరికీ అందజేశారు. ముందుగా శ్రీ రాజరాజేశ్వర స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేసి కోడెమొక్కు చెల్లించుకున్నారు. అనంతరం వివాహ వార్షికోత్సవ వేడుకల కార్యక్రమమునందు సమాఖ్య గౌరవ అధ్యక్షులు బొడ్డు రాములు మాట్లాడుతూ సేవా రత్న అవార్డు గ్రహీత కళాతపస్వి కళా సంస్థల వ్యవస్థాపక అధ్యక్షులు యెల్లపోశెట్టి సరిత 35వ వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ వేములవాడ పట్టణం నందు 16–2–1989న స్నేహ బృందం ఆర్కెస్ట్రా కల్చర్ అకాడమీ కళా సంస్థను స్థాపించి మూడు నెలలకు అనగా తేదీ 16–5–1989 వివాహం జరగడం కళా సంస్థను స్థాపించడం ఒకే సంవత్సరం కావడం చాలా సంతోషకరమని అన్నారు 35 సంవత్సరాలు కళా సేవలు చేయడం ధన్యజీవి అని అన్నారు సమాఖ్య ప్రధాన కార్యదర్శి వారాల దేవయ్య మాట్లాడుతూ కళాకారులందరినీ ఒకే వేదిక పైకి తీసుకురావడం సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం చాలా కష్ట%శీ% అయినా కళాసేవలను గుర్తించి తనపై కళాతపస్వి ఎల్లపోశెట్టి బయోపిక్ తీయడం చాలా సంతోషము అన్నారు. అనంతరం పోశెట్టి సరితలను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు కళాకారులందరూ తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సావనపెల్లి శ్రీనివాస్, గంగ శ్రీకాంత్, మారం ప్రవీణ్ కుమార్, కనపర్తి హనుమాండ్లు, మానువాడ లక్ష్మీనారాయణ, మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు కళాకారులు కుటుంబ సభ్యులు అల్లుళ్లు బిడ్డలు– బొడిగరాజు రజిని,కందెన వినోద్ రమ్య, చిన్న బిడ్డ సౌభాగ్య లక్ష్మి మనవరాలు మనవడు అక్షయ దీప్తిక,ప్రణయ శౌర్య పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులందరికీ భోజన సౌకర్యం ఏర్పాటు చేశారు పాల్గొన్న కళాకారులందరికీ హృదయపూర్వక కళాభివందనములు కృతజ్ఞతలు యెల్ల పోశెట్టి సరితలు తెలియజేశారు.

# ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి...

- –పరీక్ష కేంద్రాల పరిధిలోని జిరాక్స్ షాపులను ముసివేయాలి
- –విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలి
- –పరీక్ష కేంద్రాల్లో సెల్ ఫోన్ లు, ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతి లేదు
- –ఆర్టీసీ బస్సులు సమయపాలన పాటించాలి
- –జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్






**మహబూబాబాద్ /గార్ల /మే 16/అక్షరం న్యూస్...**

ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మహబూబాబాద్ జిల్లా కలెక్టరెట్ లోని ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశం లో అదనపు కలెక్టర్లు, స్థానిక సంస్థలు రెవెన్యూ లెనిన్ వత్సల్ టోప్పో , ఎం.డేవిడ్ తో కలిసి ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై విద్యా, రెవిన్యూ, పోలీస్, వైద్య, పంచాయతీ, మున్సిపల్, విద్యుత్, పోస్టల్, ఆర్టీసి తదితర శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 24వ తేదీ నుండి జూన్ 1వ తేదీ వరకు ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు జరుగనున్నాయని తెలిపారు. మొదటి సంవత్సరం పరీక్షలు ఉదయం 9 గంటలనుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, ద్వితీయ సంవత్సరం పరీక్షలు మధ్యాహ్నం 2.30 నుండి సాయంత్రం 5.30 వరకు జరుగుతాయని అన్నారు. పరీక్షా కేంద్రాల పరిధిలో జిరాక్స్ షాపులను మూసివేసి,144 సెక్షన్ విధించాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని, పరీక్షా కేంద్రాలలో అన్ని వసతులు కల్పించాలన్నారు.జిల్లాలో ఇంటర్మీడియెట్ సప్లిమెంటరీ పరీక్ష నిర్వహణకు 4679 మంది విద్యార్థులకు గాను,16 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులు, విధులు నిర్వహించే సిబ్బంది ఎవరికీ పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్ లను, ఎలాక్ట్రానిక్ వస్తువులు తేవడానికి అనుమతి లేదని ఆయన స్పష్టం చేశారు. ఆర్టీసి బస్సులు సమయ పాలన పాటించాలని ,పోస్టల్ అధికారులు వారికి నిర్దేశించిన నియమనిబంధనలు పాటించాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఎస్. సత్యనారాయణ, డి.ఈ.ఓ రామారావు, ఆర్టీసి డి.ఎం. శివప్రసాద్,డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ అంబరీష్, పంచాయతీ, మునిసిపల్ శాఖ, పోస్టల్ శాఖ,విద్యుత్,పోలీసు శాఖ అధికారులు, కలెక్టరేట్ పరీక్షల విభాగం సూపరింటెండెంట్ భద్రకాళీ తదితరులు పాల్గొన్నారు.

# రైతులపై మోసలి కన్నీరు కారుస్తున్న బిఆర్ఎస్....!

## ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది.



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, మే – 16 (అక్షరం న్యూస్):**

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల కేంద్రంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ మీడియా సమావేశం నిర్వహించారు.. బిఆర్ఎస్ వారు నేడు రైతుల కోసం దీక్షలు చేస్తున్నది రైతులపై మోసలి కన్నీరు కారుస్తూ మాత్రమే. రైతులపై వారికి కపట ప్రేమ తప్ప మరిమీ లేదు. 10 సంవత్సరాలు పరిపాలన చేసి వరి వేస్తే ఉరి అన్నటువంటి కేసిఆర్ సర్కార్ గతంలో అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు పది వేల పరిహారం ఇస్తామని చెప్పి మోసం చేశారు. రైతులు ఇబ్బందులు పడితే పట్టించుకోని వారు అధికారం పోయాక రైతుల కోసం రావడంలో అంతర్యమేమిటని, మా ప్రభుత్వం అధికారలోకి వచ్చాక రైతులకు మేలుకోరీ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు.

# రైతన్నకు 500బోనస్ ధర చెల్లించాలని బీఆర్ఎస్ నిరసన....!

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, మే – 16 (అక్షరం న్యూస్):**

కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ ఇచ్చిన పిలుపుమేరకు పంటకు 500 రూపాయల బోనస్ వెంటనే ఇవ్వాలని వేములవాడ పట్టణంలోని చల్మెడ నివాసంలో నిరసన కార్యక్రమం గురువారం నిర్వహించారు. సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ, సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, రాఘవరెడ్డిలు మాట్లాడుతూ రైతన్న పండించిన పంటకు 500 బోనస్ అందించాలని డిమాండ్ చేశారు. మండల పార్టీల అధ్యక్షులు గోస్కుల రవి, మల్యాల దేవయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి కందుల క్రాంతి కుమార్, సహకార సంఘాల అధ్యక్షులు ఏనుగు తిరుపతిరెడ్డి, బండ నరసయ్య యాదవ్, రామ్మోహన్ రావు, ఎంపీపీ చంద్రయ్య గౌడ్, కౌన్సిలర్లు మారం కుమార్ , నిమ్మశెట్టి విజయ్, గోలి మహేష్, గడ్డం హనుమాన్లు, భైరగోని రమేష్, కమలాకర్ రెడ్డి, చీటి రాధా కిషన్ రావు, వెంగళ శ్రీకాంత్ గౌడ్, రుద్రంగి గ్రామ శాఖ అధ్యక్షులు దయ్యాల కమలాకర్, సెస్ డైరెక్టర్ ఆకుల గంగరాజం, చీటి సంధ్యారాణి, నరాల దేవేందర్, శ్రీనివాస్ ,గజ్జల రమేష్, సయ్యద్ బాబా, లిక్కిడి మహేందర్, సందీప్, అఫ్రోజ్, ఉన్నారు.



# మాకు న్యాయం చేయాలి అంటూ

# వడ్లతో రోడ్డెక్కిన రైతన్నలు...!

## వడ్లు కొనేదాకా.. నిరసన ఆగదు ఇక.

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, మే – 16 (అక్షరం న్యూస్):**



రాజన్న సిరిసిల్ల జిల్లా కొనరావుపేట మండల కేంద్రంలోరైతన్న ఆరుగాలం కష్టపడి శ్రమించి పండించిన ధాన్యాన్ని కొనడానికి ప్రభుత్వానికి ఇంత నిర్లక్ష్యమా అంటూ... ఇచ్చిన హామీలు... వాగ్దానాలు ఉత్తమటేనా అంటూ గురువారం కొనరావుపేట మండల కేంద్రంలోని రైతన్నలు రోడ్డుపై వరి ధాన్యం బస్తాలతో బైఠాయించారు. దీంతో రాస్తారోకో చేయడంతో ఎక్కడ వాహనాలు అక్కడే ఆగిపోయాయి. వెంటనే పోలీసులు అక్కడ చేరుకొని రైతన్న నిరసన దీక్షను విరమించేందుకు ప్రయత్నాలు చేయగా .. వడ్లు కొనేదాకా నిరసన దీక్ష చేపడతామని వారు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్న పాలిట శాపంగా మారిందని ... గెలువకు ముందు ఒక మాట.. గెలిచినాక ఒక మాట . ఇది కాంగ్రెస్ ప్రభుత్వం మాట అని... విమర్శించారు.



# రివిజనిజానికి వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి మాధవన్న...

**ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేసిన మాధవన్న ఆశయ సాధనకై పోరాడుదాం...**

**గౌని ఐలయ్య, జిల్లా కార్యదర్శి, సిపిఐ( ఎమ్ ఎల్ )న్యూ డెమోక్రసీ..**

**మహబూబాబాద్ /గార్ల /మే 16/అక్షరం న్యూస్...**

నగ్జల్ బరి స్ఫూర్తితో, రివిజనిజానికి వ్యతిరేకంగా, మాధవన్న ప్రజల పక్షాన పోరాడారని సిపిఐ (ఎమ్ ఎల్ ) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు. మహబూబాబాద్ జిల్లా, బయ్యారం మండల కేంద్రంలోని స్థానిక గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో మాధవన్న 17వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.అనంతరం గౌని ఐలయ్య మాట్లాడుతూ, పేద ప్రజల పక్షాన పోరాడుతూ, జిల్లా,ఏరియా, రాష్ట్ర నాయకుడిగా అంచలంచలుగా ఎదిగి, ఆదివాసి ప్రజల తలలో నాలుకలాగ ఉంటూ వారి సమస్యల పరిష్కారంలో భాగస్వామ్యం అయ్యాడని తెలిపారు. నాలుగు దశాబ్దాల పాటు విప్లవోద్యమంలో విద్యార్థి దశ నుండి చనిపోయేంత వరకు కూడా ప్రజల పక్షాన నిలబడి పోరాడిన వ్యక్తి మాధవన్న అని అన్నారు.మాధవన్న విప్లవోద్యమ ప్రయాణంలో ఎన్నో వడిదొడుకులు వచ్చినప్పటికీ నిక్కచ్చిగా విప్లవోద్యమ నాయకుడిగా చివరి వరకు కొనసాగాడని, తోటి సహచరులను హృదయపూర్వకంగా ప్రేమించే గుణం కలిగిన వ్యక్తని అన్నారు. విప్లవోద్యమ కార్యకర్తలకు ఎంతో ఆదర్శప్రాయమని, ఆయన అనుసరించిన బాటలో పయనించడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు ఊకే పద్మ, పి ఏ సి ఎస్ మాజీ చైర్మన్ రామగిరి బిక్షం, పార్టీ జిల్లా నాయకులు పుల్లన్న,పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేతకాని రాకేష్, పార్టీ గ్రామ నాయకులు ఏనుగుల మురళి, కూనూరి యుగంధర్, కొదుమూరి నాగేశ్వరరావు, భీమ్లా,ఊకే శేషు, నిడికొండ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# 125 సీట్లొచ్చినా..కేంద్రంలో

# అధికారం మాదే

-కాంగ్రెస్‌కు మిత్రపక్షాలు మద్దతిస్తాయి
-బీజేపీకి 250 దాటితేనే అవకాశం
-ఓ వెబ్‌సైట్ ఇంటర్వ్యూలో సీఎం రేవంత్
-ఆ పార్టీకి నమ్మకమైన మిత్రులు లేరు
-ఆర్ఎసఎస్ అజెండానే బీజేపీ లక్ష్యం
-రిజర్వేషన్ల తొలగింపు, రాజ్యాంగం రద్దు కోసమే '400కు మించి' నినాదం
-నిఘావర్గాల వైఫల్యంతోనే 'పుల్వామా'
-సరిహద్దులపై ఉండాల్సిన నిఘాను ప్రతిపక్షాలపై పెట్టడంతో ఆ ఘటన
-సర్జికల్ స్ట్రైక్స్‌కు ఒక్క ఆధారమూ లేదు
-నేను ఏబీవీపీ పూర్వ విద్యార్థిని.. వాళ్ల సిలబస్ అంతా నాకు తెలుసు
-'ప్రింట్' ఇంటర్వ్యూలో సీఎం రేవంత్

**హైదరాబాద్, మే 16 :**

లోక్‌సభ ఎన్నికల తర్వాత కేంద్రంలో ఇండియా కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని.. కాంగ్రెసకు 125 సీట్లు వచ్చినా సరిపోతుందని, కూటమిలోని భాగస్వామ్యపక్షాలు మద్దతు ఇస్తాయని సీఎం రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ మళ్లీ అధికారంలోకి రావాలంటే మాత్రం ఆ పార్టీకి 250కి పైగా సీట్లు రావాల్సి ఉంటుందన్నారు. 'బీజేపీ సొంతంగా మ్యాజిక్ ఫిగర్ (మెజారిటీ) దాటలేకపోతే.. మళ్లీ అధికారాన్ని కైవసం చేసుకునేందుకు ఆ పార్టీకి నమ్మకమైన మిత్రులెవరూ లేరు. కాంగ్రెస్ పరిస్థితి వేరు. మాకు మద్దతు పలికేందుకు అనేక మిత్రపక్షాలు సిద్ధంగా ఉన్నాయి' అని వివరించారు. న్యూస్ వెబ్‌సైట్ 'ప్రింట్'కు సీఎం రేవంత్‌రెడ్డి ఇంటర్వ్యూ ఇచ్చారు. బీజేపీ 400కు మించి సీట్ల నినాదంపై స్పందిస్తూ.. రిజర్వేషన్లను తొలగించాలని, రాజ్యాంగాన్ని మార్చాలనే లక్ష్యంతోనే ఈ నినాదాన్ని ఎత్తుకుందని సీఎం ఆరోపించారు. 'బీజేపీకి ఆర్ఎసఎస్ తల్లిలాంటిది. తల్లి చెప్పిన మాటలు పిల్లలు పాటిస్తారు.

ట్రిపుల్ తలాక్ రద్దు, ఆర్టికల్-370 రద్దు, సీఏఏ, ఎన్నార్సీ వంటివన్నీ ఆర్ఎసఎస్ లక్ష్యాలు. వాటిని బీజేపీ నెరవేర్చింది. వీటి తర్వాత రిజర్వేషన్ల తొలగింపును, రాజ్యాంగం రద్దును ఆర్ఎసఎస్ లక్ష్యంగా పెట్టుకుంది. వీటిని నెరవేర్చాలంటే లోక్‌సభలో మూడింట రెండు వంతుల సీట్లు అవసరం. అందుకే బీజేపీ 400కిపైగా అనే నినాదాన్ని తీసుకొచ్చింది' అని రేవంత్ విశ్లేషించారు. బీజేపీ మళ్లీ అధికారంలోకి రావటం దేశంలో ప్రజాస్వామ్యానికే ప్రమాదమన్నారు. తన విద్యార్థి జీవితం ఆర్ఎసఎస్ అనుబంధ విద్యార్థి సంఘం ఏబీవీపీతోనే ప్రారంభమైందని, వాళ్ల సిలబస్ ఏమిటో తనకు బాగా తెలుసని చెప్పారు. పాక్ భూభాగంలో సర్జికల్ స్ట్రైక్స్ జరగలేదన్న వ్యాఖ్యలకు తాను కట్టుబడి ఉన్నానని, అది జరిగిందనడానికి ఎలాంటి ఆధారాలు లేవన్నారు. పుల్వామా ఘటన కేంద్ర ప్రభుత్వ వైఫల్యం కాదా? అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. నిఘా వర్గాల వైఫల్యంతోనే ఈ దారుణ ఘటన జరిగిందని, భారత్-పాకిస్థాన్ సరిహద్దుల్లో ఉండాల్సిన నిఘావర్గాల అధికారులను నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రతిపక్షాలను అంతం చేసేందుకు మోహరించటం వల్లనే పుల్వామా ఘటన జరిగిందని విమర్శించారు.



శత్రువుల ఎంపిక నా చేతుల్లో లేదు

'నాకు శత్రువులు ఉన్నారు. రాజకీయ ప్రత్యర్థులూ ఉన్నారు. శత్రువులు ఎవరుండాలని ఎంపిక చేసుకోవడం నా చేతుల్లో లేదు. పోరాడుతూ ముందుకెళ్లడమే నా పని' అని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ నికార్సైన, చాలా తెలివైన వ్యక్తి అని రేవంత్ పేర్కొన్నారు. రాహుల్ గురించి తెలుసుకోవాలంటే ముందుగా అదానీ, అంబానీల గురించి ఆయన ఆలోచనలు ఏమిటో తెలుసుకోవాలన్నారు. తెలంగాణలో పెట్టుబడులకు అదానీని తాను ఆహ్వానించడం తప్పేమీకాదని చెబుతూ.. 'అదానీ మా రాష్ట్రం నుంచి ఏమీ తీసుకెళ్లడం లేదు. నేనే ఆయన పెట్టుబడులు తీసుకుంటున్నా. రాష్ట్రంలోకి పెట్టుబడులు తీసుకురావటం కోసమే అదానీని, అయన కుమారుడిని సచివాలయంలో కలిశాను. అందులో తప్పేముంది? వారు భారత పౌరులే కదా!' అని సీఎం పేర్కొన్నారు. ప్రధాని మోదీని బడే భాయ్ (పెద్దన్న) అనడాన్ని సమర్థించుకుంటూ.. దేశంలోని ప్రతీ ముఖ్యమంత్రి దేశ ప్రధానిని పెద్దన్నలాగే భావిస్తారని, ప్రధానమంత్రి సైతం కుటుంబ పెద్దగా రాష్ట్రాలకు సహకారం అందించాల్సి ఉంటుందన్నారు. రాష్ట్రంలో బీర్ఎసతో, జాతీయస్థాయిలో బీజేపీతో, మోదీతో తమకు ప్రధానంగా పోటీ ఉందని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు.

పీసీసీ ఎన్నికల మేనేజ్‌మెంట్ కమిటీ సమీక్షా సమావేశం

రాష్ట్రవ్యాప్తంగా 17 పార్లమెంట్ నియోజకవర్గాల్లో జరిగిన ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయావకాశాలపై టీపీసీసీ ఎన్నికల మేనేజ్‌మెంట్ కమిటీ సమీక్షించింది. గురువారం గాంధీభవన్‌లో మాజీ ఎమ్మెల్సీ దిలీప్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఏఐసీసీ ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీతో పాటు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, పీసీసీ ఉపా?ధ్యక్షుడు వినోద్‌రెడ్డి, మాజీ మంత్రి పుష్పలీల, ఇతర సభ్యులతో పాటు ఆయా నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నారు. ఆయా నియోజకవర్గాల్లో పోలింగ్ సరళి, పార్టీ అభ్యర్థుల పని తీరు, విజయావకాశాలపై సమావేశంలో చర్చించారు.

# బట్టలు ఆరేస్తుండగా విద్యుత్ షాక్.. ఇద్దరు మృతి



కరెంట్ షాక్ రావడంతో తల్లీకొడుకులైన మన్నెమ్మ (45), భాను ప్రసాద్ (19) మృతిచెందారు. ఇది గమనించిన మరొకరు వారిని కాపాడేందుకు ప్రయత్నించగా వారికి కూడా గాయాలయ్యాయి. దీంతో ఆ కుటుంబంలో విషాదం నెలకొంది. ఈ సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన వ్యక్తిని స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నామని తెలిపారు.

# దొడ్డు రకం వడ్లకూ బోనస్ ఇవ్వాలి



దొడ్డు రకం వడ్లకూ బోనస్ ఇవ్వాలని, అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రైతులకు ఇచ్చిన హామీలనుఅమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గురువారం రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేపట్టారు. అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. కరీంనగర్‌లో ఎమ్మెల్యే గంగుల కమలాకర్, హుజూరాబాద్‌లో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, మానకొండూర్‌లో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, చొప్పదండిలో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, జగిత్యాలలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్, ఆసిఫాబాద్‌లో ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఆధ్వర్యంలో నిరసనలు చేపట్టారు.

మంచిర్యాల, చెన్నూరులో బీఆర్ఎస్ నాయకులు రాస్తారోకో చేశారు. నల్లగొండ జిల్లాలోని దేవరకొండ, మిర్యాలగూడ, నాగార్జునసాగర్‌లో మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ నిరసనలు చేపట్టారు. భువనగిరి జిల్లాలోని సంస్థాన్ నారాయణపురంలో బీఆర్ఎస్ నేతలు నిరసన చేపట్టారు. వికారాబాద్ జిల్లా ధారూరు మండలంలోని గట్టేపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, పరిగిలో మాజీ ఎమ్మెల్యే మహేషరెడ్డి, తాండూరు మండలంలోని చెంగోల్ కొనుగోలు కేంద్రం వద్ద రాజుగౌడ్ ఆధ్వర్యంలో నిరసనలు వ్యక్తం చేశారు. మేడ్చల్ జిల్లాలోని శామీర్‌పేటలోని రైతు సహకార సంఘం ముందు ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గంలోని శ్రీశైలం-హైదరాబాద్ జాతీయ రహదారిపై ఎమ్మెల్యే సబితారెడ్డి ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహించారు.

అన్ని రకాల వడ్లకు బోనస్ ఇవ్వాలి

అన్ని రకాల వడ్లకు బోనస్ ఇవ్వాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎస్.వీరయ్య డిమాండ్ చేశారు. తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని కోరారు. సన్న ధాన్యానికే బోనస్ చెల్లిస్తారన్న వార్తలతో ఇతర రకాల ధాన్యాన్ని సాగు చేసే రైతులు ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. ధాన్యానికి రూ.500 చొప్పున బోనస్ చెల్లిస్తామన్న హామీ ఏమైందని బీజేపీ నేత బూర నర్సయ్యగౌడ్ నిలదీశారు. సన్న ధాన్యానికే బోనస్ అంటూ రైతులను కాంగ్రెస్ సర్కారు మోసం చేస్తోందని ధ్వజమెత్తారు.

# కరెంట్ కోతలు ప్రభుత్వ వైఫల్యమే

## మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు



అందరూ తనలాగే కుట్రలు, కుతంత్రాలు పన్నుతారనే భ్రమల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని, కానీ అలాంటి ఆలోచనలు మానుకొని ఆయన పాలనపై దృష్టి సారించాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. విద్యుత్ కోతల విషయంలో ప్రభుత్వ ఉద్యోగులపై, తనపై ముఖ్యమంత్రి రెడ్డి చేసిన ఆరోపణల మీద తీవ్రంగా స్పందించారు. విద్యుత్ ఉద్యోగులపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు.

గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ% కరెంట్ కోతల విషయంలో ముఖ్యమంత్రి తన ప్రభుత్వ వైఫల్యాలను అంగీకరించకుండా ప్రతిపక్షాలు, విద్యుత్ ఉద్యోగుల మీద అభాండాలు వేయడం విడ్డూరమన్నారు. విద్యుత్ రంగ వైఫల్యాలపై సీఎం చేసిన వ్యాఖ్యలు ఆడరాక మద్దెల ఓడు అన్నట్టుగా ఉందన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన స్పందించారు.

ఇరవై నాలుగు గంటలూ నిరంతర విద్యుత్ అందించేందుకు బీఆర్ఎస్ హయాంలోనే ప్రభుత్వ విద్యుత్ ఉద్యోగుల సహకారంతో పటిష్ఠమైన వ్యవస్థను నిర్మించినట్లు తెలిపారు. రెప్పపాటు కాలం కూడా కరెంట్ కోతలు లేని ఏకైక రాష్ట్రంగా తెలంగాణను నిలిపామని పేర్కొన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం 5 నెలల్లోనే ఆ వ్యవస్థను కుప్పకూల్చిందని ధ్వజమెత్తారు. వ్యవసాయ, పారిశ్రామిక, గృహ అవసరాలకు సరిపోయేలా విద్యుత్ సరఫరా చేశామన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.

రేవంత్ రెడ్డి ప్రభుత్వం తమ చేతగానితనాన్ని కప్పిపుచ్చుకోవడానికి ప్రతిపక్షాలు, విద్యుత్ ఉద్యోగులపై నిరాధార ఆరోపణలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వానికి నెపాన్ని ఉద్యోగుల పైకి నెట్టాలనే ఆలోచన తప్ప విద్యుత్ కోతల లేకుండా సరిదిద్దాలనే ఆలోచన లేదన్నారు. విద్యుత్ ఉద్యోగులను నిందించే చిల్లర చేష్టలు మానుకోవాలని హితవు పలికారు. కాగా, విద్యుత్ కోతలకు కొందరు విద్యుత్ ఉద్యోగులే కారణమని, హరీశ్ రావు వారితో పవర్ కట్స్ చేయిస్తున్నారని రేవంత్ రెడ్డి ఇటీవల అన్నారు.

# మేడిగడ్డకు రిపేర్లు చేయండి..

**ప్రభుత్వ పరిశీలనలో ఒప్పందంలోని నిబంధనలు, షరతులు..**
**వాటికి లోబడే చెల్లింపులు చేస్తాం**
**మేడిగడ్డపై ఎల్ అండ్ టీకి రామగుండం సీఈ లేఖ**
**అన్నారం, సుందిళ్ల నిర్మాణ సంస్థలకూ లేఖలు**

హైదరాబాద్, మే 16 : జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎసఏ) నిపుణుల కమిటీ మధ్యంతర నివేదికకు లోబడి మేడిగడ్డ బ్యారేజీకి మరమ్మతులు చేయాలని ఎల్ అండ్ టీని నీటిపారుదల శాఖ కోరింది. ఈ మేరకు నిర్మాణ సంస్థకు రామగుండం చీఫ్ ఇంజనీర్ లేఖ రాశారు. మేడిగడ్డకు తదుపరి మరమ్మతులు చేయాలంటే కాంపోనెంట్ల వారీగా కొత్తగా ఒప్పందం చేసుకోవాల్సి ఉంటుందని, ఆ మేరకు చెల్లింపులూ చేయాల్సి ఉంటుందని ఎల్ అండ్ టీ ఇప్పటికే ప్రభుత్వానికి స్పష్టం చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే, ఒప్పందంలోని షరతులు/నిబంధనలను ప్రభుత్వం పరిశీలిస్తోందని, చెల్లింపులు కూడా దానికి లోబడే ఉంటాయని, వానాకాలం ముంచుకు వస్తుండటంతో ఎన్‌డీఎసఏ నివేదిక ఆధారంగా మరమ్మతులకు ఉపక్రమించాలని చీఫ్ ఇంజనీర్ కోరారు.

దెబ్బతిన్న బ్లాకులను తొలగించడం, పిల్లర్లకు ఇనుప పట్టీలు వేయడం లేదా రక్షణ చర్యలు తీసుకోవడం, గ్రౌటింగ్, ప్లింత్ శ్లాబ్‌ల మరమ్మతులు, గేట్లు తెరుచుకునేలా చర్యలు తీసుకోవడం వంటి ప్రక్రియలను తక్షణమే చేపట్టాలని వివరించారు. యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని తెలిపారు. బ్యారేజీలోని 6, 7, 8వ బ్లాకులకు చెందిన ఎలక్ట్రో రెసిస్టివిటీ టెస్ట్ (ఈఆర్‌టీ), గ్రౌండ్ పెనిట్రేటింగ్ రాడార్ (జీపీఆర్) టెస్టుల నివేదికల ఆ?ధారంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్‌డీఎసఏ కమిటీ కూడా వానా కాలంలోపు బ్యారేజీల రక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని కోరిందని గుర్తు చేశారు. అలాగే, మేడిగడ్డ బ్యారేజీని ఎల్ అండ్ టీ నిర్మించగా.. అన్నారం బ్యారేజీని అఫ్కాన్స్-విజేత-పీఈఎస జాయింట్ వెంచర్‌బీ సుందిళ్లను నవయుగ-జీఎండబ్ల్యూ జేవీలు కట్టాయి. అన్నారం బ్యారేజీ మరమ్మతులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని, నిర్ణీత వ్యవధి పెట్టుకొని.. ఆలోపు పనులన్నీ పూర్తయ్యేలా చూడాలని అఫ్కాన్స్-విజేత-పీఈఎస జాయింట్ వెంచర్‌కు లేఖ రాయగా, సుందిళ్లపై కూడా నవయుగ-జీఎండబ్ల్యూ జాయింట్ వెంచర్‌కు లేఖ రాశారు.



# సిరిసిల్లలో నకిలీ మందులు సీజ్

కిడ్నీలో రాళ్ల బరువు తగ్గిస్తామని మందులు వారిదగ్గర వున్నాయని నమ్మించి ఎదుటి వారిని బురిడీ కొట్టిస్తున్నారు. వారి మాటలను నమ్మి మోసపోతున్నవారు లక్షల్లో.. వేలల్లో ఉన్నారంటే మనం ఎంతగా ఎదుటి వారి మాటలు నమ్ముతున్నామో అర్థమవుతుంది. ఇలాంటి ఘటనే రాజన్న సిరిసిల్లలో చోటుచేసుకుంది.సిరిసిల్లలో నకిలీ మందులు అమ్ముతున్న మెడికల్ షాపులో డ్రగ్ కంట్రోల్ సోదాలు నిర్వహించారు. కిడ్నీలో రాళ్ల బరువును తగ్గిస్తామంటూ మెడికల్ షాపులు మందులు విక్రయిస్తున్నారని పక్కా సమాచారంతో సోదాలు చేపట్టారు. తప్పుడు ప్రచారాలతో నకిలీ మందులు విక్రయించి మోసాలకు పాల్పడుతున్నారని, అలాంటి మెడికల్ షాపులపై డ్రగ్ కంట్రోల్ బ్యూరో కొరడా జులిపిస్తున్నారు. కిడ్నీలో రాళ్లు, అధిక బరువుని తగ్గిస్తామంటూ మోసాలకు పాల్పడుతున్న సంస్థలపై పక్కా సమాచారంతో డ్రగ్ కంట్రోల్ బ్యూరో రంగంలోకి దిగి కేసు నమోదు చేసింది. పలువురిని అదుపులో తీసుకుని దర్యాప్తు చేస్తున్నారు. వీరి వెనుక ఇంకా ఎంత మంది వున్నారన్నదానిపై ఆరా తీస్తున్నారు.



# బస్సుపై దాడి

## హిస్టరీ షీట్స్ తెరుస్తాం : ఆర్టీసీ ఎండీ సజ్జనార్

హైదరాబాద్ శివారులోని రాచలూరు గేట్ వద్ద కల్వకుర్తి డిపోకు చెందిన టీఎస్ఆర్టీసీ బస్సుపై ఇవాళ కొందరు దుండగులు బైక్‌లపై వచ్చి దాడి చేశారు. ఈ సంఘటనపై ఆర్టీసీ ఎండీ సజ్జనార్ స్పందించారు. ప్రజల ఆస్తిపై దాడులు చేయడం శ్రేయస్కరం కాదు. పోలీస్ శాఖ సహకారంతో నిందితులపై హిస్టరీ షీట్స్ కూడా తెరుస్తామని వార్నింగ్ ఇచ్చారు.ఈ ఘటనలో బస్సు అద్దాలు ధ్వంసమయ్యాయి. అదృష్టవశాత్తూ బస్సులోని ప్రయాణికులంతా క్షేమంగా ఉన్నారు. ప్రజలను నిత్యం సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చుతున్న తమ బస్సులపై ఎలాంటి కారణం లేకుండా దాడులు చేయడాన్ని టీఎస్ఆర్టీసీ యాజమాన్యం ఏమాత్రం సహించదు.ఆర్టీసీ బస్సుపై దాడిని తీవ్రంగా పరిగణిస్తోంది. ఈ ఘటనపై రాచకొండ కమిషనరేట్ మహేశ్వరం పోలీస్ స్టేషన్‌లో ఆర్టీసీ అధికారులు ఫిర్యాదు చేయడం జరిగింది. పోలీసులు దర్యాప్తునూ ప్రారంభించారు. బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఆర్టీసీ బస్సులు ప్రజల ఆస్తి. వాటిని సంరక్షించుకోవాల్సింది కూడా ప్రజలే. ప్రజల ఆస్తిపై దాడులు చేయడం శ్రేయస్కరం కాదు. పోలీస్ శాఖ సహకారంతో నిందితులపై హిస్టరీ షీట్స్ కూడా తెరుస్తాం. బస్సు డ్యామేజీ ఖర్చులను వారి నుంచి వసూలు చేయడం జరుగుతుందని వివరించారు ఆర్టీసీ ఎంపీ సజ్జనార్.



## డీసీఎంఎస్ మాజీ చైర్మన్ రాయల వెంకట శేషగిరిరావు కి నివాళులు అర్పించిన కుటుంబ సభ్యులను పరామర్శించిన బీజేపీ ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు

**తెలుగుదేశం పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి కేతినేని. హరీష్, బీజేపీ, టీడీపీ తల్లాడ మండల పార్టీ సంతాపం**



ఖమ్మం/ తల్లాడ మే 16 (అక్షరంన్యూస్)

తల్లాడ తొలి మండల పరిషత్ అధ్యక్షుడు, జిల్లా డీసీఎంస్ మాజీ చైర్మన్, బి అర్ ఎస్ సీనియర్ నాయకులు రాయల వెంకట శేషగిరిరావు తీవ్ర అనారోగ్యంతో గత కొన్ని రోజులు గా హైదారాబాద్ యశోదా లో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న తెలుసుకున్న బీజేపీ ఖమ్మం ఎంపీ అభ్యర్థి

తాంఢ్ర వినోద్ రావు, ఖమ్మం జిల్లా తెలుగుదేశం పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి కేతినేని హరీష్ గురువారం తల్లాడ మండలం మిట్టపల్లి గ్రామం రాయల ఇంటికి వచ్చి వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు హొర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి తీవ్ర సంతాపం, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రాయల అకాల మృతి తల్లాడ మండలానికి తీరని లోటని అన్నారు.రాయల వెంకట శేషగిరిరావు మృతి పట్ల తల్లాడ మండల బీజేపీ మరియు టీడీపీ మండల పార్టీ తీవ్ర సంతాపం, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నివాళులు హొర్పించి సంతాపం తెలిపిన వారిలో...జిల్లా తెలుగుదేశం పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి కేతినేని.హరీష్, బీజేపీ మండల నాయకులు మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ ధూపాటి. భద్రరాజు,బీజేపీ మండల అధ్యక్షులు ఆపతి. వెంకట రామారావు, బీజేపీ జిల్లా నాయకులు చావా. కిరణ్, టీడీపీ జిల్లా నాయకులు కేతినేని. పృథ్వి , వద్దురి. బాబు, తాళ్లురి. నారాయణ, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూ ట్ తో పెంకుటిల్లు దగ్ధం

**రూ. లక్ష ఆస్తి నష్టం**





జనగామ జిల్లా/రఘు నాథపల్లి/( అక్షరంన్యూస్ ), మే 16: మండలంలోని కంచనపల్లి గ్రామంలో జిగిరి నర్సయ్యకు చెందిన పెంకుటిల్లులో ప్రమాదవ శాత్తు గుర వారం జరిగిన షార్ట్ సర్క్యూట్తో ఇంటి పై కప్పుతో పాటు ఇంట్లోని సామాగ్రి దగ్గమైంది. ప్రమాదం జరిగిన సమయంలో నర్సయ్యతో పాటు అతని భార్య ఇంటికి తాళం వేసి కూలీ పనులకు వెళ్లారు. తాళం వేసిన ఇంట్లో షార్ట్ సర్క్యూట్ తో మంటలు చెలరేగడాన్ని గమనించిన స్థానికులు నర్సయ్యతో పాటు జనగామ అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. ఆ గ్రిమాపక శకటంతో సంఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పివేశారు. అప్పటికే ఇంట్లో బీర వాలో ఉన్న రూ.30 వేల నగదుతో పాటు బట్టలు, కలర్ టీవి, డబుల్కాట్ మంచం, ఫ్రీజ్ ఇతర ఇంటి సామాగ్రి పూర్తిగా దగ్ధమైంది. దీంతో రూ.లక్ష ఆస్తి నష్టం వాటిల్లిందని బాధితుడు నర్సయ్య రోదిస్తు తెలిపారు. కంచనపల్లిలో 35 సంవత్సరాల క్రితం వచ్చిన వరదలకు ఇళ్లు ద్వంసమైన వారికి అప్పట్లో ప్రభుత్వం ఇళ్లు నిర్మించి ఇచ్చింది. అప్పట్లో నర్సయ్య ఇల్లు కుడా వరదలకు ధ్వంసం కాగా ప్రభుత్వం కొత్త ఇల్లు నిర్మించి ఇచ్చింది, ప్రభుత్వం నిర్మించి ఇచ్చిన ఇల్లు షాక్ సర్క్యూట్ రూపంలో సంభవించిన ప్రమాదంలో దగ్ధం కావడంతో నరసయ్య కుటుంబం మరోసారి ఇల్లు కోల్పోయి నిరాశ్రయులుగా మారింది, దగ్ధమైన ఇంటిని ఆర్ ఐ బలరాం, పంచాయతీ కార్యదర్శి శివాజీ, పరిశీలించి పంచనామా చేశారు, బాధిత కుటుంబానికి ప్రభుత్వ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడంతో పాటు తగిన ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరారు

## కౌసల్యాకు నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు సైదులు నాయక్..



ఖమ్మం/ వైరా మే 16 (అక్షరంన్యూస్)

లక్ష్మీదేవిపల్లి మండలంలోని సీతారాంపురం పంచాయతీలోని ఆర్జ్యతండాకు చెందిన కౌసల్య ఇటీవల మృతి చెందారు. ఆమె దశదినకర్మ గురువారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు బాదావత్ సైదులు నాయక్ హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళు లర్పించిన వారిలో బానోతు బాను, బానోతు రమేష్, బానోతు సురేష్, గుగులోతూ బాలు, గుగులోతు శ్రీను, తదితరులు ఉన్నారు.

## తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రపంచ డెంగ్యూ వ్యాధి నిర్మూలన

**దినోత్సవ ర్యాలీ...**




ఖమ్మం/తల్లాడ మే 16 (అక్షరంన్యూస్)

గురువారం ప్రపంచ డెంగ్యూ వ్యాధి నిర్మూలన దినోత్సవ సందర్భంగా తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ రత్న మనోహర్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి అనేది మన ఇంటి పరిసరాలలో ఉన్న ప్లాస్టిక్ సీసాలు, టైర్లు ,గాబులు ,జాడీలు మరియు తాగి పడేసిన కొబ్బరి నీటి బోండాలలో నీరు చేరటం వల్ల దానిలో డెంగ్యూ లార్వాలు పెరిగే దోమల వృద్ధి చెందుతాయి. ఈ విధమైన దోమలు కుట్టడం వల్ల డెంగ్యూ వ్యాధి వస్తుంది. అదేవిధంగా మన ఇంటి పరిసరాలలో మరియు మురికి కాలువలలో నీరు నిల్వ ఉండటం వల్ల కూడా దోమల వృద్ధి చెంది జ్వరాలు వ్యాప్తి

చెందే అవకాశం ఉంది. కాబట్టి ప్రజలకు ఈ విషయంపై అవగాహన కల్పిస్తూ డెంగ్యూ వ్యాధి నివారణలో తప్పకుండా పాల్గొంటామని ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ చందర్ సూపర్వైజర్స్ పెద్ద పుల్లయ్య, మేరమ్మ, భద్రమ్మ, కళావతి అమృతరాజు, నిర్మల, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు రాష్ట్ర యూత్ కార్యదర్శిగా మాటేటి రవి..





ఖమ్మం/ తల్లాడ మే16 (అక్షరంన్యూస్)

తెలంగాణ మున్నూరుకాపు సంఘం రాష్ట్ర యూత్ కార్యదర్శిగా ఖమ్మం పట్టణానికి చెందిన మాటేటి రవిని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య నియమించారు.ఖమ్మం పట్టణంలోని మున్నూరుకాపు ముఖ్య కార్యకర్తల సమావేశం దేవయ్య పాల్గొని మాట్లాడారు. ఈసందర్బంగా మాటేటి రవికి రాష్ట్ర యూత్ కార్యదర్శి నియామక పత్రాన్ని అందించారు.ఖమ్మం పట్టణం బొక్కలగడ్డ ప్రాంతానికి చెందిన మాటేటి రవి మున్నూరుకాపు సంఘం అభ్యున్నతికి ఎంతోగానో కృషిచేశాడని రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య కొనియాడారు.మున్నూరుకాపు కులంలో యూత్ అందరిని ఒక తాటిపైకి తీసుకొచ్చి సంఘం బలోపేతానికి కృషి చేయాలని కొండా దేవయ్య సూచించారు.మాటేటి రవిని రాష్ట్ర యూత్ కార్యదర్శిగా నియమితులైన సందర్బంగా ఆయన్ని రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య,వలసాల వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, రాష్ట్ర కార్యదర్శి శెట్టి రంగారావు , జిల్లా నాయకులు కనిశెట్టి నరసయ్య, డిస్పి నరసయ్య, శెట్టి బాస్కర్,యూత్ నాయకులు అనిరుద్, రమణ, ఉప్పలయ్య ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో హమాలి కూలీ మృతి



వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:- మండలం లోని ముత్తునూర్ గ్రామానికి చెందిన సంకెనపల్లి రాజయ్య 54 అనే హమాలి కూలీ గుండెపోటుతో మృతి చెందాడు.గురువారం ఉదయం గ్రామంలోని ఐకెపి సెంటర్లో హమాలి పని చేస్తున్న క్రమంలో ఒక్కసారిగా గుండె పోటు రావడంతో కుప్పకూలి పడిపోయాడు.పక్కనే ఉన్న వారు గమనించి హాస్పి టల్ కు తీసుకువెళ్లే లోపే మృతి చెందా డు.కళ్ళ ముందు ఒక్కసారిగా గుండె పోటు వచ్చి రాజయ్య ను చూసి గ్రామస్తులుకన్నీటి పర్యంతమయ్యారు.

## స్నేహితునికి ఆర్థిక సహాయం అందజేత....



మహబూబాబాద్/కేసముద్రం/మే16/అక్షరం న్యూస్:-

చిన్ననాటి స్నేహితుడు కాదునూరి సతీష్ అనారోగ్యంతో బాధపడుతుండగా పూర్వ విద్యార్థులు గురువారం ఆర్థిక సహాయం అందించారు.కేసముద్రం మండల కేంద్రంలోని గీతాంజలి హైస్కూల్లో 1999-2000 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన ఇనుగుర్తి గ్రామానికి చెందిన కాదునూరి సతీష్ ఇటీవల అనారోగ్యానికి గురయ్యాడు.దింతో విషయం తెలుసుకున్న ఆయన స్నేహితులు ఇనుగుర్తి కి వెళ్లి బాధితుడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.బాధితుడి తల్లిదండ్రులకు స్నేహితుల సహకారంతో రూ.పదివేలు అందించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి,కొండ్రెడ్డి యాకూబ్ రెడ్డి,తాటికొండ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు....

## విశ్వవిద్యాలయాల్లో వీసీల నియామకంలో ముస్లింలకు అవకాశం కల్పించాలి

**గత ప్రభుత్వం వైస్ ఛాన్స్ లర్ల నియామకాల్లో ముస్లిం తీవ్ర అన్యాయం చేసింది జిల్లా మైనార్టీ సంఘం అధ్యక్షుడు : యాకూబ్ పాషా**




భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మే.16/ అక్షరం న్యూస్‌బీ తెలంగాణ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో చేపట్టనున్న వైస్ ఛాన్స్ లర్ల నియామకాల్లో ముస్లింలకు తగిన ప్రాధాన్యత కల్పించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ముస్లిం మైనార్టీ, సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎండీ. యాకూబ్ పాషా గురువారం నాడు ఒక ప్రకటనలో ప్రభూత్వాన్ని కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో జరిగిన వైస్ ఛాన్స్ లర్ల నియామకాల్లో ముస్లిం అభ్యర్థులకు అవకాశం కల్పించకుండా తీవ్ర అన్యాయం చేసిందని, ముస్లిం సమాజంలో అర్హత కలిగిన వారు ఎంతోమంది ఉన్నారని, అయినా ఆనాటి ప్రభుత్వం వైవిధ్యమైన, సుసంపన్నమైన విద్యా వాతావరణాన్ని పెంపొందించడానికి, విద్యా వ్యవస్థలో అందరినీ కలుపుకొని పోయి ప్రాతినిధ్యం వహించడానికి ముస్లింలకు అవకాశం కల్పించలేదని గుర్తుచేసారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకొని ముస్లిం సమాజం ప్రభుత్వంతో పెట్టుకున్న నమ్మకం, మద్దతును నిరూపించుకునేలా ముస్లిం అభ్యర్థులకు అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టి అందరికీ సమన్యాయం చేస్తూ విశ్వవిద్యాలయాల ఎదుగుదలకు విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పునాదులు వేయాలని కోరారు. అంతేకాకుండా పై విషయాన్ని తెలియజేస్తూ ప్రభుత్వానికి లేఖ రాసినట్లు పేర్కొన్నారు.

## డెంగ్యూ నివారణలో ప్రజలు వైద్య,ఆరోగ్య సిబ్బందికి సహకరించాలి

**ప్రతి మంగళవారం ,శుక్రవారం డ్రై డే ను పాటించాలి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.జేవీఎల్ : శిరీష**




భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మే.16 /అక్షరం న్యూస్‌బీ డెంగ్యూ నివారణలో ప్రజలు భాగస్వామ్యం వహించి, వైద్య,ఆరోగ్య సిబ్బందికి సహకరించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.జేవీఎల్ శిరీష పిలుపునిచ్చారు. జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా స్థానిక పాల్వంచ పట్టణంలోని శేఖరం బంజర పట్టణ ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ .జే. వి. ఎల్. శిరీష డెంగ్యూ నివారణ మరియు అవగాహన కార్యక్రమ ప్రచార ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు .ర్యాలీ అనంతరం సిబ్బందిని మరియు ప్రజలను ఉద్దేశించి డాక్టర్ జే.వి.ఎల్ .శిరీష మాట్లాడుతూ ప్రజలు భాగస్వామ్యులై డెంగ్యూని నివారించాలని, అందరూ వైద్య ఆరోగ్య సిబ్బందితో సహకరించాలని కోరారు. ప్రతి మంగళవారం మరియు శుక్రవారం డ్రై డే పాటించాలని, ఇండ్లలోని అన్ని పాత్రలను శుభ్రపరిచి ఆరబెట్టిన తర్వాత నీళ్లు నింపుకోవాలి, దోమల పుట్టకుండా, కుట్టకుండా జాగ్రత్తలు పాటించాలని, నిండుగా ఉండే దుస్తులు ధరించాలని,పడుకునే సమయంలో దోమతెరలు వాడాలని, చీకటి పడక ముందే అన్ని ద్వారాలు మూసివేస్తే దోమలు లోనికి రాకుండా నివారించ వచ్చు అని వివరించారు. ముఖ్యంగా పగటి పూట లేడీస్ ఈజిప్టై అనే దోమ కుట్టడం వలన డెంగు వస్తుందని , డెంగ్యూ సోకిన వారికి తీవ్రమైన తలనొప్పి, జ్వరం, శరీరంపై దద్దుర్లు చర్మం ద్వారా రక్తస్రావం, కండరాలు మరియు కీళ్ల నొప్పులు ఆకలి మందగించడం వాటి లక్షణాలు ఉంటాయని వివరించారు. ఈ వ్యాధిని ఎలిసా పరీక్ష ద్వారా నిర్ధారణ చేయవచ్చు అని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని నీరు నిలవ ఉండకుండా చూడాలని ,కొబ్బరి చిప్పలు, కూలర్లు ,పాత టైర్లు, డబ్బాలు తదితర వస్తువులలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మలేరియా ప్రోగ్రాం అధికారి డాక్టర్ స్పందన, ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ బాలాజీ నాయక్, పిఓసిహెచ్ఐ ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్సిడి మధువరం ,డిపిఓ దుర్గా ,శేఖరం బంజర వైద్యాధికారిణి డాక్టర్ వహీద్ ఉన్నిసా, గుడిపాడు వైద్యాధికారి డాక్టర్ ప్రతాప్, డిఎంఅండ్ హెచ్.ఓ ఆఫీస్ సిబ్బంది ఏ కుమారస్వామి, సబ్ యూనిట్ ఆఫీసర్ హరికృష్ణ, సభ్యులు డెమో సెక్షన్ హెల్త్ ఎడ్యుకేషన్ టి విజయ్ కుమార్, పి .బేబీ, సి.ఓ నాగవాణి ,రోజా, సుజాత, లలిత ఆరోగ్య కార్యకర్తలు ,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో ఓ రైతు పాడెద్దు మృతి....



**మహబూబాబాద్/కేసముద్రం/మే16/అక్షరం న్యూస్:-**

కేసముద్రం మండలం రంగాపురం గ్రామానికి చెందిన అంకుస్ అలీ అనే రైతు కు సంబంధించిన పాడెద్దు ట్రాన్స్ఫార్మర్స్ కు వేలాడుతున్న విద్యుత్ తీగలు తగిలి గురువారం మృతి చెందినట్లు బాధిత రైతు తెలిపారు.బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం...తన పంట పొలాల్లో దుక్కి దున్ని చదును చేసిన అనంతరం ఇంటికి తిరిగి వస్తుండగా,ప్రమాదవశాత్తు ట్రాన్స్ఫార్మర్ కు వేలాడుతున్న విద్యుత్ తీగ తగిలి మృతి చెందినట్లు తెలిపారు.సుమారు 70 వేలు నష్టం జరిగిందని, ప్రభుత్వం ఆదుకోవాలని ఈ సందర్భంగా బాధిత రైతు కోరారు...

## జక్కంపూడిని పరామర్శించిన డిసిసిబి డైరెక్టర్ ఐలూరి వెంకటేశ్వరరెడ్డి..



ఖమ్మం/తల్లాడ మే 16 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలంలోని బిల్లుపాడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తిని డిసిసిబి డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఐలూరి వెంకటేశ్వర రెడ్డి పరామర్శించారు. గురువారం ఆయన స్వగ్రామంలో పరామర్శించి ఆరోగ్య యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఇరువురు కొద్దిసేపు తాజా రాజకీయాలపై చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మాజీ వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ దీవెల కృష్ణయ్య, సీనియర్ నాయకులు దుండేటి వీరారెడ్డి, ఐలూరి కోటారెడ్డి(బాబురెడ్డి), తదితరులు ఉన్నారు.

## 1969 తొలిదశ ఉద్యమ నాయకుడు రాందాస్ కు ఘన నివాళి



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /మే.16 /అక్షరం న్యూస్‌బీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర తొలిదశ ఉద్యమకారుడు కొలిశెట్టి రామదాస్ మృతి తెలంగాణ సమాజానికి తీరని లోటని 1969 ఉద్యమకారుల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేజీఎస్ మాథ్యూస్ అన్నారు. గురువారం స్థానిక కొత్తగూడెం బస్టాండ్ సెంటర్లో రాందాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాథ్యూస్ మాట్లాడుతూ 1969 కంటే ముందు నుంచే రామదాస్ ఉద్యమాన్ని నడిపారని, పెద్ద మనుషుల ఒప్పందానికి తూట్లు పొడుస్తున్న తరుణంలో 'తెలంగాణ ప్రాంతీయ రక్షణ సమితి' పేరిట ఇల్లందులో ఓ కార్యాలయాన్ని తెరిచారని గుర్తు చేశారు. అలాంటి ఉద్యమ నేత గురించి తెలంగాణ సమాజం తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమసమితి నాయకులు తాంద్ర కృష్ణార్జున, కూచన కృష్ణరావు, టీ రామచందర్, కందుకూరి బ్రహ్మయ్య, నాగేశ్వర్ రావు, లక్ష్మి నారాయణ, షేక్ జానిపాష, కందుకూరి మదనయ్య, దేవసాని నాగయ్య, అబ్బా రాజయ్య, గౌస్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ దర్గయ్యకు ఘన నివాళి అర్పించిన సిపిఎం పార్టీ మండల నాయకులు



ఖమ్మం/ తల్లాడ మే 16 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామం నివాసి ప్రముఖ జర్నలిస్టు తాళ్లూరి దర్గయ్య మృతి తీరని లోటని సిపిఎం పార్టీ తల్లాడ మండల కమిటీ పేర్కొన్నారు. దర్గయ్య ప్రజాశక్తి నవతెలంగాణ మనం తదితర దినపత్రికల్లో పనిచేసి ప్రజలకు సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లే దిశగా నిరంతరం పనిచేసే సమస్యలను పరిష్కరించేందుకు

కృషి చేశారు దర్గాయ మృతి పత్రిక రంగానికి తీరని లోటని సిపిఎం జిల్లా నాయకుల తాతా భాస్కర్ రావు అన్నారు. కుటుంబ సభ్యులను ఓదార్చి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు, నల్లమోతు మోహన్ రావు, సేలం సత్యనారాయణ రెడ్డి, పులి వెంకట నరసయ్య, ముచ్చంతల చెన్నయ్య, తాళ్లూరి రాములు, తదితరులు పాల్గొన్నారు.

## శేషగిరిరావు అంత్య క్రియల్లో పాడె మోసిన నామ నాగేశ్వరరావు

**శేషగిరిరావు కు కడసారి వీడ్కోలు పలికిన నామ**





ఖమ్మం/తల్లాడ మే 16 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలం మిట్టపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు , డీసీఎంఎస్ జిల్లా మాజీ చైర్మన్ రాయల శేషగిరి రావు అంత్యక్రియలు గురు వారం ఆయన స్వగ్రామం మిట్టపల్లి లో జరగగా పార్టీ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఆయన భౌతిక దేహానికి పూల దండ వేసి, శ్రద్ధాంజలి ఘటించి, సంతాపం తెలిపి, ఘనంగా నివాలర్పించా రు. కుటుంబ సభ్యులను పలకరించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా అంతిమ యాత్ర లో కడ వరకు శేషగిరిరావు పాడె మోసి, తుది వీడ్కోలు పలికి, సానుభూతి తెలిపారు. దాదాపు రెండు కిలో మీటర్ల మేరకు పాడె మోసి, రాజకీయ మిత్రునికి కడసారి వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ టీడీపీ నుంచి కూడా శేషగిరిరావు తో తనకు ఎంతో అనుబంధం ఉందని చెప్పి, గత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తుది వరకు ఆయన పార్టీకి ఎంతో సేవ చేశారని అన్నారు. రైతాంగ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి పని చేసిన నాయకుడని కొనియాడారు. మంచి నాయకుడిని కోల్పోయామని పేర్కొన్నారు.జిల్లా రాజకీయా ల్లో ఆయనది ప్రత్యేకమైన ఒరవడి అని , ఆయన మృతి పార్టీకి తీరని లోటని పేర్కొ న్నారు. వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని నామ స్పష్టం చేశారు.వారి ఆత్మకు శాంతి కలగాలని నామ దైవాన్ని కోరుకున్నారు.

## నేడు ఖమ్మం రూరల్‌లో మంత్రి పొంగులేటి పర్యటన వాయిదా...

ఖమ్మం/తల్లాడ మే 16 (అక్షరంన్యూస్)

ఖమ్మం : ఖమ్మం రూరల్ మండలంలో ఈనెల 17న జరగాల్సిన తెలంగాణ రెవన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి పర్యటన వాయిదా పడింది. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ సంబంధిత కార్యాకలాపాల్లో బిజీబిజీగా ఉన్నందువల్ల పర్యటనను వాయిదా వేసినట్లు తెలిపారు. త్వరలోనే తదుపరి పర్యటన వివరాలు వెల్లడిస్తామని దయాకర్ రెడ్డి పేర్కొన్నారు.

## జర్నలిస్ట్ దర్గయ్యకు నివాళులు అర్పించిన ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు....



ఖమ్మం / తల్లాడ మే 16 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి చెందిన తాళ్లూరి దర్గయ్య 45 ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం ఆయన దశదిన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తల్లాడ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు హాజరై దర్గయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాప సానుభూతి తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు దొడ్డ చిన్న శ్రీనివాసరావు,మండల నాయకులు మారెళ్ళ దేవేందర్, అన్నారుగూడెం మాజీ రైతు సమన్వయ సమితి చైర్మన్ దుగ్గినేని సత్యనారాయణ, దర్గయ్య సోదరుడు,ప్రభుత్వ ఉపాధ్యాయులు తాళ్లూరి శ్రీనివాసరావు,దర్గయ్య కుమారులు తదితరులు దర్గయ్యకు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## చుంచుపల్లి హై స్కూల్ లో కిక్ బాక్సింగ్ సమ్మర్ కోచింగ్



భద్రాద్రి జిల్లా/ చుంచుపల్లి /మే.16/అక్షరం న్యూస్‌బీ చుంచుపల్లి హై స్కూల్ లో మే.01 నుండి జూన్ 01వరకు బాక్సింగ్ సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నట్టు భద్రాద్రి కొత్తగూడెం డిస్ట్రిక్ట్ బాక్సింగ్ సెక్రటరీ మట్టపర్తి రమేష్ తెలియజేశారు. గురువారం నాడు డివైఏస్ఓ పరంధామ రెడ్డి కోచింగ్ క్యాంపుకు వచ్చి పిల్లలకు మెటీరియల్ అందజేయడం జరిగింది. భద్రాద్రి కొత్తగూడెం డిస్ట్రిక్ట్ బాక్సింగ్ సెక్రటరీ మట్టపర్తి రమేష్ క్రీడాకారులని అభినందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కోచ్ మట్టపర్తి మానస, శ్రీను, సత్యబాబు పాల్గొనడం జరిగినది .

## కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం ఆగమాగం...

- ఇచ్చిన హామీలలో ఒకదానికి పంగనామం...
- సన్న వడ్లకే బోనస్ అనడం సిగ్గుచేటు...
- మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్...




మహబూబాబాద్/కేసముద్రం/మే16/అక్షరం న్యూస్:-

కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం ఆగమాగం అవుతుందని,సన్న వడ్లకే బోనస్ ఇస్తామనడం అసమర్ధ పాలనకు నిలువెత్తు నిదర్శనమని,కాంగ్రెస్ వచ్చింది కష్టాలను తెచ్చిందని మహబూబాబాద్ మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ అన్నారు.గురువారం నాడు కేసముద్రం మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక చర్యలకు గాను బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుగులోత్ వీరు నాయక్ ఆధ్వర్యంలో భారీ నిరసనకు దిగారు.ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ... ధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇస్తామని చెప్పిన ప్రభుత్వం నేడు సన్న వడ్లకే ఇస్తామనడం హాస్యాస్పదంగా ఉందన్నారు.ఎన్నికల ముందు ఒకలాగా ఎన్నికలు ముగిసాక మరొక లాగా మాట్లాడడం కాంగ్రెస్ కే చెల్లుతుందన్నారు.రైతులకు ఇవ్వవలసిన బోనస్ ఇవ్వకుండా కొత్త నాటకానికి తెరలేపారని మండిపడ్డారు.నాడు కెసిఆర్ ప్రభుత్వ పాలనలో రైతులకు రైతుబంధు రైతు బీమా వంటి గొప్ప సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రైతులను రాజు చేస్తే,నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో రైతుల నడ్డి విరచడానికి చూస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన ప్రతి హామీని అమలుపరచకపోతే ప్రభుత్వాన్ని కూకటి వేళ్లతో కూల్చివేస్తామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎంపిటీసి సట్ల వెంకన్న,బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్,మాజీ మార్కెట్ చైర్మన్ నీలం సువాసిని దుర్గేష్,మాజీ మండల అధ్యక్షులు మోడం రవీంద్ర గౌడ్,ఉద్యమకారులు ఊకంటి యాకూబ్ రెడ్డి,భద్రయ్య,చిర్ర ఏకాంతం గౌడ్,కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి,భానోత్ వెంకన్న,మిట్టగడుపుల మహేందర్,చంద గోపి,వీరబోయిన సుమన్,బుర్ర కుమార స్వామి,రాము,ఆంగోత్ మంగీలాల్,రమేష్,వంగాల అశోక్,తేజావత్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు...

## 30 వేలు లంచం తీసుకుంటూ... ఏసిబీ కి పట్టు బడ్డ అగ్రికల్చర్ ఆఫీసర్



మెదక్ బ్యూరో, నర్సాపూర్, మే 16(అక్షరం న్యూస్ ):

మెదక్ జిల్లా నర్సాపూర్ లోని ఫర్టిలైజర్ మరియు ట్రేడ్ లైసెన్స్ నిమిత్తం వంగ నరేన్ అనే బోధన్ మండలం సాలూరు గ్రామం, నిజాంబాద్ జిల్లాకు చెందిన వ్యక్తి నర్సాపూర్ లో శివశక్తి ఫర్టిలైజర్స్ లైసెన్స్ నిమిత్తం, మండల్ అగ్రికల్చర్ ఆఫీసర్‌లి లిఅనిల్ కుమార్ ను సంప్రదించగా మండల అగ్రికల్చర్ ఆఫీసర్30 వేలలి లిరూపాయలు లంచం అడుగగా దానికి వారు నిరాశతో ఎ. సి. బి .ని ఆశ్రయించినారు. పథకం ప్రకారం లంచంతీసుకుంటూ...ఎ.సీ.బి. కి మండల్ అగ్రికల్చర్ ఆఫీసర్ అనిల్ కుమార్ పట్టుబడడం జరిగింది. ఈ దాడులలో ఏసీబీ అధికారులు ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ గారు ఇన్స్పెక్టర్ రమేష్ గారు ఇన్స్పెక్టర్ వెంకట రాజా గౌడ్ గారు పాల్గొన్నారు.

## కేసీఆర్ అభివృద్ధిని ప్రజల్లోకి తీసికెళ్లాలి

- రాకేష్ రెడ్డిని ఆదరించండి..
- పేదింటి కష్టాలు ఆయనకు తెలుసు..
- ఎంపీ క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి సోషల్ మీడియా వారియర్స్‌టతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీ నామ నాగేశ్వరరావు





ఖమ్మం/ తల్లాడ మే 16 (అక్షరంన్యూస్)

కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకుపోవడమే లక్ష్యం గా సోషల్ మీడియా వారియర్స్ పని చేయాలని ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు .వరంగల్ - నల్గొండ -, ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలను పురస్కరించుకుని గురువారం ఖమ్మంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో బీఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా వారియర్స్ తో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నామ నాగేశ్వరరావు మాట్లాడారు. ఈ సందర్భంగా నామ మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీన జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న ఏనుగుల రాకేష్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించడంలో కాల్ సెంటర్ గురుతరమైన బాధ్యతను నిర్వర్తి%శీ%చాలని పేర్కొన్నారు. బ్యాలెట్ పేపర్ లోని మూడో నెంబర్ క్రమ సంఖ్య లో రాకేష్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఇచ్చి గెలిపించాలని నామ గ్రాడ్యుయేట్ ఓటర్లను కోరారు. సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన ఉన్నత విద్యా వంతుడు రాకేష్ రెడ్డి అన్నారు. సేవ చేయాలనే ఉన్నత ఆశయంతో రాజకీయాల్లో కి వచ్చిన రాకేష్ రెడ్డిని ఆదరించి, ఆశీర్వదించాలని కోరారు. యువతలో, విద్యావంతుల్లో మంచి పట్టు ఉండడంతో కేసీఆర్ రాకేష్ రెడ్డిని ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించారని చెప్పారు. ప్రజా సేవ కోసం ఎంతో ఉన్నత లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చిన ఆయన్ని గెలిపించి, చట్ట సభల్లో కొట్లాడే అవకాశం కల్పించాలని కోరారు. ఎంతో కష్ట పడి చదువుకుని పైకి వచ్చిన ఆయనకి పేదింటి కష్టాలు తెలుసన్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగస్తులు, అన్ని రంగాల్లో ని పట్టభద్రుల సమస్యలు తెలుసని నామ పేర్కొన్నారు. రాకేష్ రెడ్డి ని గెలిపిస్తే చట్ట సభల్లో పట్ట భద్రుల గౌరవాన్ని మరింతగా పెంచడానికి కృషి చేస్తారని , ఒక్క అవకాశం ఇచ్చి చూడాలని నామ పట్టభద్రుల ను కోరారు.

## పార్థివ దేహానికి నివాళ్లు అర్పించి ఎమ్మెల్యే విజ్జన్న



ఓదెల/పెద్దపల్లి మే 16(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని జిలకుంట గ్రామానికి చెందిన ఇంటర్ విద్యార్థి బుధవారం ఈతకు వెళ్లి మృత్యువాత పడ్డ విషయాన్ని తెలుసుకొని జిలకుంట గ్రామానికి వచ్చి పార్థివదేహానికి ఘనంగా నివాళులర్పించింది వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి ప్రమాదానికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు ఉన్నారు

## బేరువాడ గ్రామంలో ఘనంగా హనుమాన్ శోభాయాత్ర....



మహబూబాబాద్/కేసముద్రం/మే16/అక్షరం న్యూస్:-

గురువారం నాడు మండలంలోని బేరువాడ గ్రామంలో హనుమాన్ మాలధారులు ఘనంగా శోభాయాత్రను నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీ భక్త అభయ ఆంజనేయ దేవాలయ అర్చకులు శ్రావణ్ శర్మ, గురుస్వాములు సంతోష్, సుధాకర్,ధరావత్ భీమా నాయక్,గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించిన శోభాయాత్రలో మండలంలోని అన్ని గ్రామాల హనుమాన్ మాల ధరించిన స్వాములు పాల్గొన్నారు. గ్రామంలో మంచి జరగి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో శోభాయాత్రను నిర్వహించినట్లు స్వాములు తెలిపారు. ఈనెల 18న సాయంత్రం 3 గంటల నుండి కోమటిపల్లి గ్రామంలో శోభాయాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ శోభాయాత్రలో గ్రామ ప్రజలు,నాయకులు పాల్గొనాలని కోరారు. ఈ శోభాయాత్రలో స్వాములు భజనలు,కీర్తనలు చేస్తూ నృత్యాలతో సంతోషంగా శోభాయాత్రలో పాల్గొన్నారు. ఈ శోభాయాత్రలో హనుమాన్ మాలధారులు అల్లం సురేష్,ఈసం విజయ్, చిట్టిమల్ల యాకయ్య,రాయబారపు శ్రీను,గుగులోత్ లింగన్న,బండి అనిల్, మామిడాల కృష్ణ,దరావత్ సందీప్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు...

## సోషల్ మీడియా కన్వీనర్లతో సీఎం సమావేశం....!

**రాజన్న సిరిసిల్ల జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ కనికరపు రాకేష్.**



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, మే - 16 (అక్షరం న్యూస్):

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీలో ఉన్న సోషల్ మీడియా కన్వీనర్లతో గురువారము హైదరాబాదులో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ సోషల్ మీడియా కన్వీనర్లు ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో సోషల్ మీడియాను ప్రజల్లోకి తీసుకెళ్లారని వారిని అభినందించారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించేందుకు సోషల్ మీడియా వేదికగా సిద్ధంగా ఉండాలన్నారు.రాష్ట్రంలో ప్రతిపక్ష నాయకులకు సోషల్ మీడియా ద్వారా వారికి దీటైన సమాధానం చెప్పాలని ఆయన సూచించినట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ కనికరపు రాకేష్ తెలిపారు.

## కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సమక్షంలో సిపిఐ లో భారీ చేరికలు



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మే.16/ అక్షరం న్యూస్‌బీ కొత్తగూడెం నియోజకవర్గంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు సిపిఐ లో చేరారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సమక్షంలో గురువారం సీపీఐ జిల్లా కార్యాలయంలో రామాంజనేయ కాలనీ కు చెందిన భాషీర్, యాకూబ్, జహేద్, యాకూబ్ కాన్, మాగ్బుల్, షరీఫ్ వారితో పాటు 20 కుటుంబాలు సీపీఐ లో చేరారు. కొత్తగూడెం నియోజవర్గ అభివృద్ధి కోసం శాసన సభ్యులు చేస్తున్న కృషికి ఆయనకు తోడుగా నిలవలనే ఉద్దేశ్యంతో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా సారధ్యంలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించానారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వాసిరెడ్డి మురళి, భూక్యా ధస్రు, సిపిఐ వార్డు కౌన్సిలర్ యూసుఫ్, లింగేశ్ తదితరులు ఉన్నారు.

# రైతులు అధైర్య పడొద్దు...!









- **జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు**
- **ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం**
- **ఈ నెలాఖరి వరకు ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేస్తాం**
- **రవాణా కోసం అదన వాహనాల ఏర్పాటు**
- **రైతుల అధైర్య పడొద్దు అండగా ఉంటం**

మెదక్ బ్యూరో/ కౌడిపల్లి/చిలిపి చేడ్ /నర్సాపూర్/ మే 16 (అక్షరం న్యూస్):

స్థానిక చిలిపిచెడ్ మండలంలోని చిట్కుల్ ,చండూర్ ,కొల్చారం మండలంలోని చిన్న ఘనపూర్ గ్రామాల్లో దాన్యం కొనుగోలు సెంటర్ ను గురువారం జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధాన్యం కొలుగోలులో రైతుల అధైర్య పడద్దని రైతులకు అండగా ఉంటామని, ధాన్యం చివరి గింజ వరకు కొంటామని, జిల్లాలో ధాన్యం సేకరణ కోసం అదనపు వాహనాలు సమకూర్చామన్నారు. జిల్లాలో ధాన్యం సేకరణ ఈనెల ఆఖరి వరకు పూర్తి చేస్తామన్నారు. ధాన్యం కొనుగోలులో రవాణా కోసం ఇతర జిల్లాల నుంచి అదనపు వాహనాలు తెప్పించామని, అదనపు వాహనాలలో లోడింగ్ నడుస్తుందన్నారు. దళారులను నమ్మొద్దని, కొనుగోలు కేంద్రంలో అన్ని సౌకర్యం కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారి హరికృష్ణ ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**రైతులకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తాం : వనమా రాఘవ**

**కేసీఆర్ పిలుపు మేరకు కొత్తగూడెం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన**




భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ మే.16 /అక్షరం న్యూస్‌బీ ఎన్నికల హామీలు అమలు చేయకుండా రాష్ట్రంలోని రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసగిస్తోందని, సర్కారు చర్యలను నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరాటం చేయనున్నట్లు ఆ పార్టీ అధినేత కేసీఆర్ గురువారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలనే పిలుపు మేరకు కొత్తగూడెం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు వనమా రాఘవ ఆధ్వర్యంలో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా వనమా రాఘవ మాట్లాడుతూ రైతులను మరో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని, పార్లమెంట్ ఎన్నికల అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు 500 రూపాయలు బోనస్ ఇస్తానని ఇప్పుడు వంకలు పెడుతోందని , రైతులకు 500 రూపాయల బోనస్ ఎటువంటి వంకలు పెట్టకుండా వెంటనే చెల్లించాలి వనమా రాఘవ డిమాండ్ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, ఎంపీపీలు బాదావత్ శాంతి, బుఖ్య సోనా, మండల పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, ఉర్దూగర్ కమిటీ మాజీ చైర్మన్ అన్వర్ పాషా, ప్రధాన కార్యదర్శి బొమ్మిడి శ్రీకాంత్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ ఉపసర్పంచ్ లు, పట్టణ, మండల కమిటీ సభ్యులు, అనుబంధ సంఘాల సభ్యులు, మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యునెస్కో వ్యవస్థాపకత విద్య సమావేశానికి కొమిర వాసికి ఆహ్వానం

**ఓదెల/ పెద్దపల్లి మే 16(అక్షరం న్యూస్)**



యునెస్కో ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఎడ్యుకేషన్ నెట్‌వర్క్ ఇఇ-నెట్ లో సహకారాన్ని పెంపొందించడం ద్వారా యువత కోసం సమర్థవంతమైన వ్యవస్థాపకతవిద్య వ్యూహాల రూపకల్పన గురించి ఉజ్బేకిస్తాన్‌లోని తాష్కెంట్‌లో 10-11 అక్టోబర్ 2024న విద్యా . సమావేశానికి ఎంపిక చేస్తూ తనకు యునెస్కో ఆహ్వానం పంపినట్లు ఎస్. ఆర్. ఆర్. ప్రభుత్వ ఆర్ట్స్ %డ% సైన్స్ కళాశాల అసోసియెట్ ప్రొఫెసర్, ఎగ్జామినేషన్స్ కంట్రోలర్ డా.కొత్తిరెడ్డి మల్లారెడ్డి తెలియజేసారు. ఈ ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ సమావేశంలో వ్యవస్థాపకత విద్య 21వ శతాబ్దపు అనిశ్చితులను నావిగేట్ చేయడానికి మరియు యువతకు ఎదురయ్యే సమస్యల నుండి తిరిగి పుంజుకోవడానికి అవసరమైన వినూత్న ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఎడ్యుకేషన్ నెట్‌వర్క్ (ఇఇ-నెట్) ప్రోగ్రామ్‌లను ప్రదర్శించడంతోపాటు, అనుకూలత, స్థితిస్థాపకతలు మరియు భవిష్యత్తు కార్యకలాపాల గురించి చర్చించనున్నట్లు పేర్కొన్నారు. యునెస్కో ఆసియా పసిఫిక్ ప్రోగ్రాం ఆఫ్ ఎడ్యుకేషన్ %డ% ఇన్నోవేషన్ ఫర్ డెవలప్ మెంట్ (ఎ.పి.ఇ.ఐ.డి.) పేరుతో జరిగే ఈ సమావేశంలో వ్యవస్థాపక కార్యకలాపాలలో సాంకేతికత మరియు ఆవిష్కరణలను పెంపొందించడం, యువత ఎంట్రప్రెన్యూర్‌షిప్ కోసం సహాయక పర్యావరణ వ్యవస్థలను నిర్మించడం, ఇంక్యుబేటర్‌లు, యాక్సిలరేటర్‌లు, కో-వర్కింగ్ స్పేస్‌లు మరియు ఇతర యువత-ఆధారిత ప్రభుత్వ కార్యక్రమాలతో సహా యువత వ్యవస్థాపకత కోసం సహాయక, పర్యావరణ వ్యవస్థల నిర్మాణ మార్గదర్శకాలు చర్చించి కార్యాచరణ రూపొందించనున్నారు. వేగంగా మార్పుచెందుతున్న సామాజిక అవసరాలు, సమస్యల పరిష్కరణకు విద్యార్థుల్లో క్రిటికల్ థింకింగ్, ఇన్నోవేషన్ ద్వారా నాయకత్వ నైపుణ్యాలు పెంపొందించి యువత వ్యవస్థాపకత కు అవసరమైన నైపుణ్యాలు, అవకాశాలు అందించే విధంగా వారు రూపొందించే నూతన స్టార్టప్స్ ద్వారా ఉద్యోగాలు కల్పించడం. యువకుల్లో మానిసిక స్థైర్యం పెంపొందించడం మరియు సామాజిక, పర్యావరణ సమస్యల పరిష్కరణకు నూతన మార్గాలు అన్వేషిస్తూ సుస్థిర అభివృద్ధికి కృషి చేయడం ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యం. యునెస్కో సమావేశానికి డా.కొత్తిరెడ్డి మాల్లారెడ్డి ఎంపిక కావడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ డా.కల్వకుంట రామకృష్ణ, తెలంగా ప్రభుత్వ కళాశాలల గెజిటెడ్ అధ్యాపక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.కె. సురేందర్ రెడ్డి, స్టాఫ్ సెక్రెటరి డా.ఎ. శ్రీనివాస్, జిల్లా బాధ్యులు డా.జి.శ్రీనివాస్ వైస్ ప్రిన్సిపాల్స్ డా.ప్రమోద్ కుమార్, టి.రాజయ్య మరియు అధ్యాపకులు, విద్యార్థులు ఓదెల మండలంలోని పెద్ద కొమిర గ్రామానికి చెందిన పలువురు అభినందనలు తెల్పారు.

# పార్థివ దేహానికి నివాళు లర్పించిన మాజీ ఎమ్మెల్యే దాసరి



ఓదెల/పెద్దపల్లి మే 16(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని మడక గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నోముల ఇంద్రారెడ్డి తండ్రి నోముల గోపాల్ రెడ్డి అనారోగ్య కారణాలతో మృతి చెందగా గురువారం విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మడక గ్రామానికి వచ్చి వారం పార్థివ దేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# నేడే వీర బ్రహ్మేంద్ర స్వాముల వారి గురు పూజ మహోత్సవం



చొప్పదండి /కరీంనగర్, మే 16( అక్షరం న్యూస్ )

శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి 331 ఆరాధన గురు పూజ మహోత్సవము వైశాఖ శుద్ధ దశమి శుక్రవారం రోజున చొప్పదండి లోని వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయం లో వైభవంగా జరుగును. ఉదయం 7:30 గంటలకు పంచ అమృతాలతో అభిషేకము,ఉదయం 8:30 గంటలకు శ్రీ గోవిందమాంబ సమేత మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి పూజా కార్యక్రమం, ఉదయం 9 45 నిమిషాల నుండి హోమములు జరుగును. మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల నుండి అన్న ప్రసాద వితరణ జరుగును.

ఇట్టి కార్యక్రమంలో అందరూ పాల్గొని జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామికి కృపకు పాత్రులు కాగలరని శ్రీ హరి హర క్షేత్రం చొప్పదండి ( బ్రహ్మంగారి గుడి) వారు తెలిపారు.

## మూడు సంవత్సరాల బాలునిపై వీధి కుక్క దాడి

**-వీధి కుక్కల నియంత్రించడంలో అధికారుల విఫలం**

**-సిరిసిల్లలో వరస సంఘటనలపై ప్రజల ఆగ్రహం**



రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ మే 16 (అక్షరం న్యూస్): సిరిసిల్ల పట్టణంలో 34వ వార్డుకు చెందిన మమత వెంకటేశం దంపతులకు నర్సింగోజ్ లిమ్స్ అనే మూడు సంవత్సరాల బాలుడు ఇంటి ముందు ఆడుకుంటూ ఉండగా వీధి కుక్క దాడి చేసింది. ఈ సంఘటనలో బాలుడికి గాయాలు కాగా కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించారు. ఇదే వార్డులో గతంలో అనేక మందిని వీధి కుక్కలు దాడి చేశాయని పేర్కొన్నారు. సిరిసిల్ల పట్టణంలో ప్రతి వార్డులోనూ వీధి కుక్కలు ప్రజలపై, చిన్నారులపై దాడులు చేస్తు కరుస్తున్నాయని ప్రజలు మండిపడ్డారు. గతంలో ఒకటవ వార్డు రగుడు లో ప్రజలపై చిన్నారులపై వీధి కుక్కలు దాడి చేశాయని అన్నారు. చిన్నారులు స్కూల్ కు వెళ్లాలన్న స్కూలు నుండి రావాలన్నా బయట ఆడుకోవాలన్న భయభ్రాంతులకు గురి అవుతున్నారని ఆరోపించారు. సిరిసిల్ల పట్టణం ప్రతి వార్డులో వీది కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతున్నాయని మున్సిపల్ అధికారులకు పాలకవర్గానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వీధి కుక్కలను నియంత్రించాలని లేనియెడల ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

## ఇసుక లారీల పట్టివేత



రాజన్న సిరిసిల్ల/ గంభీరావుపేట/ మే 16(అక్షరం న్యూస్)

గంభీరావుపేట మండలం రాజేశ్వరరావు కాలనీ వద్ద ఏలాంటి అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న రెండు ఇసుక లారీలు పట్టుకొని కేసు నమోదు చేశామని ఎస్సై రామ్మోహన్ తెలిపారు వివరాల్లోకెళ్తే బుధవారం రాత్రి తమ సిబ్బందితో పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో కోదురుపాకకు చెందిన సంపంగి రవి.చీరాల ఐలయ్య, మరియు లారీ ఓనర్ అనుముల శ్రీకాంత్,అనే ముగ్గురు వ్యక్తులు రెండు లారీలు ఎలాంటి అనుమతి లేకుండా ఇష్టానుసారంగా ఇసుకను తరలిస్తూ%శీ%డగా పట్టుబడ్డరు టీఎస్ 23 టీ 9909, టీఎస్ టీ 9090 నెంబర్ గల లారీలను సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు





# బీజేఎంసీలో అక్రమ కట్టడాలను కూల్చివేసిన గండిపేట్ మండల అధికారులు

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 16 / అక్షరం న్యూస్ : గండిపేట్ మండల పరిధిలో అక్రమ కట్టడాలపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ విక్రమ్ అన్నారు. మండల పరిధిలో అక్రమ నిర్మాణాలకు ఎక్కడ తావివ్వకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. గురువారం గండిపేట్ మండల పరిధిలోని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని హిమాయత్సాగర్ అక్రమంగా ఏర్పాటు చేసిన 7 అక్రమ వాటర్ సంపులు, గంధం గూడా లోని సర్వే నెంబర్ 62 లో 3 అక్రమ కట్టడాలను తహశీల్దార్ ఆదేశాల మేరకు కూల్చివేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ కట్టడాలను నిర్మిస్తే ఊరుకునేది లేదన్నారు. నీటి సంపులను ఏర్పాటు చేసి నీటి కొరతకు కారణమైతే చర్యలు తప్పవన్నారు. ఎవరికైనా అక్రమ కట్టడాల గురించి తెలిస్తే తమకు తెలియజేయాలని, వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# కన్నుల పండుగగా శ్రీ జ్ఞాన వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు

ఽరంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 16 / అక్షరం న్యూస్ : గండిపేట మండల పరిధిలోని గంధంగూడ శ్రీ జ్ఞాన వెంకటేశ్వర స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా గురువారం స్వామివారి కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. మధ్యాహ్నం స్వామివారి ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ కమిటీ.సభ్యులు ఏర్పాట్లు చేశారు.

# పాక్‌తో మ్యాచ్‌లో రోహిత్ డౌటే..!?



హైదరాబాద్,మే16(అక్షరం న్యూస్:

ప్రతిష్ఠాత్మక T20 ప్రపంచ కప్ కు కౌంట్ డౌన్ ప్రారంభమైంది. జూన్ 2 నుంచి 20 జట్ల మధ్య పోట్టి ప్రపంచ కప్ యుద్ధం ఆరంభం కానుంది. టోర్నీలో భాగంగా జూన్ 5న ఐర్లాండ్‌తో టీమిండియా తొలి మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్‌కు ముందు టీమిండియా ప్రాక్టీస్ మ్యాచ్ ఆడాల్సి ఉంది. ఆసక్తికరంగా, ఈ వార్మప్ మ్యాచ్‌ని న్యూయార్క్‌లో ఆడాలని టీమ్ ఇండియా భావిస్తోంది. కానీ టీమ్ ఇండియా ఈ అభ్యర్థనను తిరస్కరించిన ఐసీసీ ఫ్లోరిడాలో వార్మప్ మ్యాచ్‌ను నిర్వహిస్తోంది. నిజానికి టీమ్ ఇండియా తన తొలి 4 మ్యాచ్‌ల్లో 3 మ్యాచ్‌లు న్యూయార్క్‌లో ఆడాల్సి ఉంది. అందుకే టీ20 ప్రపంచకప్‌కు ముందు న్యూయార్క్‌లో ప్రాక్టీస్ మ్యాచ్‌లు ఆడాలని టీమిండియా భావిస్తోంది. కానీ నివేదికల ప్రకారం, ఐసిసి, వెస్టిండీస్ క్రికెట్ బోర్డు, బీసీసీఐ అభ్యర్థనకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం లేదని తెలుస్తోంది. ఒకవేళ టీమ్ ఇండియా న్యూయార్క్‌లో వార్మప్ మ్యాచ్ ఆడితే అది కచ్చితంగా జట్టుకు మేలు చేస్తుంది. ఎందుకంటే ఇదే మైదానంలో రోహిత్ జట్టు పాకిస్థాన్‌తో మ్యాచ్ ఆడాల్సి ఉంది. ఈ మైదానంలో వార్మప్ మ్యాచ్ జరిగితే.. పాకిస్థాన్ తో మ్యాచ్ కు ముందు న్యూయార్క్ పరిస్థితులకు తగ్గట్టుగా భారత ఆటగాళ్లు సత్తా చాటుతారు. అయితే ఇందుకు ఐసీసీ అనుమతించడం లేదు.నిజానికి బీసీసీఐ విజ్ఞప్తిని ఐసీసీ తిరస్కరించడానికి బలమైన కారణం ఉంది. కారణం.. ఈ మైదానంలో టీమ్ ఇండియా ప్రాక్టీస్ మ్యాచ్ ఆడేందుకు అనుమతిస్తే అది మన జట్టుకు మేలు చేసే అవకాశం ఉంది. మే 25 లేదా 26న టీమిండియా ప్రాక్టీస్ మ్యాచ్ జరగనుంది. మే 21న జరిగే ప్రపంచకప్‌కు టీమిండియా ఆటగాళ్లు కొందరు బయలుదేరుతారని గతంలో వచ్చాయి. అయితే ఆ తర్వాత ఈ తేదీని వాయిదా వేశారు. ఇప్పుడు ఐపీఎల్ ప్లేఆఫ్ రేసు నుంచి బయటపడ్డ కొందరు ఆటగాళ్లు మే 24న అమెరికా వెళ్లనున్నారు. వీరిలో రోహిత్ శర్మ, హార్దిక్ పాండ్యా, సూర్యకుమార్ యాదవ్, శుభ్‌మన్ గిల్ వంటి ఆటగాళ్లు ఉన్నారు. ఐర్లాండ్‌తో టీమ్ ఇండియా ప్రపంచకప్ ప్రచారాన్ని ప్రారంభించనుంది. టీ20 ప్రపంచకప్‌లో టీమిండియా 4 లీగ్ మ్యాచ్‌లు ఆడనుంది. టీమ్ ఇండియా గ్రూప్‌లో ఐర్లాండ్, పాకిస్థాన్, అమెరికా, కెనడా ఉన్నాయి. ఈ గ్రూప్ తర్వాత మరో సూపర్ 8 రౌండ్ జరుగుతుంది, ఈ గ్రూప్ నుండి టాప్ 4 జట్లు సెమీ-ఫైనల్‌లోకి ప్రవేశిస్తాయి.

టీ20 ప్రపంచకప్ కోసం టీమిండియా:


రోహిత్ శర్మ (కెప్టెన్), హార్దిక్ పాండ్యా, యస్సావి జైస్వాల్, విరాట్ కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్, రిషబ్ పంత్, సంజు శాంసన్, శివమ్ దూబే, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, యుజ్వేంద్ర చాహల్, అర్షదీప్ సింగ్, జస్ప్రీత్‌దీప్ సింగ్, బుమ్రా, మహ్మద్ సిరాజ్.

రిజర్వ్‌లు:

శుభమన్ గిల్, రింకూ సింగ్, ఖలీల్ అహ్మద్, అవేష్ ఖాన్.

# లక్నోతో మ్యాచ్ కు రోహిత్ శర్మ దూరం..

హైదరాబాద్,మే16(అక్షరం న్యూస్:



ఐపీఎల్ 2024 సీజన్‌లో ముంబై ఇండియన్స్ తమ ఆఖరి పోరుకు సిద్ధమైంది. లక్నో సూపర్ జెయింట్స్‌తో శుక్రవారం వాంఖడే వేదికగా జరగనున్న మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ అమీతుమీ తేల్చుకోనుంది. ఇప్పటికే ప్లే ఆఫ్స్ రేసు నుంచి తప్పుకున్న ముంబై ఇండియన్స్.. పరువు కోసం పాకులాడుతోంది. ఈ మ్యాచ్‌లో గెలిచి ఈ సీజన్‌కు ఘనంగా ముగింపు పలకాలనుకుంటోంది. మరోవైపు లక్నో సూపర్ జెయింట్స్ సైతం ప్లే ఆఫ్స్ రేసు నుంచి తప్పుకుంది. గత మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌తో ఓడిపోవడంతో.. ముంబైపై గెలిచినా.. ఆ జట్టు ప్లే ఆఫ్స్ చేరలేదు. దాంతో లక్నో సూపర్ జెయింట్స్ కూడా ముంబై ఇండియన్స్‌ను ఓడించి విజయంతో ఈ సీజన్‌కు ముగింపు పలకాలనుకుంటోంది. ఈ మ్యాచ్‌కు ముంబై ఇండియన్స్ కొన్ని మార్పులతో బరిలోకి దిగే అవకాశం ఉంది. ముంబై ఇండియన్స్ స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ ఈ మ్యాచ్‌కు దూరమయ్యే అవకాశాలు ఉన్నాయి. టీ20 ప్రపంచకప్ సన్నాహకాల్లో నిమగ్నమైన రోహిత్ శర్మకు ఆఖరి ఐపీఎల్ మ్యాచ్ నుంచి ముంబై మేనేజ్‌మెంట్ రెస్ట్ ఇచ్చినట్లు తెలుస్తోంది. గత మ్యాచ్‌లో ఇంపాక్ట్ ప్లేయర్‌గా బరిలోకి దిగిన రోహిత్ శర్మ దారుణంగా విఫలమయ్యాడు. ఒకవేళ అతను లక్నోతో బరిలోకి దిగితే భారీ ఇన్నింగ్స్ ఆడాలని అతని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. ఈ ఒక్కటి మినహా తుది జట్టులో పెద్దగా మార్పులు చేసే అవకాశం లేదు.

రోహిత్ శర్మకు రెస్ట్ ఇస్తే సూర్యకుమార్ యాదవ్ ఓపెనర్‌గా ఆడే ఛాన్స్ ఉంది. అతనికి తోడు ఇషాన్ కిషన్ ఇన్నింగ్స్ ప్రారంభిస్తాడు. కెప్టెన్ హార్దిక్ పాండ్యా, తిలక్ వర్మ, టీమ్ డేవిడ్, నెహాల్ వధేరా, నమన్ ధిర్ మిడిలార్డర్‌లో ఆడనున్నారు. అన్షుల్ కంబోజ్, పియూష్ చావ్లా,నువాన్ తుషారా, జస్ప్రీత్ బుమ్రా పేసర్లుగా బరిలోకి దిగే ఛాన్స్ ఉంది. ఇరు జట్ల మధ్య ఇప్పటి వరకు నాలుగు మ్యాచ్‌లు జరగ్గా.. ముంబై ఇండియన్స్ ఒకే ఒక్క మ్యాచ్ గెలిచింది.

ముంబై ఇండియన్స్ తుది జట్టు(అంచనా)

ఇషాన్ కిషన్, రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా(కెప్టెన్), టీమ్ డేవిడ్, నెహాల్ వధేరా, నమన్ ధిర్, అన్షుల్ కంబోజ్, పియూష్ చావ్లా, జస్ప్రిత్ బుమ్రా

ఇంపాక్ట్ ప్లేయర్: నువాన్ తుషారా

# ప్రభుత్వం మారినా మారని తీరు

- ధాన్యం కొనుగోళ్లలో అదే ఉదాసనీత
- ఓవైపు అకాల వర్షాలు..మరోవైపు కొనుగోళ్లో జాప్యం
- అధికారుల నిర్లక్ష్యంతో అన్నదాతల ఆందోళన

హైదరాబాద్,మే16(అక్షరం న్యూస్:

అన్నదాతలను ఏ ప్రభుత్వం వచ్చినా ఆదుకోవడం లేదన్నది అర్థం అయ్యింది. వర్షాలతో పంటలు నష్టపోయి రైతులు లబోదిబోమంటున్నా అధికారులు మాత్రం రైతుల వద్దకు వెళ్లడం లేదు. మార్కెట్ కమిటీలు ఉన్నా ఉత్తిదే అని తేలింది. వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ప్రకటనలకే పరిమితం అయ్యారు. ఇటీవల ధాన్యం అకాల వర్షాలకు పూర్తిగా తడిసిపోయింది. అలాగే ధాన్యం కొనుగోళ్లు చురుకుగా సాగడం లేదు. గత ప్రభుత్వం ప్రచారార్భాటం చేసిందే తప్ప కొనుగోళ్లపై చిత్తశుద్ధి ప్రకటించలేదు. ఇప్పుడేమో ధర్నాలు, ఆందోళనలకు బిఆర్ఎస్ పిలుపునివ్వబం సిగ్గుచేటు. ఇకపోతే కాంగ్రెస్ కూడా అదే దారిలో నాడుస్తోంది. క్షేత్రస్థాయిలో మార్కెటింగ్ సిబ్బందిని పంపి ధాన్యం మొత్తాన్ని కొనేలా ప్రణాళికలు సిద్దం చేయలేదు. దీంతో ఆరుగాలం కష్టపడి పండించిన రైతులు పంటను అమ్ముకోవడం అన్నదాలకు కష్టంగా మారింది. ఇప్పటికే ధరల హెచ్చు తగ్గులతో తీవ్రంగా నష్టపోతుండగా, పంటను అమ్ముకోలేని పరిస్థితి నెలకొంది. వరి, వేరుశనగ, జొన్న,మక్కజొన్న ఇలా పంట ఏదైనా కొనుగోళ్లు సక్రమంగా లేవు. మిల్లుల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోవడంతో రైతులు ఆందోళనకు దిగుతున్నారు. కొన్నిచోట్ల రైతులు మార్కెట్ కార్యాలయానికి వెళ్లి అధికారులకు ఫిర్యాదు చేయగా వ్యాపారులను అడగాలని సూచించారు. రైతులు మిల్లుల వద్దకు వెళ్లి వేరుశనగను కొనుగోలు చేయాలని కోరగా కొందరు నిరాకరించారు. మరికొందరు క్వింటాల్‌కి రూ.4వేల చొప్పున ఖరీదు చేస్తామని చెప్పారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు చూసి ఎవరూ కొనుగోలు చేయకపోవడంతో చేసేదేమీ లేక వరంగల్ జిల్లాలో వేరుశనగ రైతులు మళ్లీ బస్తాల్లో నింపుకొని ఇళ్లకు తీసుకెళ్లారు. పంట పండించడం ఒక ఎత్తయితే పంట అమ్ముకోవడం మరో ఎత్తవుతున్నది. మార్కెట్‌లో వేరుశనగను ఎవరూ ఖరీదు చేయకపోవడంతో అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదు. మిల్లుల వద్దకు వెళ్లి అడిగితే తక్కువ ధరకు కొంటామంటున్నరు. ఎకరానికి 10 క్వింటాళ్లకు పైగా దిగుబడి రావాల్సి ఉండగా, 5 క్వింటాళ్లే వచ్చింది. దిగుబడి తగ్గి నష్టపోగా, ధర లేకపోవడం, వ్యాపారులు కొనుగోలు చేయడానికి ముందుకు రాకపోవడంతో సాగుచేయడం భారంగా మారుతోంది. మద్దతు ధర పెట్టిన పెట్టుబడి రాక ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తోంది. మద్దతు ధర చెల్లించడంలో ప్రభుత్వం విఫలమైంది. ధాన్యం కొనుగోళ్లలో జాప్యంతో అకాల వర్షానికి వడ్ల బస్తాలు తడిసి ముద్దయ్యాయని రైతులు ఆగ్రహం వ్యక్తంచేశారు. కామారెడ్డి జిల్లాలో న్నదాతలు ఆందోళన చేపట్టారు. ధాన్యం తూకం వేయకుండా, తూకం వేసిన ధాన్యం తరలించకుండా నిర్వాహకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల తీరుకు నిరసనగా బోధన్–హైదరాబాద్ జాతీయ రహదారిపై రైతులు బైఠాయించారు. ఐదు రోజులుగా ధాన్యం కొనుగోళ్లు నిలిచిపోయాయని, రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి ధాన్యం తడుస్తున్నదని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో కాంటాల సంఖ్య పెంచి లారీల కొరత తీరుస్తామని హామీ ఇవ్వాలని కోరుతున్నారు. తామే కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యం పది రోజుల నుంచి తూకం చేయడం లేదు. సొసైటీ వాళ్లను అడిగితే రైస్‌మిల్లర్లు వద్దని చెబుతున్నారని సమాధానం ఇస్తున్నారు. జిల్లాస్థాయి అధికారులు స్పందించి ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేసి మా రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు. ధాన్యం కొనకపోవడంతో అకాల వర్షాలకు ధాన్యం తడిసింది. మొలకలు వస్తున్నాయి. అధికారులు స్పందించి ధాన్యం వెంటనే కొనుగోలు చేయాల్సి ఉంది. ఇకపోతే ఇటీవల కురిసిన అకాల వర్షం రైతులకు అపార నష్టం మిగిల్చింది. పలు గ్రామాల రైతులు విక్రయానికి తీసుకొచ్చిన జొన్నలతోపాటు తూకం వేసిన జొన్న బస్తాలు వర్షానికి తడిసి ముద్దయ్యాయి. జొన్నలను కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చామని, తూకం వేసిన అనంతరం లారీల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొన్నదని రైతులు తెలిపారు. జొన్న బస్తాలను తరలించేందుకు ఒక్కో బస్తాకి రూ.10–రూ.20 తీసుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్రం అంతటా ఇదే దుస్థితి నెలకొంది. వెంటనే ధాన్యం కొనుగోళ్లు చేపట్టి రైతులకు ఊరట కల్పించాల్సి ఉంది. ఈ విషయంలో రేవంత్ ప్రభుత్వం వెంటనే క్షేత్రస్థాయిలో అధికారులకు గట్టి ఆదేశాలు ఇవ్వాలి.

# పదకవితా పితామహుడు అన్నమయ్య

**స్వామిని సేవించి తరించిన ధన్యజీవి**

తిరుమల,మే16(అక్షరం న్యూస్:

పదకవితా పితామహుడు, తొలి తెలుగు వాగ్గేయ కారుడు శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యులు. ఆయన తన కీర్తనలతో వెంకటేశ్వరుడిని సేవించి తరించారు. సుమారు 32,000 కీర్తనలు శ్రీవేంకటేశ్వరుని ప్రీత్యర్థం పాడిన మహోన్నత ధన్యజీవి మన అన్నమయ్య. సర్వజీవులలో సర్వాత్మలకు ఆత్మ అయిన శ్రీహరిని చూస్తూ, తత్ఫలితంగా సమస్తాన్నీ ఆ భగవంతుని సంబంధంలోనే చూసేవాడు, సమస్తం ఆ దేవదేవునిలోనే నిత్యవిలసితమై ఉన్నదని ఎరిగి ఉండేవాడే భాగవతోత్తముడు'. ఈ నిర్వచనానికి నిలువెత్తు నిదర్శనం... మన భక్త కవితా పితామహుడు అన్నమయ్య. వారి తల్లిదండ్రులు శ్రీమాన్ నారాయణసూరి, లక్కమాంబ. వైశాఖ పూర్ణిమనాడు జన్మించిన అన్నమయ్య 95 సంవత్సరాలు శ్రీవేంకటేశ్వరుని సంగీతమయ ఆరాధనలో తన్మయులై జీవించారు...శ్రీ వేంకటేశ్వరుడి పరమభక్తుడు, పదకవితాపితామహుడు అయిన అన్నమయ్య తిరుమలలో ఘనముని అనే గురువు వద్ద వైష్ణవమతాన్ని స్వీకరించారు. కానీ వైష్ణవమత ప్రచారకర్త, విశిష్టాద్వైత సిద్దాంతవేత్త అయిన రామానుజాచార్యులనే పరమగురువుగా భావించారు. ప్రత్యక్షంగా చూడకపోయినా, ఆయన బోధనలనే అనుసరించారు. రామానుజులపై కీర్తనలు కూడా రచించారు. 'గురుకృప వల్లనే వేద రహస్యాలు తెలుసుకోగలిగాను. అహంకారాన్ని పోగొట్టి శరణాగత తత్వాన్ని అలవరచారు' అంటూ 'గతులన్ని ఖిలమైన కలియుగ మందును... గతి ఈతడే చూపె ఘన గురు దైవము' అంటూ సంకీర్తించారు. శ్రీమహావిష్ణువు 'నందక'మనే ఖడ్గం అంశతో జన్మించిన అన్నమాచార్యులు భగవదాజ్ఞపైనే రోజుకొక కీర్తన రాసే సంకల్పంతో ముందుకు సాగి, స్వామి దివ్యానుగ్రహానికి పాత్రులయ్యారు. 'భగవత్కీర్తనతో పరవశించే తన నాలుక ఇతరులను కీర్తించదని' నిక్కచ్చిగా పలికిన కారణంగా ఆయన ఆనాటి రాజు క్రోధానికి గురై, కారాగారానికి కూడ వెళ్ళారు. కానీ, శ్రీవేంకటేశ్వరుని కీర్తనా మహిమతో ఆయన చేతులకు వేసిన గొలుసులు వాటంతటవే తొలగి కింద పడ్డాయి. 'అదివో అల్లదివో శ్రీహరి వాసము..' అంటూ ప్రారంభమైన శ్రీఅన్నమయ్య అద్భుత కీర్తనాఝరి నిరంతరం స్వామివారి సమస్త కల్యాణ గుణాలను, పండుగలను, విలాసాలను, లీలలను, భక్తరక్షణ కార్యాలను ఆద్యంతం అభివర్ణిస్తుంటే, అందరం అలా మైమరిచి, పులకితులం కావాల్సిందే. వారి కీర్తనలలో సుమారు 12,000 మాత్రమే ఇప్పుడు లభ్యమవుతున్నాయి. శ్రీఅన్నమాచార్యులు జన్మించిన ఊరు కడప జిల్లా రాజంపేట తాలూకాలోని తాళ్ళపాక. ఆ ఊరే ఆయనకు ఇంటిపేరు అయింది. తిమ్మక్క, అక్కలమ్మ ఆయన సతీమణులు. అన్నమయ్య వంశీకులుకూడ మంచి కవులు. 'చందమామ రావో జాబిల్లి రావో' అని ఆయన రాసిన పాటను ప్రతీ ఇంట శాశ్వతంగా ప్రేమతో తల్లులు పాడుకుంటారు. 'బ్రహ్మమొక్కటే పరబ్రహ్మమొక్కటే', 'పొడగంటిమయ్యా మిమ్ము పురుషోత్తమా', 'బ్రహ్మ కడిగిన పాదము', 'కొండలలో నెలకొన్న కోనేటిరాయుడు', 'ముద్దుగారే యశోద', 'ఏమొకో చిగురుటధరమున'.. వంటి ఎన్నెన్నో భక్తి కీర్తనలు తిరుమల కొండలలో, భక్తుల గుండెల్లో నిరంతరం మారుమోగుతూనే ఉంటాయి. సంకీర్తనలద్వారా శ్రీవేంకటేశ్వరుని నిత్యం ఆరాధించే సంప్రదాయాన్ని అన్నమయ్య తన తర్వాత తన పుత్రుడైన పెదతిరుమలయ్యకు అందించారు. వారే తన తండ్రి కీర్తనలను రాగి ఫలకాలపై రాయించి ఉంచడంతో నేటికి అవి మనకు భాగ్యవశాత్తుగా లభిస్తున్నాయి.

# కాంగ్రెస్ కలలు ఫలించేనా !




హైదరాబాద్,మే16(అక్షరం న్యూస్:

కాంగ్రెస్ పార్టీలోఆత్మవిశ్వాసం పెరుగుతోంది. ఇండియా కూటమి విజయం సాధిస్తుందన్న ధీమాతో నేతలు ఉన్నారు. ఇండియా కూటమి నేతల్లో సైతం ఆత్మ విశ్వాసం పెరిగింది. కాంగ్రెస్ నేతలు కూడా ఇక ప్రభుత్వం తమదే అన్న ధీమాలో ఉన్నారు. ఎన్నికలు జరుగుతున్నాయి కనుక ప్రజలకు ఆ మాత్రం విశ్వాసం కల్పించాల్సిందే. లేకుంటే ప్రజలు కూడా నమ్మరు. ఇప్పటికే నాలుగు విడతల ఎన్నికలు ముగిశాయి. మరో మూడు విడుతల్లో ఎన్నికలతో జూన్ 1న పోలింగ్ ముగియనుంది. ప్రజలు కాంగ్రెస్‌ను ఏ మేరకు నమ్మారన్నది జూన్ 4న ఫలితాల్లో తేలనుంది. వారి విధానాలు ప్రజలకు చేరాయా...కాంగ్రెస్‌ను నమ్మవచ్చా లేదా అన్నది కూడా తేల్చనున్నారు. రాహుల్ గాంధీ వయనాడ్‌తో పాటు, రాయబరేలిలో పోటీ చేస్తున్నారు. అమేథీలో పోటీకి వెనుకంజ వేశారు.అలాగే వయనాడ్ ఎన్నిక ముగిసిన తరవాతనే రాయబరేలి ని ఎంచుకోవడం గమనించవచ్చు. ఎందుకంటే ఎక్కడో భయం వెన్నాడుతోంది. ఇంతకాలం తమకు బడుగుబలహీన వర్గాలు,మైనార్టీలు అండగా ఉన్నారని భావించినా గత రెండు ఎన్నికల్లో బొక్కబోర్లా పడ్డది. రాష్ట్రాల ఎన్నికల్లోనూ అదే పరాభవం ఎదురయ్యింది. ఈ క్రమంలో బిసి గణన, రిజర్వేషన్ల అంశం నెత్తికెత్తుకుంది. ఈ వర్గాలను నమ్మించడానికి ఇంతకన్నా వేరు మార్గం కాంగ్రెస్ ముందు లేదు. అలాగే దేశవ్యాప్తంగా మళ్లీ బలం పుంజుకోవడానికి, దూరమైన వర్గాలను దగ్గరకు చేర్చుకునేందుకు పాదయాత్రలు, ఆందోళనలకు శ్రీకారం చుట్టింది. ఈక్రమంలో కన్యాకుమారి నుంచి కశ్మీరు వరకు రాహుల్ పాదయాత్ర చేపట్టారు. నిరుద్యోగం, ధరల పెరుగుదల వంటి అంశాలపై పోరాటాలు ప్రారంభించారు. ప్రజల్లో ఈ అంశాలపై చర్చించారు. మొత్తంగా ఇంత కాలం ప్రజలకు దూరంగా ఉంటూ వచ్చిన కాంగ్రెస్ గత రెండేళ్లలో అనే కార్యక్రమాలు, ఆందోళనల ద్వారా ప్రజలకు చేరువ కావాలన్న సంకల్పంతో మళ్లీ అధికారం కోసం ఈ ఎన్నికల్లో పోరాడుతోంది. ఇండియా కూటమిలో అన్ని పార్టీలు మనస్ఫూర్తిగా చేరకున్నా..ఉన్న పార్టీలను కలుపుకుని పోవడం కొంత కలసివచ్చే అంశమే. అయితే ప్రజలు ఎందుకు దూరమ్యారో..వారిని ఎలా దరికి చేర్చుకోవాలో ఆత్మపరిశీలన కూడా అవసరమే. గత పదేళ్ల యూపిఎ హయాంలో జరిగిన పొరపాట్లను, కుంభకోణాలపై ప్రజలకు వివరణ ఇచ్చుకోవాల్సి ఉన్నా వాటికి జోలికి వెళ్లడం లేదు. స్వాతంత్య్రం తామే తెచ్చామని, అభివృద్ధి అంతా తమ హయాంలోనే జరిగిందని గొప్పలు చెప్పుకోవడం మానాలి. దేశవ్యాప్తంగా బలం పుంజుకోవడానికి, దూరమైన వర్గాలను దరిజేర్చుకునేందుకు కాంగ్రెస్ ప్రయత్నం మంచిదే అయినా..ప్రజలకు ఏంచేయబోతున్నారో.. చెప్పుకునేందుకు సిద్దంగా ఉండాలి. కన్యాకుమారి నుంచి కశ్మీరు వరకు 'భారత్ జోడో యాత్ర' పేరిట రాహుల్ పాదయాత్ర కొంత కదలిక తీసుకుని వచ్చింది. ప్రధాని మోదీ హయాంలో సమాజంలో వివిధ వర్గాల మధ్య సామరస్యం దెబ్బ తిందని.. సామరస్యాన్ని పరిరక్షించేందుకు, రాజ్యాంగ విలువలను కాపాడేందుకు 'భారత్ జోడో యాత్ర' ప్రారంభించా నని రాహుల్ ప్రకటించారు. నిరుద్యోగం, ధరల పెరుగుదల వంటి సమస్యలపై ఎప్పటికప్పుడు కాంగ్రెస్ నేతలు నిలదీస్తూనే ఉన్నారు. ఇకపోతే బిసి గణన లన్నది ఏ మేరకు సత్ఫలితాలు ఇస్తదన్నది చూడాలి. అన్ని స్థాయుల పదవుల్లో ప్రస్తుతం ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీలకు ఇస్తున్న 20 శాతం ప్రాతినిధ్యాన్ని 50 శాతానికి పెంచాలని, ఉపకులాలకు కూడా అత్యధిక ప్రాధాన్యమివ్వాలని కాంగ్రెస్ తన లక్ష్యంగా పేర్కొంది. నిజానికి ఈ వర్గాలన్నీ తొలుత కాంగ్రెస్ వెన్నంటే ఉన్నాయి. కానీ ప్రకటలనకే పరిమితం అయిన వీరి పురోభివృద్ధి ఆచరణలో కానరాలేదు. కాలక్రమంలో ఈ వర్గాలన్ని క్రమంగా దూరం అవుతూ వచ్చాయి. దీంతో మళ్లీ ఈ వర్గాలను దగ్గరకు చేర్చుకునే అవసరం ఏర్పడింది. ప్రజలను దూరం చేసుకున్నామన్న

బాధను రాహుల్ గుర్తించారు. అందువల్ల సుదీర్ఘ ప్రణాళికలో ఈ ఎన్నికల్లో పోరాడుతున్నారు. సంస్థాగతంగా చేయాల్సిన మార్పులకు సంబంధించి కూడా కొన్ని నిర్ణయాలు తీసుకున్నారు. 2024 ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని.. పార్టీ సంస్థాగత స్వరూపం, పదవుల నియామక నిబంధనలు, కమ్యూనికేషన్లు, పబ్లిసిటీ, ప్రజలకు చేరువ కావడం, నిధులు, ఎన్నికల నిర్వహణ వంటి అంశాల్లో జాగ్రత్తలు తీసుకుని ముందుకు సాగుతున్నారు. ప్రస్తుత కష్టనష్టాలను కచ్చితంగా అధిగమిస్తామని, ఇదే మన సంకల్పమని సోనియా ప్రకటించారు. ఇదంతా బాగానే ఉన్నా కొన్ని విప్లవాత్మక విషయాల్లో మోడీ తీసుకున్న నిర్ణయాలపై పార్టీ వైఖరిని చర్చించలేదు. కాశ్మీర్ 370 ఆర్టికల్ రద్దు, ఉమ్మడి పౌరస్మృతి వంటి విషయాల్లో కాంగ్రెస్ విపక్షాల ధోరణి తిరోగమన దిశగా ఉన్నాయి. ప్రభుత్వరంగ సంస్థలను మోడీ ప్రభుత్వం విచ్చలవిడిగా అమ్ముతున్న క్రమంలో దీనిని అడ్డుకోవడానికి ఏం చేయబోతున్నారో చెప్పలేదు. కరోనా అనంతర విపత్క పరిస్థితుల్లో ఆర్థికరంగం కుదేలయ్యింది. దీన్ని ఎలా చేస్తే ముందుకు పోతామో ఓ విధానపత్రం ప్రకటించి ఉంటే బాగుండేది. తమ పార్టీ అధికారంలోకి వస్తే ఈవీఎంలను తొలగిస్తామని, వాటి స్థానంలో బ్యాలెట్లను పునరుద్ధరిస్తామని చెప్పడం ద్వారా సాంకేతికతను అవహేళన చ ఏయడం తప్ప మరోటి కాదు. ఇలా అన్ని విషయాల్లో కాంగ్రెస్ వైఖరి ఇదని ప్రకటించి ఉంటే ప్రజలు నమ్మేవారు. కానీ అలా చేయలేక పోయారు. మేనిఫెస్టోలో కేవలం తాయిలాతు మాత్రమే ప్రకటిచారు. దేశానికి దివానిర్దేశం చేయగల విధానాలను పొందుపర్చలేదు. అయితే కాంగ్రెస్ మాత్రం ఎన్నికల ఫలితాలపై ధీమాగా ఉంది. మొత్తంగా దూరమైన ప్రజలను దగ్గరకు చేర్చుకునే క్రమంలో కాంగ్రెస్ పార్టీపై విశ్వసనీయత పెరిగేలా కసరత్తు మాత్రం చేశారు. ఈ కసరత్తు ఫలిస్తుందా...లేదా అన్నది జూన్ 4న ప్రకటించే ఫలితాల్లో వెల్లడి కానుంది.

# ఇవిఎంలలో నిక్షిప్తం అయిన భవిష్యత్







**వరంగల్ సీటుపై ఎవరి అంచనాలు వారివే**

**గెలుపు తమదే అన్న ధీమాలో నేతలు**

హైదరాబాద్,మే16(అక్షరం న్యూస్:

వరంగల్ రిజర్వుడు లోక్‌సభ స్థానం నుంచి పోటీలో ఉన్న ముగ్గురూ కొత్త అబ్యర్థులే. వీరి భవితవ్యం జూన్ నాలుగున తేలనుంది. ఎవరు గెలుస్తారన్న దానిపై జోరుగా ఊహాగానాలు సాగుతున్నాయి. మొన్నటి ఎన్నికల్లో 64.08 పోలింగ్ శాతం నమోదు అయ్యింది. ఇక బరిలో ఉన్న ముగ్గురు అభ్యర్థులు కూడా బిఆర్ఎస్ ఆశ్రమం నుంచి వచ్చినవారే కావడం విశేషం. కాంగ్రెస్ నుంచి కడియం కావ్య, బిఆర్ఎస్ నుంచి మారెపల్లి సుధీర్ కుమార్, బిజెపి నుంచి మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్‌లు పోటీపడ్డారు. వీరు ముగ్గురు కూడా బిఆర్ఎస్ నేతలు కావడం, ఎన్నికల ముందు కాంగ్రెస్, బిజెపిల్లో చేరి పోటీ చేయడంతో ఎన్నిక ఆసక్తిగా మారింది. మొత్తంగా సోమవారం పోలింగ్ ముగిసింది. దీంతో ఎవరికి వారు గెలుపుపై ధీమాగా ఉన్నారు. మోడీ ఛరిస్మాతో గెలుస్తున్నామని ఆరూరి రమేశ్ ధీమాగా ఉన్నారు. అధికార్ కాంగ్రెస్ అభ్యర్థి కావ్య కూడా ఇదే ధీమాతో ఉన్నారు. కెసిఆర్ ఛరిష్మతో గెలుస్తానని సుధీర్ కుమార్ ధీమాగా ఉన్నారు. పోలింగ్‌కు సంబంధించి పాలకుర్తి, స్టేషన్‌ఘన్‌పూర్, వరంగల్‌తూర్పు, పశ్చిమ, వర్ధన్నపేట, భూపాలపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ల ఈవీఎంలను ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ పరిధిలోని స్టాం÷–రగ్ రూంల్లో భద్రపర్చినట్లు ఎన్నికల అధికారి, వరంగల్ కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. మంగళవారం స్ట్రాంగ్‌రూంల వద్ద జనరల్ అబ్జర్వర్ బండారు స్వాగత్ రణ్వీర్ చంద్ ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఏఆర్వోలతో కలిసి స్ట్రాంగ్ రూంలకు సీల్ వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ స్టాం÷–రగ్ రూముల్లో ఎన్నికల సామగ్రిని భద్రపర్చినట్లు తెలిపారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఆయా అసెంబ్లీ సెగ్మెంట్లలో అతి ఎక్కువ, అతి తక్కువ పోలింగ్ జరిగిన కేంద్రాలు, ఈవీఎంలు, రిప్లేస్‌మెంట్ జరిగిన బూత్‌లను స్క్రూటినీ చేశామన్నారు. వరంగల్ పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలో 68.86 శాతం పోలింగ్ నమోదైందన్నారు. పోలింగ్ కేంద్రాల వారీగా నమోదైన శాతం కూడా వెల్లడిస్తామన్నారు. ప్రతి స్టాం÷–రగ్ రూంకు ఒక గార్డ్ ఉంటారని, వారితో లాగ్‌బుక్ నిర్వహిస్తామని, స్టాం÷–రగ్‌రూం ఆవరణలోకి ఎవరినీ అనుమతించబోమన్నారు. అభ్యర్థులు వారి తరఫున వచ్చే ఏజెంట్లకు ప్రత్యేక రూం ఏర్పాటు చేసి, స్టాం÷–రగ్‌రూంల సీసీ ఫుటేజీలను బిగ్ స్క్రీన్లపై ఏర్పాటు చేసి ప్రదర్శిస్తామన్నారు. అభ్యర్థులు వారి ఏజెంట్లు 24 గంటలు ఆ ఫుటేజీలను చూడొచ్చన్నారు. పోలీసుల సమక్షంలో ఇన్నర్ పెరిమీటర్ వరకు వారి పోలీస్ ఎస్కార్ట్‌తో పరిశీలించొచ్చన్నారు. వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ పరిధిలోని గోదాముల్లో ఎన్నికల సామగ్రిని భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూంలు ఏర్పాటు చేశారు. ఈ మేరకు మూడంచెల భద్రత ఏర్పాటు చేసినట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా తెలిపారు. ఆయన స్టాం÷–రగ్ రూంలను పరిశీలించారు. అనంతరం మరింత భద్రత కోసం తీసుకోవాల్సిన చర్యలపై సీపీ అధికారులతో సమీక్షించారు. మూడంచెల భద్రతతోపాటు ఇప్పటికే 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. 24 గంటలూ సీసీ కెమెరాల పర్యవేక్షణ ఉంటుందన్నారు.

వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలో అందరి సహకారంతోనే పోలింగ్ ప్రశాంతంగా జరిగినట్లు ఆర్వో ప్రావీణ్య తెలిపారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించిన జిల్లా అధికార యంత్రాంగాన్ని ఆమె ఈ సందర్భంగా అభినందించారు. అలాగే, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రచార మాధ్యమాల ద్వారా ప్రజలకు చేరవేసిన మీడియా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

# భారతీయుడు 2' ట్రైలర్ రిలీజ్ కోసం ప్లాన్

హైదరాబాద్,మే16(అక్షరం న్యూస్:

కమల్ హాసన్ హీరోగా శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'భారతీయుడు 2' వీళ్లిద్దరి కాంబినేషన్‌లోనే వచ్చిన హిట్ సినిమా 'భారతీయుడు'కు సీక్వెల్‌గా ఇది రానుంది. తాజాగా దీనికి సంబంధించిన కొన్ని అప్‌డేట్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. మూడో భాగంపై కూడా వార్తలు వస్తుండడంతో సినీ ప్రియులు సంబర పడుతున్నారు. 'భారతీయుడు 2'తో పాటే మూడో భాగాన్ని కూడా సిద్ధం చేస్తున్నట్లు టీమ్ ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. పార్ట్ 3కు సంబంధించిన షూటింగ్‌ను కూడా శంకర్ కంప్లీట్ చేసినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ రెండు సినిమాలను ఏడాదిలోపే విడుదల చేయాలని చిత్రబృందం భావిస్తున్నట్లు సమాచారం. 'భారతీయుడు 2' ట్రైలర్ రిలీజ్ కోసం యూనిట్ ఓ భారీ ఈవెంట్‌ను ప్లాన్ చేస్తోందట. ఇప్పటికే పనులు పూర్తయినట్లు టాక్. జూన్‌లో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు రానున్నట్లు చిత్రబృందం గతంలోనే తెలిపింది. జూన్‌కు పోస్ట్ ప్రొడక్షన్ పనులు కష్టమని అందుకే దీన్ని జులై 12కు వాయిదా వేసినట్లు టాక్ వినిపిస్తుంది. అన్నిటికంటే ముఖ్యంగా ఈ మూవీ టీమ్ భారీ సర్‌ప్రైజ్‌కు ఎ÷-లాన్ చేసినట్లు తెలుస్తోంది. పార్ట్2 ÷-లక్రైమాక్స్‌లోనే మూడో భాగం ట్రైలర్‌ను ప్రదర్శించాలని చూస్తోందట. దానితో పాటే పార్ట్-3 విడుదల తేదీని కూడా



ప్రకటించనున్నట్లు తెలుస్తోంది.

1996లో శంకర్ దర్శకత్వంలో వచ్చి సంచలనం సృష్టించింది 'భారతీయుడు'. సేనాపతి పాత్రలో కమల్ ఆహార్యం, హావభావాలు ప్రేక్షకుల్ని విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ చిత్రానికి సీక్వెల్‌గా 'భారతీయుడు 2' మరోసారి మ్యాజిక్ చేసేందుకు సిద్ధమైంది. ఇది విడుదలైన వెంటనే మూడో భాగానికి సంబంధించిన నిర్మాణాంతర పనుల్ని మొదలు పెట్టనున్నారు.

# నా బ్యాంక్ ఖాతా హ్యాక్ కాలేదన్న రేణూ

హైదరాబాద్,మే16(అక్షరం న్యూస్:

తన బ్యాంకు ఖాతా ఏమీ హ్యాక్ అవలేదని, తానే డొనేషన్ కోసం వివరాలు షేర్ చేశానని, సినీ నటి రేణు దేశాయ్ అన్నారు. జంతు సంరక్షణ కోసం రూ.3500 విరాళంగా ఇవ్వాలంటూ ఇన్‌స్టా వేదికగా ఆమె పెట్టిన పోస్ట్ వైరల్ అయింది. దీంతో పలువురు నెటిజన్లు స్పందించారు. మరికొందరేమో, ఆమె బ్యాంకు ఖాతాను గుర్తు తెలియని వ్యక్తులు హ్యాక్ చేసి, ఇలా డబ్బులు అడుగుతున్నారని సామాజిక మాధ్యమాల్లో పోస్టుల పెట్టారు. ఈ క్రమంలో రేణు దేశాయ్ వీడియో విడుదల చేశారు. తాను ఆ పోస్ట్ పెట్టడం వెనుక కారణాన్ని వివరించారు. అందరికీ నమస్కారం. కొన్ని రోజుల కిందట నాకు ఫుడ్ పాయిజన్ అయింది. హెల్త్ బాగోలేక వీడియోలు చేయడం లేదు. రూ.3500 కోసం రిక్వెస్ట్ నేనే పెట్టాను.. నా బ్యాంకు ఖాతా హ్యాక్ అవలేదు. విరాళం ఇచ్చిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. జంతు సంరక్షణ కోసం నేను రెగ్యులర్‌గా విరాళాలు ఇస్తూ ఉంటాను. దేనికి ఎంత విరాళం ఇవ్వాలనే దానిపై నెలవారీ నాకొక బడ్జెట్ ఉంటుంది. దాని ప్రకారం ఇస్తాను. నా దగ్గర ఉన్న మొత్తం డబ్బు ఇచ్చేస్తే, నా కోసం, నా పిల్లలకు ఏమీ మిగలదు. ఇంటి అవసరాలు చూసిన తర్వాత మిగిలితే, అప్పుడే విరాళాలు అందిస్తాను. మీరు నా సామాజిక మాధ్యమాలను ఫాలో అవుతుంటే మీకు ఆ విషయం తెలుస్తుంది. గత రెండు, మూడు నెలలుగా మాత్రమే విరాళాలు ఇవ్వడం మొదలు పెట్టాను. ఆకలితో బాధపడే చిన్నారుల కోసం, సంరక్షణ అవసరమైన కుక్కలు, పిల్లులు, ఆవులకు సాయం చేస్తా. రాబోయే ఏడాదిన్నరలో షెల్టర్ కట్టేందుకు ప్రయత్నిస్తున్నా. అప్పుడు అధికారికంగా మీ నుంచి విరాళాలు అడుగుతాను. నా బ్యాంకు ఖాతా హ్యాక్ అయిందని మీరు కంగారు పడాల్సిన అవసరం లేదు. మీరు పంపిన డబ్బులు వచ్చాయి. ఆ మొత్తంతో ఏర్పాటు చేసిన ఆహారానికి సంబంధించిన వివరాలను త్వరలోనే పంచుకుంటా' అని రేణు దేశాయ్ అన్నారు.గత కొన్ని రోజులుగా రేణు దేశాయ్ సోషల్ మీడియా నుంచి పెద్దగా అప్‌డేట్స్ లేవు. ఇదే సమయంలో రూ.3500 కావాలని కోరుతూ రేణు దేశాయ్

ఇన్‌స్టా ఖాతాలో ఓ మెసేజ్ పోస్టు అయ్యింది. క్యూఆర్ కోడ్ కూడా షేర్ చేశారు. ఈ పోస్టు చేసిన 5 నిమిషాల్లోనే కొంత మంది అభిమానులు స్పందించారు. వెంటనే డబ్బులు



పంపారు. దీంతో ఈ అంశం వైరల్ అయింది.

# జీవితంలో కొన్ని త్యాగాలు తప్పవు: జాన్వీ



హైదరాబాద్,మే16(అక్షరం న్యూస్:

'జీవితంతో కొన్ని సాధించాలంటే కొన్ని త్యాగాలు చేయాలి, సవాళ్లను ఎదుర్కొవాలి, అలాగే అభిమానులు, ప్రేక్షకులను మెప్పించాలంటే కథానాయికగా బలమైన కథలు ఎంచుకోవాలి. వాటితో ప్రేక్షకులను మెప్పించాలి. అందుకోసం చాలా కష్టపడాలి' అంటున్నారు బాలీవుడ్ యువకథానాయిక జాన్వీకపూర్. 'మిస్టర్ అండ్ మిసెస్ మహి' చిత్రం కోసం ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నానని ఆమె చెప్పారు. రాజ్‌కుమార్ రావ్‌తో కలిసి ఆమె నటించిన చిత్రమిది. క్రికెట్ నేపథ్యంలో తెరకెక్కింది. ఈ చిత్ర ప్రమోషన్స్ లో భాగంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో షూటింగ్ టైమ్‌లో ఎదుర్కొన్న సవాళ్లను గురించి చెప్పుకొచ్చింది. ఈ సినిమా కోసం రేయింబవళ్లు కష్టపడి క్రికెట్ నేర్చుకున్నాను. దర్శకుడు శరణ్ శర్మ ఏ పనిలోనైనా నాణ్యతని కోరుకుంటారు. క్రికెట్ నేపథ్యంలో కథ కాబట్టి నేను తప్పక క్రికెట్ నేర్చుకోవాలని పట్టుబట్టారు. ఎలాంటి వీఎఫ్ఎక్స్ ఉపయోగించకూడదన్నారు. శిక్షణ సమయంలో ఎన్నో దెబ్బలు తగిలాయి. భుజాలు డిస్‌లొకేట్ అయ్యాయి. ఈ చిత్రాన్ని వదిలేద్దామని అనుకున్న సందర్భాలు కూడా ఉన్నాయి. కానీ నేను క్రికెట్ ఆడగలనని నాలో ధైర్యం నింపింది శిక్షకులు అభిషేక్ నాయర్, నాయర్, విక్రాంత్ సర్ మాత్రమే' అని అంది. సినిమా ప్రమోషన్ లో ఆరు నంబరు కలిగిన దుస్తుల్ని మాత్రమే ఎందుకు ధరిస్తున్నారు అన్న ప్రశ్నకు.. 'ఈ సినిమాలో నేను పోషించిన మహిమ పాత్ర క్రికెట్ ఆటలో ఆరు నంబరు గల జెర్సీనే ధరిస్తుంది. ఆమె ధోనీకి వీరాభిమాని. మేము కూడా షూటింగ్ సమయంలో ధోని ధరించే ఏడు నంబరు జెర్సీనే ఉపయోగించాలనుకున్నాం. కానీ ఆ నంబరు ఆయనకు మాత్రమే సొంతం అనుకొని ఆరుని నిర్ణయించాం. అంతేకాదు ఆరు నా లక్కీ నంబరు కూడా. ఈ సినిమాకు కూడా ఆ అదృష్టం కలిసిరావాలని ఆశిస్తున్నా' అని చెప్పారు. జాన్వీ. ఈ చిత్రం ఈ నెల 31న విడుదల కానుంది. ప్రస్తుతం జాన్వీ రెండు తెలుగు చిత్రాల్లో కూడా నటిస్తోంది. ఎన్టీఆర్ సరసన 'దేవర', రామ్‌చరణ్, బుచ్చిబాబు సాన కాంబోలో వస్తున్న చిత్రంలోనూ నటిస్తోంది.



# గాయంతోనే కేన్స్ ఫెస్టివల్‌కు ఐశ్వర్యాయ్




హైదరాబాద్,మే16(అక్షరం న్యూస్:

అంతర్జాతీయ చలన చిత్రోత్సవాల్లో ఫ్రాన్స్‌లో జరిగే కేన్స్‌కు ప్రత్యేకత ఉంది. ప్రపంచవ్యాప్తంగా ఎందరో సినీ తారలు ఈ కార్యక్రమంలో పాల్గొని రెడ్ కార్పెట్‌పై సందడి చేస్తుంటారు. ఈ కేన్స్ వేడుకల్లో బాలీవుడ్ స్టార్ హీరోయిన్, మాజీ ప్రపంచ సుందరి ఐశ్వర్యరాయ్ బచ్చన్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంటారు. విభిన్న కాస్ట్యూమ్స్‌తో అలరిస్తుంటుంది. కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌కు కొత్త కళ తెస్తుంటుంది ఐశ్వర్య. ఆమె రెడ్ కార్పెట్‌పై అలా నడుచుకూంటూ వస్తుంటే కెమెరా కళ్లన్నీ ఐష్ వైపే ఉంటాయి. అయితే, ఈ సారి ఆమె గాయంతోనే కేన్స్‌లో పాల్గొనబోతోంది. గాయం కారణంగా చేతికి కట్టుతోనే కుమార్తెతో కలిసి ఐశ్వర్య ఫ్రాన్స్‌కు పయనమైంది. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. ఫ్రాన్స్ వేదికగా ఏటా కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ అట్టహాసంగా జరుగుతుందన్న విషయం తెలిసిందే. ప్రపంచవ్యాప్తంగా ప్రజాదరణ పొందిన సినీ తారలు, మోడళ్లు, డిజైనర్లు, పలువురు సెలబ్రిటీలు ఈ వేడుకలో పాల్గొని విభిన్న ఫ్యాషన్ దుస్తుల్లో రెడ్ కార్పెట్ పై హొళయలుపోతుంటారు. బాలీవుడ్ నుంచి కూడా పలువురు తారలు హాజరై ట్రెండీ దుస్తులు ధరించి అందరినీ ఆకర్షిస్తుంటారు. ఇక ఏటా ఐశ్వర్య ఈ వేడుకలకు కచ్చితంగా హాజరవుతుంటుంది. కొత్త కొత్త కాస్ట్యూమ్స్ ధరించి తళుక్కున మెరిసి ఆకట్టుకుంటుంటుంది. అయితే, ఈ సారి ఆమె గాయంతోనే కేన్స్ వేడుకల్లో సందడి చేసేందుకు సిద్ధమైంది.

# నిందతో వస్తున్న వరుణ్ సందేశ్



హైదరాబాద్,మే16(అక్షరం న్యూస్:

కాండ్రకోట మిస్టరీ అంటూ యథార్థ సంఘటనల నేపథ్యంలో తెరకెక్కుతోన్న చిత్రం 'నింద'లో వరుణ్ సందేశ్ హీరోగా నటించారు. ఈ మూవీని రాజేష్ జగన్నాథం నిర్మించడమే కాకుండా కథ, కథనాన్ని రాసి దర్శకత్వం వహించారు. ఇప్పటికే విడుదలైన టైటిల్ పోస్టర్, ఫస్ట్ లుక్ పోస్టర్ మంచి స్పందనను రాబట్టుకోగా.. తాజాగా ఈ మూవీ టీజర్‌ను విలక్షణ నటుడు నవీన్ చంద్ర చేతుల మీదుగా మేకర్స్ విడుదల చేశారు. ఇటీవల జరిగిన దాదా సాహెబ్ ఫాల్కే ఫెస్టివల్ అవార్డ్స్‌లో అవార్డును అందుకున్న నవీన్ చంద్ర టీజర్ విడుదల చేసిన అనంతరం చిత్రయూనిట్‌కు ఆల్ ది బెస్ట్ తెలిపారు. టీజర్ బాగుందని టీంను మెచ్చుకున్నారు. సినిమా మంచి విజయం సాధించి టీమ్ అందరికీ మంచి పేరు తీసుకురావాలని కోరారు. టీజర్ విషయానికి వస్తే.. 'జీవితంలో కొన్ని సార్లు తప్పని తెలిసినా చేయక తప్పదు'.. అనే డైలాగ్‌తో మొదలైన ఈ టీజర్‌లో ఎన్నో కోణాలున్నాయి. అందమైన ప్రేమ కథ కనిపిస్తోంది. దాంతో పాటుగా మర్డర్, క్రైమ్ మిస్టరీ కూడా ఉన్నట్టుగా తెలుస్తోంది. అలాగే టీజర్‌లోని విజువల్స్ కూడా ఎంతో న్యాచురల్‌గా ఉన్నాయి. మరీ ముఖ్యంగా ఆర్ఆర్ అయితే మూడ్‌కు తగ్గట్టుగా సాగింది. థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌ను ఫీల్ అయ్యేలా నేపథ్య సంగీతం సాగింది. ప్రస్తుతం ఈ మూవీకి సంబంధించి పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయని.. త్వరలోనే సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నామని దర్శకనిర్మాత తెలిపారు.

# విజయ్ చేజార్చుకున్న బిగ్ హిట్స్

హైదరాబాద్,మే16(అక్షరం న్యూస్:

చిత్ర పరిశ్రమతో పాటు, యువతలోనూ క్రేజ్ సొంతం చేసుకున్న కథానాయకుడు విజయ్ దేవరకొండ ఇటీవల ఆయన నటించిన 'ఫ్యామిలీస్టార్' ఆశించిన విజయాన్ని అందించలేకపోయింది. ప్రతీ నటుడి దగ్గరకు కొన్ని కథలు వస్తుంటాయి. అన్నింటినీ అందరూ చేయలేరు కదా! అలాగే విజయ్ దగ్గరకు వచ్చిన ఓ నాలుగు కథలు వివిధ కారణాల వల్ల ఆయన చేయలేకపోయారు. వేరే హీరోలతో చేసిన ఆ సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని నమోదు చేశాయి. విజయ్ దగ్గరకు వచ్చిన కథల్లో 'భీష్మ' ఒకటి. వెంకీ కుడుముల దర్శకత్వంలో నితిన్, రష్మిక జంటగా నటించిన ఈ మూవీ మంచి ఎంటర్‌టైనర్‌గా అలరించింది. ఆర్గానిక్ ఫార్మింగ్ నేపథ్యంలో సాగే కథను వెంకీ తొలుత విజయ్‌కు చెప్పారు. అయితే, కొన్ని కారణాల వల్ల రిజెక్ట్ చేయాల్సివచ్చింది. ఈ మూవీ నితిన్ కెరీర్‌కు మంచి హెల్ప్ అయింది. అటు పూరి జగన్నాథ్, ఇటు రామ్ కెరీర్‌లో మైలురాయిలా నిలిచిన చిత్రం 'ఇస్మార్ట్ శంకర్'. తొలుత పూరి ఈ కథను విజయ్‌కు వినిపించారు. అయితే, డ్యూయల్ రోల్ కాన్సెప్ట్ విషయంలో విజయ్‌కు కొన్ని అనుమానాలు ఉండటంతో మూవీ చేసేందుకు ఆసక్తి చూపలేదు.

## 500 బోనస్ రైతులకు ఇస్తామని మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం

**- రైతు దీక్షలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష**




**పెద్దపల్లి టౌన్ మే 16 అక్షరం న్యూస్ :** అసెంబ్లీ ఎలక్షన్ల ముందు రైతులు పండించిన అన్ని రకాల వడ్లకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని చెప్పి ఇప్పుడు సన్నపు వడ్లకు మాత్రమే ఇస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పడాన్ని నిరసిస్తూ పెద్దపెల్లి అంబేద్కర్ చౌరస్తా వద్ద రైతు నిరాహార దీక్ష మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకురాలు ఉష మాట్లాడుతూ పార్లమెంట్ ఎలక్షన్ల ముందు 500 రూపాయలు బోనస్ అన్ని రకాల వడ్లకు ఇస్తామని చెప్పి ఇప్పుడు సన్నపు వడ్లకు మాత్రమే ఇస్తానని రైతులను మోసం చేశారని అని అన్నారు అధికారంలోకి రాకముందు ఒక మాట వచ్చాక ఒక మాట కాంగ్రెస్ ప్రభుత్వానికి చెందుతుందని ఎగ్దేవ చేశారు తెలంగాణాలో నేడు పంటలు చూసుకుంటే 2,20745, టన్నులు ధాన్యం పండుతుందని కేవలం సన్నారకమైన ధాన్యం 6085 టన్నులు మాత్రమే రైతులు పండిస్తారని ఈ పంటను ప్రభుత్వం కొనుగులు చేయటం లేదని ప్రభుత్వం కొనుగోలు చేయకపోతే రైసు మిల్లర్లు కూడా కోనుగులు చేయడం లేదు కాబట్టి యసంగికలంలో పంటకు కూడా 500 రూపాయలు బోనస్ ఇస్త అన్న మాట ప్రతి పంటకు ఇవ్వాలని డిమాండ్ చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం 500 రూపాయలు బోనస్ తో పాటు రుణ మాఫీ చేయాలని నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి మహిళలకు 2500 రూపాయలు ఇవ్వాలని అన్నారు ఎన్నికల ముందు ఇలాంటి అబద్ధపు మాటలు చెప్పినా కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రైతన్న కుటుంబాలకు న్యాయం చేయాలని బిఆర్ఎస్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మే 17న విత్తనాలు ఎరువుల నియంత్రణ చట్టంపై అవగాహన

**- జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి**



**పెద్దపల్లి ప్రతినిధి, మే- 16 అక్షరం న్యూస్:** మే 17న విత్తనాలు ఎరువుల నియంత్రణ చట్టంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మధ్యాహ్నం 3 గంటలకు వ్యవసాయ శాఖ పోలీస్ శాఖ సంయుక్తంగా విత్తనాలు, ఎరువుల నియంత్రణ చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో రాబోయే వాన కాలంలో వ్యవసాయ శాఖ చేపట్టే కార్యక్రమాలు విత్తన ఎరువుల నిల్వలో గురించి చర్చించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి పోలీస్ శాఖ అధికారులు, సహాయ వ్యవసాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు, ఆధీకృత పురుగు మందులు, ఎరువులు విత్తన డీలర్లు పాల్గొనాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు .

## నేడు మిషన్ భగీరథ నీరు సరఫరాలో అంతరాయం



**పెద్దపల్లి టౌన్ మే 16 అక్షరం న్యూస్ :** పెద్దపల్లి పట్టణ ప్రజలకు మిషన్ భగీరథ నీరు నేడు సరఫరాలో అంతరాయం ఏర్పడినందువలన ప్రజలు గమనించాలని మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ అన్నారు ముర్మూర్ మిషన్ భగీరథ గ్రీడ్ వద్ద సాంకేతిక కారణాల వలన శుక్రవారం రోజున పెద్దపల్లి పట్టణ ప్రజలకు వాటర్ సప్లై అంతరాయం ఏర్పడుతున్నందున పట్టణ ప్రజలు గమనించాలన్నారు.

## రైతు వ్యతిరేక పార్టీ కాంగ్రెస్

**-హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్..**




**హుస్నాబాద్/సిద్దిపేట,మే 16(అక్షరం న్యూస్):** రైతు వ్యతిరేక పార్టీ కాంగ్రెస్ అని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వోడితల సతీష్ కుమార్ అన్నారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ దొడ్డు వడ్లకు బోనస్ ఇవ్వాల్సిందేనని అన్నారు.కాంగ్రెస్ రైతు వ్యతిరేక ప్రభుత్వమని రైతుల పంటలు ఎండిపోతున్నా పట్టించుకోలేదని , ఎన్నికల హామీలు భాగంగా అన్ని రకాల వడ్లకు బోనస్ గా 500 రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు సన్న వడ్లకు మాత్రమే ఇస్తామని చెప్పడం కాంగ్రెస్ పార్టీ యొక్క ద్వంద నీతిని తెలియజేస్తున్నదని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ రైతులకు అండగా పోరాడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా సమావేశంకు తరలిన నాయకులు



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మే -16(అక్షరం న్యూస్ ):** హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏనుముల రేవంత్ రెడ్డి తో కాంగ్రెస్ సోషల్ మీడియా సమావేశానికి రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ నాయకత్వం లో బయలుదేరి వెళ్లారు తరలి వెళ్లిన వారిలో రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ గడ్డం మధుకర్ (చోటు), కో ఆర్డినేటర్ కనికరపు రాకేష్, వేములవాడ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ బొజ్జ మల్లేశం, సిరిసిల్ల నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గుగ్గిళ్ల అభినయ్ గౌడ్, నియోజకవర్గ కో ఆర్డినెటర్లు జాగిరి వేణు గౌడ్, బానోత్ రమేష్ నాయక్, మండలాల కో ఆర్డినెటర్లు పర్శరములు, పౌల్, భాను చందర్, రాజు, ప్రసాద్ రావు, అరుణ్, ప్రభాకర్, అనిల్, రమేష్, తదితరులు తరలి వెళ్లారు

# రైతులకు 500 రూపాయల బోనస్ భేషరతుగా చెల్లించాలి

**- మాజీ ఎమ్మెల్యే దాసరి**

**- పార్లమెంట్ ఎన్నికల అనంతరం 500 రూపాయలు బోనస్ ఇస్తానని ఇప్పుడు వంకలు పెడుతున్న కాంగ్రెస్ పార్టీ**



**పెద్దపల్లి ప్రతినిధి మే 16 అక్షరం న్యూస్:** ఎన్నికలకు ఒక్క మాట ఎన్నికల తరువాత ఒక్క మాట మాట్లాడటం కాంగ్రెస్ పార్టీ కే చెల్లుబాటు అవుతుంది అని అన్ని రకాల వడ్లకు మద్దతు ధరతో పాటు 500 ల బొనస్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి నిరసన కార్యక్రమం చేపట్టారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గారి పిలుపు మేరకు వరి ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తానని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి గారు ఇప్పుడు సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామని రాష్ట్ర రైతాంగాన్ని మరోసారి వంచించిలి లిమోసం చేశారాని, రాష్ట్ర రైతాంగాన్ని మరోసారి మోసం చేసిన రాష్ట్ర ప్రభుత్వ రైతు వ్యతిరేఖ విధానాలను ప్రక్కన పెట్టి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.మహిళలకు 2500 ఇప్పటి వరకు అమలు చేయలేదు.అన్ని అమలు అయ్యే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజలు ,రైతులు వెంటే ఉంటదన్నారు.. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లు పొన్నమనేని బాలాజీ రావు, నూనెటి సంపత్, తానిపర్తి స్రవంతి - మోహన్ రావు,మహిళా నాయకురాలు దాసరి ఉషా, మండల పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి వెంకట్ రెడ్డి, బైరెడ్డి రాంరెడ్డి, మార్కు లక్ష్మణ్ ,జిల్లా కో ఆర్డినేటర్ కొయ్యడ సతీష్,పట్టణాధ్యక్షులు ఉప్పురాజ్ కుమార్,%ౄూజూ% ఛైర్మెన్ లు ,వైస్ ఎంపీపీ లు,గౌరవ కౌన్సిలర్ లు,ఎంపీటీసీ లు,మాజీ సర్పంచ్ లు,బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి...





**- వాతావరణ పరిస్థితులను దృష్టి లో పెట్టుకుని ధాన్యం భద్రపరిచే దిశగా చర్యలు తీసుకోవాలి...**

**- తూకం వేసిన ధాన్యాన్ని మిల్లర్లకు రవాణా చేసేలా చర్యలు తీసుకోవాలి...**

**- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్...**

**మహబూబాబాద్/గార్ల /మే 16/అక్షరం న్యూస్:** జిల్లాలో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. మహబూబాబాద్ జిల్లా,కలెక్టర్ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు పై అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ లెనిన్ వత్సల్ టొప్పో ,అదనపు కలెక్టర్ రెవెన్యూ డేవిడ్ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2023-24 రబీ సీజన్లో జిల్లాలో మొత్తం కొనుగోలు కేంద్రాలు 192, ఉండగా అందులో ధాన్యం సేకరణ 102 కొనుగోలుకేంద్రంల ద్వారా 4909 మంది రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. ఇప్పటి వరకు 24,658 మెట్రిక్ టన్నులు సేకరించడం జరిగిందని,దాని విలువ 54.27 కోట్లు ఉంటుందని అన్నారు. తూకం వేసిన ధాన్యాన్ని సంబంధిత మిల్లర్లకు రవాణా చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ధాన్యాన్ని వర్షాలకు తడవకుండా ఉండేందుకు టార్పాలిన్లను ఉపయోగించాలని అన్నారు. ధాన్యం సేకరణకు తగినన్ని లారీలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని సేకరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఖరీఫ్ 2023-24 సంబంధించిన ధాన్యం మిల్లుల ద్వారా మరాడించి బియ్యం త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఆర్డిఓ అలివేలు, తొర్రూర్ ఆర్డిఓ నరసింహారావు, డిఎం సివిల్స్ కృష్ణవేణి, డి సి ఓ వెంకటేశ్వర్లు, డి ఎస్ ఓ రాజేందర్, ఐకెపి నళిని లు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ పైపు లైన్ క్రింద డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టవద్దు




**- సిపిఎం అధ్వర్యంలో ఎంపిపి, ఎంపిడివో లకు వినతి...**

**మహబూబాబాద్ /గార్ల /మే 16/అక్షరం న్యూస్:** గార్ల మండల కేంద్రం నుండి చిన్న బంజార తండా వరకు సుమారుగా 14 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న డబుల్ రోడ్డు నిర్మాణంలో భాగంగా మిషన్ భగీరథ పైపు లైన్ పై, డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టవద్దని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ అన్నారు. మిషన్ భగీరథ పైపు లైన్ పై నూతనంగా బిటి రోడ్డు నిర్మాణం చేపట్టవద్దని సిపిఎం అధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా, గార్ల మండలంలోని స్ధానిక ఎంపిడివో కార్యాలయం ఎదుట అందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాలను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం డబుల్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిందని,కానీ సంబంధిత కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వలన గత వారం రోజుల క్రితం మిషన్ భగీరథ పైపు లైన్ పగిలి పోవడంతో త్రాగునీటి వృథాగా పోయిందని అన్నారు. గతంలో ముందస్తు అంచనా లేకుండా సింగిల్ బిటి రోడ్డుకు పక్కన, మిషన్ భగీరథ ప్రధాన పైపు లైన్ నిర్మాణం చేయడం వలన డబుల్ రోడ్డు నిర్మాణ పనులలో పైపు లైన్ పగిలిందని అన్నారు. ఇప్పుడు కూడా రోడ్డు కాంటాక్టర్ నిర్లక్ష్యం మూలంగా మిషన్ భగీరథ పైపు లైన్ మీద రోడ్డు నిర్మాణం చేపడితే భవిష్యత్తులో పైపు లైన్ మరమ్మత్తులకు గురైనప్పుడు రోడ్డు పగలగొట్టి మరమ్మత్తులు చేసే అవకాశం ఉందని దాని వలన ప్రజా ధనం వృథా అవుతుందని, సమయం ఎక్కువగా తీసుకోవడం వలన సమీప ప్రాంతాల ప్రజలకు నీటి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని అందోళన వ్యక్తం చేశారు.గతంలో రోడ్డు క్రింద నిర్మాణం చేసిన మిషన్ భగీరథ పైపు లైన్ ను తొలగించి రోడ్డు పక్క నుండి నూతన పైపు లైన్ నిర్మాణం చేపట్టి గిరిజన ప్రాంతాలకు త్రాగునీటి ని అందించేందుకు జిల్లా కలెక్టర్, జిల్లా, మండల అధికారులు తక్షణమే స్పందించి పైపు లైన్ నిర్మాణానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు.నూతనంగా చేపడుతున్న రోడ్డు నిర్మాణం లో మిషన్ భగీరథ పైపు లైన్ ను రోడ్డు ప్రక్క నుండి నిర్మించాలని డిమాండ్ లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపిపి బట్టు నాగరాజు, ఎంపిడివో మంగమ్మ లకు అందించారు. ఈ కార్యక్రమం లో జిల్లా, మండల కమిటి నాయకులు భూక్య హరి నాయక్,వి.పి.వెంకటేశ్వర్లు,ఐ.గోవింద్,యం.నాగమణి, .లోకేశ్వరావు, బి.ఉపేందర్ రెడ్డి,కె.రామకృష్ణ,వి.కొండయ్య, జి.వీరభద్రం,జి.అశోక్, లచ్చయ్య,కోటయ్య, ఇస్త్రారి,సర్వర్, సర్వయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో తీవ్రమవుతున్న కోతుల బెడద



కోతుల దాడిలో యువకుడికి గాయాలు





**హనుమకొండ/భీమదేవరపల్లి/మే 16(అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో కోతులు స్వైర విహారం చేస్తున్నాయి. బుధవారం మండలంలోని మంగళపల్లి గ్రామానికి చెందిన ఓ యువకుని పై కోతులు ముకుమ్మడి దాడి చేశాయి. వానరుల దాడిలో తీవ్రంగా గాయపడ్డ యువకుడు,స్థానిక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్నాడు. మండలంలోని వివిధ గ్రామాల్లో కోతుల బెడద ఎక్కువగా ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు. కోతులు తమ ఆహారం కోసం ఇండ్లలో చొరబడి నానా బీభత్సం చేస్తున్నాయని, రోడ్డుపై వెళ్తుంటే దాడి చేస్తున్నాయని గ్రామస్తులు ఆవేదనగా తెలిపారు. మంగళపల్లిలో రోజురోజుకు కోతుల సంఖ్య ఇబ్బడి ముబ్బడిగా పెరుగుతున్న అటు అధికారులు కానీ, ఇటు ప్రజా ప్రతినిధులు గాని పట్టించుకోవడంలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మహిళలు, వృద్ధులు, చిన్న పిల్లలు ఒంటరిగా వెళ్లాలంటే కోతులు ఎక్కడ మీద పడి కరుస్తాయోనని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి గ్రామంలో కోతుల బెడదను తొలగించాలని లేనిపక్షంలో రోజురోజుకు పెరుగుతున్న కోతుల సంఖ్య తో జనజీవన స్రవంతి అతలాకుతలం కాక తప్పదని ప్రజలు అంటున్నారు.

## స్థలం కబ్జాదారు, పంచాయతీ కార్యదర్శిలపై కేసు నమోదు

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మే -16(అక్షరం న్యూస్ ):** రాజన్న సిరిసిల్ల జిల్లాలో ముస్తాబాద్ మండలము కొండాపురం గ్రామంలో పంచాయతీ కార్యదర్శి, అధికార దుర్వినియోగానికి పాల్పడి, తుపాకుల వసంత(భర్త శ్రీనివాస్ గౌడ్)కు చెందిన 6-86 ఇంటి నెంబర్ గల 363 చదరపు అడుగుల విస్తీర్ణం గల స్థలాన్ని, స్థానికంగా తాము లేకపోవడాన్ని చూసి, 6-88 అనే తప్పుడు ఇంటి నంబర్ సృష్టించి, అదే గ్రామానికి చెందిన ఒక వ్యక్తి పేరిట పంచాయతీ రికార్డులో నమోదు చేసి, ఆ స్థలాన్ని కబ్జా చేశారని బాధితురాలు వసంత పేర్కొన్నది. దీనిపై పంచాయతీ కార్యదర్శిని సంప్రదించగా, ఆ స్థలానికి కొంత మొత్తం ఇప్పిస్తానని, దీనికి సమ్మతించకపోతే కేసు నమోదు చేయిస్తామని బెదిరించారని, ఈ ఘటనపై బాధితులు, స్థానిక ఎస్సై కే శేఖర్ రెడ్డి కి ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఎస్సై నిందితులపై ఎఫ్ఐఆర్ నెంబర్ 67/2024 ద్వారా ఐపిసి సెక్షన్ 420, 468, 471 నమోదు చేశారు. కాగా బాధితులు మాట్లాడుతూ నిందితులపై సకాలంలో చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. నిందితులపై కోర్టులో త్వరలో చార్జీ సీట్ దాఖలు చేస్తామని ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపారు.

## ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసిన చక్రధర్ గౌడ్



**మెదక్ బ్యూరో, మే16(అక్షరం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ అధినేత, కాంగ్రెస్ నాయకుడు చక్రధర్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం నాడు హైదరాబాదులోని గాంధీ భవన్ లో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను కాంగ్రెస్ నాయకుడు చక్రధర్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.

## దశ దిన కార్యక్రమంనకు హాజరైన బిజెపి ఎంపీ అభ్యర్థి సీతారాం నాయక్, మోకుదెబ్బ రమేష్ గౌడ్



**వరంగల్ జిల్లా/ నర్సంపేట మండలం/ మే 16 అక్షరం న్యూస్:** మండలంలోని సర్వాపురం గ్రామంలో మోకుదెబ్బ రాష్ట్ర నాయకులు, సర్వాపురం గౌడ సంఘం అధ్యక్షులు శీలం వీరన్న గౌడ్,4 వ వార్డు బీజేపీ కౌన్సిలర్ రాంబాబు గౌడ్, రాజు గౌడ్ ల మాతృమూర్తి కీశే. ఆగమ్మ గౌడ్ దశ దిన కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమం నకు గౌడ జన హక్కుల పోరాటం సమితి మోకు దెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ హాజరై ఆగమ్మ గౌడ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ బీజేపీ కంటేస్టెడ్ ఎంపి. ప్రొపెసర్ అజ్మీర సీతారామ్ నాయక్, బీజేపీ నాయకులు డా. కే ప్రతాప్,డా.గోగుల రానాప్రతాప్ రెడ్డి , సొల్తీ రవి గౌడ్,మోకుదెబ్బ రాష్ట్ర నాయకులు సొల్తీ సారయ్య గౌడ్,మచ్చిక రాజు గౌడ్,మద్దెల సాంబయ్య గౌడ్, డివిజన్ అధ్యక్షులు కందుల శ్రీనివాస్ గౌడ్,నాతి కర్ణాకర్ గౌడ్, ముత్యం శ్రీనివాస్ గౌడ్, గుండె బోయిన సదానందం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ కృష్ణయ్యను పరామర్శించిన రాష్ట్ర సెక్రెటరీ విగ్ర0 రాజన్‌గౌడ్



**మెదక్ బ్యూరో/ పెద్ద శంకరంపేట్/మే 16(అక్షరం న్యూస్):** జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ ఎంపీ సభ్యులు ఆర్ కృష్ణయ్య గారిని మర్యాదపూర్వకంగా కలిసి ఆంధ్రప్రదేశ్ కాళహస్తిలో దాడిలో గాయపడిన సందర్భంగా పరామర్శించి, జాతీయ బీసీ సంక్షేమ సంఘాన్ని విస్తరింప చేసి కమిటీలు వేసి విస్తరించాలని తెలపడం జరిగింది. మరికొన్ని రోజుల్లో సిరిసిల్ల జోను మెదక్ జిల్లా ను చార్మినార్ జోన్ లో కలిపేందుకు, బీసీలకు కులవృత్తులను అభివృద్ధి చేసేందుకు గాను ముఖ్యమంత్రి దృష్టికి ప్రధాన దృష్టికి సమస్యలు తీసుకెళ్దామని మీడియా ముఖ్యంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ సెక్రెటరీ లు. వి శివ కృష్ణ గౌడ్, విగ్ర0 రాజన్ గౌడ్ , బీసీ సంఘం నాయకులు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## జబర్దస్త్ ఫేం కెవ్వు కార్తీక్ కు మాతృవియోగం

**వరంగల్ జిల్లా/ ఖానాపురం మండలం/ మే 16 అక్షరం న్యూస్:** బుల్లితెర జబర్దస్త్ ఫేం కెవ్వు కార్తీక్ కు మాతృవియోగం జరిగింది. తన మాతృమూర్తి ఓడపల్లి కరుణ(56) గత కొన్ని సంవత్సరాల నుండి క్యాన్సర్ తో పోరాడుతూ.. బుధవారం హైదరాబాద్ కూకట్ పల్లిలోని ఓ ప్రైవేట్ హాస్పటల్ లో రాత్రి 9:20 ని.కు ఆమె తుది శ్వాస విడిచారు.వరంగల్ జిల్లా ఖానాపురం మండలం బుధరావుపేట గ్రామానికి చెందిన కార్తీక్ బుల్లితెర ద్వారా పరిచయం అయ్యి అనతి కాలంలోనే జబర్దస్త్ ప్రోగ్రాంతో తన నటనతో హాస్యంతో "కెవ్వు కార్తీక్" గా అలరించి మంచి పేరు సంపాదించుకున్నారు. కార్తీక్ తండ్రి యాదగిరి ఆర్టీసీ నర్సంపేట డిపోలో కండక్టర్ గా సుదీర్ఘంగా పని చేసి 2017లో పదవీ విరమణ పొందారు. కార్తీక్ తల్లి కరుణ పార్ధివ దేహానికి ఫిలింనగర్ జూబ్లీహిల్స్ లోని మహా ప్రస్థానంలో గురువారం అంత్యక్రియలు జరుగుతాయని కార్తీక్ తండ్రి యాదగిరి తెలిపారు.



# సమాజంతో భాగస్వామ్యమై డెంగ్యూను నివారిద్దాం

**- జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్**
**- పరిసరాల పరిశుభ్రత, దోమల నియంత్రణతో డెంగ్యూ వ్యాధిని నివారించవచ్చు**

**పెద్దపల్లి, ప్రతినిధి మే- 16 అక్షరం న్యూస్:** సమాజమంతో భాగస్వామ్యమై డెంగ్యూ వ్యాధిని నివారిచాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ అన్నారు. జాతీయ డెంగ్యూ వ్యాది నిర్మూలన దినోత్సవం పురస్కరించుకుని గురువారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో డెంగ్యూ ర్యాలీ కార్యక్రమాన్ని పెద్దపల్లి మండలం రాఘవాపూర్ గ్రామం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు నిర్వహించారు.

ప్రజలు డెంగ్యూ వ్యాధిపై అవగాహన పెంపోందించుకొని వ్యాది నివారణలో బాగసౌమ్యం కావాలని కోరారు. "సమాజంతో భాగస్వామ్యమై డెంగ్యూను నివారిద్దాం" అనే థీమ్ తో ప్రాథమిక, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని, ప్రజలు పరిసరాల పరిశుభ్రతను పాటించి, దోమలను నియంత్రించాలని తద్వారా అందరూ ఆరోగ్యంగా ఉండాలని అన్నారు.

లిఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ,లి డెంగ్యూ వ్యాధి ఏడిస్ ఈజిప్ట అనే దోమ కాటు వల్ల డెంగ్యూ వ్యాధి వస్తుందని, ఇవి పగటి పూట కుడతాయని,ఈ దోమలు నీరు నిల్వ ఉన్నచోట పెరుగుతాయని తెలిపారు.

అనంతరం డెంగ్యూ సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యాధి లక్షణాలను ప్రజలకు వివరించారు.

దోమలు కుట్టకుండా సాక్స్, ఫుల్ హ్యాండ్ దుస్తులు ధరించాలని, ఇంటి పరిసరాల్లో పాత టైర్లు, మూతలు, పగిలిన కుండలు, డ్రమ్ములు, కొబ్బరి చిప్పలు లేకుండా చూసుకోవాలనీ, నీరు నిల్వ ఉండకుం.డా చూసుకొని, కూలర్లు, నీటి తొట్టెలలో ఉన్న నీటిని వారానికి ఒకసారి తప్పనిసరిగా మార్చడం వలన వాటిలో దోమలు గ్రుడ్లు పెట్టకుండా వాటి సంతతి నివారించడం, తలుపులు, కిటికీలకు దోమ తెరలను బిగించుకొవాలని అన్నారు.

మనలో ఉన్నట్టుండి తీవ్రమైన జ్వరం, తీవ్రమైన తలనొప్పి,కళ్ళ వెనుక నుంచి నొప్పి, వాంతి, వికారం,ఒళు ్ళ, కీళ్ళ నొప్పులు, ఆకలి మందగించడం, డెంగ్యూ వ్యాధి మలిదశ లక్షణాలని, కడుపు నొప్పి, ఆయాసం, పొట్టలో లేదా ఛాతిలో నీరుపోగు పడటం, వాంతులు, చిగుళ్ళ వంటి బాగాల నుంచి రక్తం కారటం, చర్మం మీద ఎర్రటి చుక్కల్లాంటి మచ్చలు, రక్తపోటు పడిపోవటం, అపస్మారక స్థితి, కాళ్ళు, చేతులు చల్లబడటం, నిస్సత్తువ, అస్థిమితం, చికాకు, మగత, కాలేయం పెద్దగా అవటం, రక్తంలో హిమటోక్రిట్ (హిమోగ్లోబిన్) ఎక్కువవటం, అదే సమయంలో ప్లేట్ లేట్ లు వేగంగా పడిపోవటం వంటి పరిస్థితిలు డెంగ్యూ జ్వరం వల్ల ఎదురవుతాయని సూచించారు.

డెంగ్యూ లక్షణాలు కలిగిన వ్యక్తులు వెంటనే మీ సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేదా ప్రభుత్వ ఆసుపత్రుల యందు సంప్రదించాలని కోరారు. అన్ని జ్వరాలు డెంగ్యూ జ్వరాలు కావని, ఎలీసా టెస్ట్ లో పాజిటివ్ వస్తేనే డెంగ్యూ జ్వరంగా పరిగణించాలని అన్నారు. జ్వరంతో పాటు ఒంటి నొప్పులు, కంటి రెప్పల నొప్పి లాంటి లక్షణాలు ఉంటే పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి నందు ఎలిసా టెస్ట్ టి-హబ్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరిసరాల పరిశుభ్రత, దోమల నియంత్రణ వలన డెంగ్యూ వ్యాధిని




నివారించవచ్చని ప్రజలను కోరారు.

ఈ కార్యక్రమములో డా. కె.వి.సుధాకర్ రెడ్డి ప్రోగ్రామ్ అధికారి,వైద్యాధికారి డా. మమత, రాఘవాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యం.ఎల్.హెచ్.పి.లు ఉమా మహేశ్వర్, టి. రాజేషం, ఎన్.సి.డి. నోడల్ సూపర్ వైజర్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గోన్నారు.

# మళ్లీ మాట మార్చిన కాంగ్రెస్...



**-ఎన్నికల ముందు ఒకటి... ఎన్నికల తర్వాత ఒకటా?**
**-రైతుల ఉసురు తగులుద్ది - కాంగ్రెస్ కు**
**-లోక్ సభ ఎన్నికలు ముగియగానే కాంగ్రెస్ మోసం బట్టబయలు**
**-రాష్ట్రంలో 90% రైతులు దొడ్డు వడ్లనే పండిస్తరు**
**-సన్న వడ్లకు ఎట్లిస్తరు బోనస్..**
**-దొడ్డు వడ్లకేందుకియ్యారు బోనస్?**
**-అబద్దాలతో అందలమెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి వారిని నిజస్వరూపం బయటపెట్టింది**
**-ఆరుగాలం కష్టపడ్డ రైతులను మరోసారి నట్టేట ముంచింది**

చొప్పదండి/ కరీంనగర్,మే 16 (అక్షరం న్యూస్ ): పార్లమెంటు ఎన్నికలు ముగిసిన తెల్లారే వరి ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తానని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి ఇప్పుడు సన్న వడ్ల కు మాత్రమే బోనస్ ఇస్తామనడం రాష్ట్ర రైతాంగాన్ని మరోసారి మోసం చేయడం, దగా చేయడమేనని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ దుయ్యబట్టారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ రైతువ్యతిరేక విధానాలను తీవ్రంగా ఖండించారు. చొప్పదండి నియోజకవర్గ కేంద్రంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, రైతులతో కలిసి క్వింటాలుకు 500 బోనస్ ఇవ్వాలని ప్రభుత్వానికి వ్యతిరేక విధానానికి నిరసన కార్యక్రమం నిర్వహించి స్థానిక ఎమ్మార్వో కి వినతి పత్రాన్ని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అందచేశారు.

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రవి శంకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో 90 శాతం రైతులు దొడ్డు వడ్లనే పండిస్తారని, ఈ విషయం తెలిసి కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇట్లా ఎట్లా ప్రకటిస్తదని మాజి ఎమ్మెల్యే రవిశంకర్ ఆగ్రహం వ్యక్తం చేశారులి. సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామనడం ద్వారా తెలంగాణ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి రైతన్నలను మోసం చేసింది అని అన్నారు.ఓట్లు డబ్బాలో పడంగనే కాంగ్రెస్ వాళ్లకు రైతుల అవసరం తీరిందని, అందుకే కాంగ్రెస్ పార్టి నాలిక మల్లేసి ఎప్పటి మాదిరిగానే నయవంచనకు పూనుకున్నారు. ఇదే సన్న వడ్లకు మాత్రమే అనే మాట ఎన్నికలకు ముందు గనుక చెప్పింటే కాంగ్రెస్ పార్టీని రైతులు తుక్కు తుక్కు చేసి కర్రు కాల్చి వాత పెట్టేవాళ్లని అన్నారు. ఇప్పటికీ ప్రజలు ఆగ్రహం తోనే ఉన్నారు. రైతు బంధు ఇయ్యక, రైతు భరోసా ఇయ్యకుండా రైతాంగాన్ని అన్నిరకాలుగా కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తున్నది. అందు కారణంగానే రైతాంగ హక్కులను హామీలను సాధించేందుకే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన చేపట్టింది అనీ మాజి ఎమ్మెల్యే రవిశంకర్ అన్నారు.

ఇప్పటికీ కొనుగోలు కేంద్రాల్లో వడ్లను కొనడానికి నిర్లక్ష్యం వహిస్తూ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఏడిపిస్తూ గోస పుచ్చుకుంటున్నదని ఆవేదన వ్యక్తం చేశారు . రైతుల హక్కులను కాపాడేందుకు, క్వింటాలకు 500 రూపాయల బోనస్ ఇచ్చేవరకు చొప్పదండి నియోజకవర్గం పక్షాన వారికి అండగా నిలిచేందుకు బిఆర్ఎస్ పార్టీ తరుపున ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ తెలిపారు.

# డెంగ్యూ వ్యాధి మానవ ప్రేరేపితే వ్యాధి...





**- దోమల వృద్ధికి అనుకూలమైన పరిస్థితులను మనుషులే సృష్టిస్తున్నారు...**
**- డెంగ్యూ వ్యాప్తిని తగ్గించడానికి ప్రజలు చురుకైనా చర్యలు తీసుకోవాలి...**
**- డెంగ్యూ దోమల ద్వారా సంక్రమించే వైరల్ ఇన్ ఫెక్షన్...**
**- డాక్టర్ బి. కళావతి బాయి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి...**

**మహబూబాబాద్ /గార్ల /మే 16/అక్షరం న్యూస్:** జాతీయ డెంగ్యూ నిర్మూలన దినోత్సవం ను పురస్కరించుకొని మహబూబాబాద్ పట్టణ ఆరోగ్య కేంద్రం లో ఏర్పాటు చేసిన సమావేశం లో మహబూబాబాద్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి.కళావతి బాయి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, డెంగ్యూ వ్యాధి ప్రజారోగ్యానికి పెను సమస్యగా మారిందని ప్రజలు, ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు కలిసికట్టుగా కృషిచేస్తేనే నియంత్రించడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.డెంగ్యూ మానవ ప్రేరేపిత వ్యాధి,దోమల వృద్ధికి అనుకూల మైన పరిస్థితులను మనుషులే సృష్టిస్తు న్నారని అందువల్ల డెంగీ పీడ వదిలిపోవాలంటే దోమల నియంత్రణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని, దోమలు వృద్ధి చెందకూడదంటే ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అన్నారు.పాత టైర్లు, కొబ్బరి చిప్పలు వంటివి ఇంటి చుట్టుపక్కల ఉండకూడదని, ఇంట్లో దోమలు కుట్టకుండా పొడుగు చేతుల చొక్కాలు, ప్యాంట్లు ధరించాల్సిన అవసరం ఉందని ఆమె తెలిపారు. ఇలాంటి జాగ్రత్తలపై క్షేత్ర స్థాయిలో పనిచేసే వైద్య సిబ్బంది వాడవాడలా విస్తృతంగా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. జిల్లా కీటక జనిత వ్యాధుల నియంత్రణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధీర్ రెడ్డి మాట్లాడుతూ,ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) నివేదిక ప్రకారం గడిచిన రెండు దశాబ్దాల్లో ప్రపంచవ్యాప్తంగా 52 లక్షల డెంగీ కేసులు నమోదయ్యాయని. ఏటా నలభై వేల మందిదాకా దీని మూలంగా మృత్యువాత పడుతున్నారని, ఆగ్నేయాసియా దేశాల్లో డెంగీ విజృంభణ తీవ్రంగా ఉందని, భారత్ లో దోమలు, ఇతర కీటకాల ద్వారా వ్యాపించే వ్యాధుల నియంత్రణ కేంద్రం లెక్కల ప్రకారం, గత ఆరు సంవత్సరాల్లో పదకొండు వందల మంది డెంగీ బారిన పడి ప్రాణాలు కోల్పోయారని, ఎనిమిది లక్షలకు పైగా కేసులు నమోదయ్యాయని ఇందులో ఎనిమిది శాతం కేసులు తెలుగు రాష్ట్రాల నుంచి ఉన్నాయని పేరుకొన్నారు. డెంగీ నివారణ, నియంత్రణలో ప్రజలకు భాగ స్వామ్యం కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం ఏడేళ్ల క్రితం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించిందని, ఈ క్రమంలో నే ఏటా మే 16ను జాతీయ డెంగీ నిర్మూలన దినోత్సవంగా జరుపుకోవాలని ఈ సంవత్సర%శీ% స్లొగన్ "సమాజం తో భాగస్వామ్యమై - డెంగ్యూ ను నివారించుదాం." అని నిర్ణయించిందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో లో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ అంబరీష,ప్రోగ్రాం అధికారి డాక్టర్ నాగేశ్వర్ రావు, తీగల వేణి వైద్యాధికారి డాక్టర్ రాంబాబు, పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ విజయ్ కుమార్, బస్తీ దవాఖాన అధికారి డాక్టర్ శివ, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, ఇన్ చార్జ్ డిపిహెచ్ఎన్ఓ మంగమ్మ, ఆరోగ్య విద్యా బోధకులు పురుషోత్త%శీ% , సబ్ యూనిట్ ఆఫీసర్ గోపిచంద్, ఎంపిహెచ్ఈఓ వొబిలిశెట్టి రామకృష్ణ, హెల్త్ విజిటర్ రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.